# పూజ్య గురుదేవులు



జ్ఞానప్రపూర్ణ

## శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు B.Sc., (Ag)

వ్యవస్థాపకులు : ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట


Contact : (Mobile) 80085 39770 / (Land Line) 08647 254716

Email : care@srichalapathirao.com


Visit www.srichalapathirao.com to listen Pravachanas

భాగవతం, ఉపనిషత్తులు, ప్రకరణ గ్రంధాలన్నింటిపై పాటలను
రచించటంతోబాటు ఆధ్యాత్మిక జ్ఞానపీఠం కార్యక్రమాల రూపకల్పనలోను,
నిర్వహణలోను శిష్యులకు మార్గదర్శకులై ముందుండి నడిపిస్తున్నవారు



**గురుపత్ని**

**శ్రీమతి దేవిశెట్టి మాధవి గారు**

# శ్రీ దక్షిణామూర్తి స్తోత్రం

**శంకరాచార్య కృతం**

వ్యాఖ్యాత :

**"అభినవ వ్యాస", "జ్ఞాన ప్రపూర్ణ"**

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు,** B.Sc., (Ag.)

వ్యవస్థాపకులు :

**ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట**

ఈ గ్రంధ ముద్రణలో ఎంతగానో సహకరించిన
లక్ష్మీగ్రాఫిక్స్ ఎ.చలపతిరావు గారికి
మా కృతజ్ఞతాభినందనలు. - వ్యాఖ్యాత

ప్రతులకు :
**శ్రీ డి. చలపతిరావు**
**ఆధ్యాత్మిక జ్ఞానపీఠం,**
డోర్ నెం. 23-141, సాలిపేట
చిలకలూరిపేట - 522 616
గుంటూరు జిల్లా
ఫోన్ : 08647 - 254716
సెల్ : 8008539770

# మధురానుభూతి




**డా॥ వి. జయలక్ష్మి,** M.Tech., Ph.D
ప్రొఫెసర్, MIC కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ,
కంచికచర్ల


ఓం శ్రీ గురుభ్యోన్నమ:

బ్రహ్మజ్ఞానులు, నిరాడంబరులు, నిగర్వి, శిష్యుల ఆధ్యాత్మికోన్నతికి నిరంతరం పాటుబడుతున్న మా గురుదేవులతో పరిచయం కలగటం నా జీవితంలో ఒక మరపురాని మధురానుభూతిగా భావిస్తున్నాను.

నా 20 సంవత్సరాల వయస్సులో నేను విద్యార్థినిగా ఉన్నప్పుడే గురుదేవుల దర్శనభాగ్యం లభించి భగవద్గీత, భజగోవిందం, తత్త్వబోధ, ఈశావాస్యోపనిషత్తు మొదలైన గ్రంధాలపై గురుదేవుల అనర్గళ ప్రవచనాలను శ్రవణం చేయగలగటం నా పూర్వ జన్మ సుకృతమే. ఎంతో క్లిష్టమైన ఆధ్యాత్మిక విషయాలను నిత్య జీవితంలో ఆచరణకు ఉపయోగపడే విధంగా, అద్భుతమైన ఉపమానాలతో, అరటిపండు వలిచి చేతిలో పెట్టినట్లుగా గురుదేవులు చేసిన బోధలు ఇప్పటికీ నా చెవులలో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. గురుదేవులు చేస్తున్న ఈ ఆధ్యాత్మిక సేవా యజ్ఞంలో నేను ఒక సమిధను కాగలగటం, గురుదేవులకు “అభినవ వ్యాస” బిరుదు ప్రదానంలో నేనూ పాలుపంచుకోగల్గటం నా అదృష్టం. నా జీవితములో ఇది ఒక మరిచిపోలేని మధురానుభూతి.

**- వి. జయలక్ష్మి**

మానవ జీవిత పరమ లక్ష్యమైన మోక్షాన్ని అందుకొనుటకు అవసరమైన జ్ఞానాన్ని ఒక చిన్న స్తోత్రంలో అందించటానికి ఆచార్య శంకరులు చేపట్టిన చిత్రణా విధానం అపూర్వం, అనుపమానం, అనన్య సామాన్యం, అద్వితీయం. తత్త్వశాస్త్రపు లోతులను మథించి, శోధించి, అద్వైత సిద్ధాంతాన్ని ఎంతో పకడ్బందీగా బుద్ధికి అందించిన ఈ చిన్న స్తోత్రానికి ఎంతో విపులంగా, వివరణాత్మకంగా, చిన్న చిన్న ఉపమానాలతో, లోతైన ఆధ్యాత్మిక రహస్యాలతో, విభిన్న సిద్ధాంతాలను ఉటంకిస్తూ, అందరికీ బోధ పడే విధంగా సరళమైన వాడుక భాషలో అద్భుతమైన వ్యాఖ్యను అందించారు -

ప్రముఖ వేదాంత ఉపన్యాసకులు,
మహా భారత పరిశోధకులు,
శతాధిక ఆధ్యాత్మిక జ్ఞానయజ్ఞ కర్తలు,
ఆధ్యాత్మిక జ్ఞానపీఠం వ్యవస్థాపకులు,
“అభినవ వ్యాస” - “జ్ఞాన ప్రపూర్ణ”
**శ్రీ దేవిశెట్టి చలపతిరావు గారు**

## జగద్గురు
## శ్రీ శంకర భగవత్పాదుల వారి
# శ్రీ దక్షిణామూర్తి స్తోత్రం





వ్యాఖ్యాత :

**“అభినవ వ్యాస”, “జ్ఞాన ప్రపూర్ణ”**

**శ్రీ దేవిశెట్టి చలపతిరావు,** B.Sc., (Ag.)

వ్యవస్థాపకులు

ఆధ్యాత్మిక జ్ఞానపీఠం, చిలకలూరిపేట



# శ్రీ దక్షిణామూర్తి స్తోత్రం

## తొలిపలుకు

శ్రీ శంకరాచార్యుల వారు రచించిన అనేక గ్రంధాలలో ఈ దక్షిణామూర్తి స్తోత్రం చాలా చిన్నది. అయినప్పటికీ ద్వైత సిద్ధాంతాన్ని బోధించే ఆచార్యుల యొక్క వాదాలను ఖండిస్తూ అద్వైత సిద్ధాంతాన్ని అద్వితీయంగా అందించిన గ్రంధం ఇది. తత్త్వశాస్త్రపు లోతులను మధించి, శోధించి అద్వైత స్థితిని సిద్ధాంత రూపంలో ఎంతో పకడ్బందీగా బుద్ధికి అందించడంలో ఆచార్య శంకరులు చేపట్టిన చిత్రణా విధానం అనన్య సామాన్యం, అపూర్వం, అనుపమానం, అద్వితీయం. అతి తక్కువ పదాలతో భావాన్ని, భావాతీత స్థితిని సూచిస్తూ, ప్రతి పదమూ, ప్రతి పాదమూ లోతైన అర్ధాలతోనూ, సూచనల తోనూ నిండియున్నది. కనుకనే దీనిని అర్ధం చేసుకోవాలంటే సాధకులలో గొప్ప అర్హత ఉండాలి. సాధన ప్రధమ దశలో ఉన్నవారికి ఈ గ్రంధం అంతగా ఉపయోగపడదు. భగవద్గీతను, ఉపనిషత్తులను, వేదాంత శాస్త్రాలను అధ్యయనంచేసి, నిత్యము మననశీలురై, ధ్యానానుకూలమైన మనస్సు గల సాధకులే దీనివల్ల ప్రయోజనం పొందగలరు. బుద్ధితో అర్ధంచేసుకొని ఆనందించాలనుకునే వారికి ఇందులో చెప్పబడ్డ సత్యం సముద్ర గర్భంలో ఆణిముత్యాల వలె అందీఅందకుండా మిగిలిపోతుంది. అలాకాక తత్త్వ జిజ్ఞాసతో, సత్యాన్ని అన్వేషించాలనే తీవ్ర తపనతో, శ్రద్ధతో, దీక్షతో ప్రయత్నించే వారికి గొప్ప ప్రయోజనం కలుగుతుంది.

**ఇంతకూ ఇందులోని ముఖ్య విషయం ఏమిటి?**

"బ్రహ్మసత్యం జగన్మిధ్య జీవోబ్రహ్మైవనాపర:" -

బ్రహ్మము మాత్రమే సత్యమని, మార్పులతో కూడుకున్న ఈ జగత్తంతా

మిధ్య అని; జీవుడు బ్రహ్మము తప్ప వేరేమీ కాదని చెప్పే ఉపనిషత్తుల సూక్తిని అర్ధం చేసుకోలేని వారికి అర్ధం అయ్యేటట్లు చెప్పటమే ఇందులోని ముఖ్య విషయం. ఇందుకోసం ఆచార్య శంకరులు వారి అసాధారణ మేధాశక్తితో తత్త్వ సారాన్నంతటినీ 10 శ్లోకాలలో అందించారు. ఈ 10 శ్లోకాలలోనూ మకుటం లాగా చివరి పదాలలో "తస్మై శ్రీ గురుమూర్తయేనమ ఇదం శ్రీ దక్షిణామూర్తయే" అని ఉంటుంది. ఎందుకీ గురు ఉపాసన? శ్రద్ధా భక్తులతో, తీవ్రమైన సత్యాన్వేషణ బుద్ధితో గురువులను సేవించే మోక్షార్ధులకు ఈ జ్ఞానం తప్పక సిద్ధిస్తుంది అని తెలియజేయడానికే. అర్హత గలిగిన సాధకులకు గురువే ఇష్టదైవమై అభీష్టసిద్ధిని ప్రసాదించ గలడు. ఇదే విషయాన్ని శ్వేతాశ్వతర ఉ పనిషత్తు తెలియజేస్తుంది.

శ్లో ॥ యస్యదేవేపరాభక్తి: యధాదేవేతధాగురౌ ।
తస్యైతే కధితాహ్యర్ధా: ప్రకాశంతే మహాత్మన: ॥ (6-23)

"ఇష్టదైవం లాగా గురువుని ఆరాధించగలవారికి మాత్రమే ఈ శాస్త్ర ప్రవచనాలు స్పష్టంగా అర్ధం కాగలవు. అందుకే ఈ స్తోత్రంలో ఆచార్య శంకరులు శ్రీ దక్షిణామూర్తిని సాక్షాత్తు పరమాత్మగా స్తుతించడం జరిగింది. అందుకే పరమాత్మయైన గురువు దక్షిణామూర్తికి ప్రణామాలు అంటూ మకుటం ఉంచారు. పరమాత్మ తనలోనే ఉన్న మాయతో ఈ జగత్తు నంతటినీ సృష్టిస్తుందని ఉపనిషత్తులన్నీ స్పష్టంచేస్తున్నాయి. ఈ మాయా శక్తియే వ్యక్తిలో విద్య (జ్ఞానం) గాను, అవిద్య (అజ్ఞానం) గాను వ్యక్తమవుతున్నది. అవిద్యగా వ్యక్తమయ్యే మాయలో 2 శక్తులున్నాయి. 1. ఆవరణశక్తి (అగ్రహణం) 2. విక్షేపశక్తి (అన్యధాగ్రహణం). ఆవరణశక్తి సత్య స్వరూపాన్ని మరుగు పరుస్తుంది. విక్షేపశక్తి మార్పులతో కూడిన ఈ సృష్టిని రచిస్తుంది.

త్రాడును త్రాడుగా తెలియనంత వరకూ పాము అనే భ్రమ ఉంటుంది.

10. ఈ దేహ ఇంద్రియాలే ఆత్మనుచు కొందరు
మనో బుద్ధ్యాదులే ఆత్మందురింకొందరు ॥ అందుకో ॥

11. శూన్యమే నిజమనుచు వాదించు బౌద్ధులు
భ్రాంతిమయులైన వీరు సత్యాన్ని కనలేరు ॥ అందుకో ॥

12. గురుదేవుని పూజ చేసి గురు కృపనూ పొందినచో
మాయమోహాలు తొలగు పరమ గురుని బోధలతో ॥ అందుకో ॥

13. పనిచేయ వింద్రియాలు గాఢనిద్ర లోనూ
అంతటా ఆత్మ వెలుగే అప్పుడక్క డున్నది ॥ అందుకో ॥

14. పూల దృష్టి పోయినపుడే దారాన్నీ చూడగలవు
దేహదృష్టి పోయినపుడే శివరూపం కాగలవు ॥ అందుకో ॥

15. దేహమేమొ కార్యమైతే పరమాత్మే కారణ మౌను
కార్యమేమొ అంతమౌనూ కారణమే నిజ మగును ॥ అందుకో ॥

16. అష్టమూర్తి పూజగా గురుపూజను చేసినా
దైవానుభూతి కలిగీ జీవ భావ మంతరించు ॥ అందుకో ॥

17. శ్రవణ మనన ధ్యానాలతో సంకీర్తన చేసినా
మనోబుద్ధు లాగిపోయి నిశ్చలమై తానుండు ॥ అందుకో ॥

18. అనుభూతితో పాటూ అనిమాది సిద్ధులు కలుగు
అని పలికి శంకరులూ దయతలిచె శిష్యులను ॥ అందుకో ॥

**- రచన : శ్రీమతి దేవిశెట్టి మాధవి**



అంటే ఆవరణ శక్తి వలననే విక్షేప శక్తి. ఆవరణ శక్తి వలననే ఉన్నదానిని ఉన్నట్లు - అంటే త్రాడును త్రాడుగా తెలుసుకోలేక పోతున్నాం. విక్షేప శక్తి వల్లనే ఉన్నదానిని మరొక దానిగా - త్రాడును పాముగా భ్రమించి భయపడుతున్నాం. మరి ఎలా సత్యం అనుభవాని కొచ్చేది? విక్షేపం వలన కలిగే మానసిక ఉద్రేకాలను ఏ మేరకు అదుపులో పెట్టి శాంతింప చేయగలమో ఆ మేరకు ఆవరణ శక్తి ప్రభావం తగ్గుతూ ఉంటుంది. ఈ ఆవరణా విక్షేపాలూ రెండూ అవిద్యా జనితాలే గనుక వాటి నాశనం అవిద్య యొక్క అంతమే. అవిద్య అంతమైతే అక్కడ విద్య స్వయంగా ప్రకాశిస్తుంది. విద్యా ప్రభావంతో నిండిన మనస్సు ఆత్మను తన స్వరూపంగా అనుభవిస్తుంది. - తానూ ఆత్మనేననే అనుభూతిలో ఉంటుంది. ఎందరో మహర్షులు అనేక ఉపనిషత్తులలో ఈ విషయాన్నే స్పష్టంగా బోధించారు. వారంతా ఏకము, అనంతము, అద్వయము, అవ్యయము అయిన ఆత్మను స్వానుభవంగా దర్శించి వివరించారు. అహంకారము చేత గుర్తించబడే ఈ జగత్తంతా ఎక్కడినుండి ఏవిధంగా ఉద్భవిస్తున్నదో - ఏ విధంగా అధిష్టానమైన ఆత్మమీద ఆరోపించబడినదో వివరించడంలో వారంతా ఏకాభిప్రాయంతోనే ఉన్నారు.

సంస్కృత ఛందస్సులో ఎంతో కష్టమైన ' శార్దూల విక్రీడితం ' లో రచించబడిన ఈ 10 శ్లోకాలలోనూ, ఆచార్య శంకరులు ఉపనిషత్తుల సారాన్ని, బ్రహ్మసూత్రాల సూచనలను, గీతోపదేశాన్ని ఎంతో సమర్థవంతంగా, స్పష్టంగా అందించారు. అద్వైత సిద్ధాంతాన్ని స్పష్టంగా ప్రతిపాదిస్తూ, ఇతర సిద్ధాంతాలలోని లోపాలను ఎత్తిచూపిస్తూ వాటినన్నిటినీ ఖండించారు.

ఈ శ్లోకాలలో మొదటి 3 పాదాలూ జ్ఞానాన్ని సూచిస్తూ ఉంటే, 4వ పాదం మనో నిశ్చలతకు అవసరమైన భక్తిని సూచిస్తున్నది. ఉద్రేకాలతో,

అలజడులతో చలించే మనస్సును ఏకాగ్రం చేయడానికి గురు పాదాలవద్ద ప్రణమిల్లి ప్రశాంతతను పొందే ఉపాయాన్ని సూచించడం జరిగింది.

జిజ్ఞాసువులైన మహర్షులకు జ్ఞానాన్ని అందించాలనే సత్సంకల్పంతో పరమశివుడు గురు రూపంలో కైలాస శిఖర అగ్ర భాగాన దక్షిణాభిముఖుడై కూర్చొని జ్ఞాన బోధ గావించినట్లు శివరహస్యం అనే గ్రంథంలో తెలియజేయటం జరిగినది. ఆ కథ ఇది.-

బ్రహ్మదేవుడు సృష్టి ప్రారంభంలో తన మానస పుత్రులుగా సనక, సనందన, సనాతన, సనత్సుజాతులనే వారిని సృష్టించాడు. వారు పుట్టగానే బ్రహ్మ వారిని సృష్టి కార్యములో నిమగ్నం కమ్మన్నాడు. వైరాగ్యవంతులైన ఆ మహర్షులు అందుకు నిరాకరించి దేవతలు, ముని గణాలతో కలిసి నందనవనంలో ఉన్నారు. వారు జ్ఞానము నందు ఆసక్తి గలవారై తమకు ఎవరు జ్ఞానాన్ని బోధిస్తారా? అని అలోచిస్తుండగా నారదుడు వచ్చాడు, 'బ్రహ్మోపదేశం చేయడానికి బ్రహ్మకన్న అర్హులు వేరెవరు? అక్కడికే పోదాం పదండి' అని వారిని బయలుదేరదీశాడు. దేవగణాలతో కలిసి మహర్షులంతా సత్య లోకానికి వెళ్ళారు. అక్కడ బ్రహ్మదేవుడు తనకు సమీపంగా కూర్చొని వీణ వాయిస్తూ పాట పాడుతున్న సరస్వతీదేవిని చూస్తూ ఆహా! ఓహో! అంటూ తన్మయంచెందుతున్నాడు. ఆడదాని పాటకు ఆనందిస్తూ - తాళం వేస్తూ తన్మయం చెందే అయ్యగారు ఆధ్యాత్మ తత్త్వాన్ని మనకేం బోధిస్తారు? అని అనుకొని వైకుంఠానికి బయలు దేరారు మహర్షులంతా. ఎక్కడో లోపలి సౌధంలో ఉన్నాడు వైకుంఠుడు. ఎక్కడికైనా వెళ్ళేందుకు చొరవ గలిగిన వాడు గనుక నారదుడు 'చూచి వస్తా నుండండి' అని లోపలికి వెళ్ళాడు. వెంటనే తిరిగి రాగా, ఏమని అడిగారు మహర్షులు. ఏమని చెప్పను "అక్కడ సత్య లోకంలో అమ్మగారు కాస్త దూరంగా కూర్చొని పాట పాడుతుంటే, ఇక్కడ



# శ్రీ దక్షిణామూర్తి స్తోత్రంపై పాట

**(స్టైలు : నీలి మేఘాలలో గాలి కెరటాలలో)**

ప॥ అందుకో అంజలి శ్రీ దక్షిణామూర్తి
నీ బోధలే మాకు నిత్యాను సంధానం ॥అందుకో॥

1. ఏ పూర్వ పుణ్యమో ఈనాడు ఫలితము కలిగే
దైవ రూపుడైన గురువు మాకునూ లభియించే ॥అందుకో॥

2. సనకాదులందరూ బ్రహ్మోపదేశము కొరకై
మూడు లోకాలు తిరిగీ విముఖులై ఉన్నారు ॥అందుకో॥

3. ఏతెంచె నాశివుడూ కైలాసగిరి పైనా
చిన్ముద్రతో నిలిచే ఉత్తరా భాగములో ॥అందుకో॥

4. వటవృక్ష మూలములో దక్షిణామూర్తిని చేరి
మౌనముద్రు లైనారు వృద్ధులైన ముని జనులు ॥అందుకో॥

5. అద్దములో కనిపించే బొమ్మలాంటిదీ జగతి
అసలు లేనిదే జగతి నిదురలోని స్వప్నములా ॥అందుకో॥

6. లేనిదాని నున్నటులా చూపించే మాయావిలా
భగవంతుడే వెలిసే ఈ విశ్వ రూపముగా ॥అందుకో॥

7. సకల బంధమోచనకై ఆచార్యుని వేడినచో
తత్త్వమసి మంత్రాలను చేసె ఉపదేశము ॥అందుకో॥

8. కుండ రంధ్రాల నుండి ప్రసరించే దీపములా
ఇంద్రియ గోళాల నుండి ప్రసరించును చైతన్యం ॥అందుకో॥

9. మనోబద్ధు లంతరించి ధ్యానించే తను మాయమౌ
ఆత్మ కన్య మేమి లేదు నిర్వికల్ప దశలోనూ ॥అందుకో॥

'బృహదారణ్యకోపనిషత్తు' ఇలా అంటుంది.“ ఏతస్య ఆనందస్య అన్యాని భూతాని మాత్రం ఉపజీవంతి” - ఈ మహానందంలో ఒక అణుమాత్రాన్నే అన్ని జీవులు అనుభవిస్తున్నాయి. ఇదే విషయాన్ని అన్ని ఉపనిషత్తులు వెలుగెత్తి చాటుతున్నాయి. సర్వ శక్తివంతమైన ఆ బ్రహ్మతత్త్వ ప్రకాశంలో సకల ఐశ్వర్యాలు, అష్టసిద్ధులు మిణుగురు పురుగుల వంటివే. పూజ కోసం పువ్వులు కోస్తున్నప్పుడు వాటి సువాసన మనకు ఎలా వస్తున్నదో, అలాగే సాధన చేస్తున్నప్పుడు ఈ అష్టసిద్ధులు, ఐశ్వర్యాలు వాటంతటవే వచ్చేస్తాయి. అయితే ఎవరు ఇట్టి స్థితిని పొందగలరు?

శంకరాచార్యుల వారి ఈ స్తోత్రానికి వార్తికాన్ని వ్రాసిన సురేశ్వరాచార్యులు ఏ రకమైన సాధకులు ఈ స్తోత్రం వల్ల అత్యధిక ఫలితాన్ని - ముక్తిని పొందగలరో ఒక్కమాటలో వర్ణించారు.

శ్లో॥ యస్యదేవే పరాభక్తిఃయదా దేవే తథా గురౌ।
తస్యైతే కథితాహ్యర్థాః ప్రకాశంతే మహాత్మనః ॥

భావం : ఎవరైతే తన గురువును భగవంతుని వలే భావించి ఆరాధిస్తారో వారికి మాత్రమే ఈ శాస్త్ర సారం సరిగ్గా అర్థమవుతుంది. అత్యధిక ఫలితాన్ని పొంద గలుగుతారు.

ఈ విషయం గుర్తుపెట్టుకోకుండా ఎన్నిసార్లు ఈ దక్షిణామూర్తి స్తోత్రాన్ని అధ్యయనం చేసినా తగిన ఫలితం రాదు. కనుక సాధకులంతా దీనిని ఎప్పుడూ గుర్తుంచు కోవాలి.

ప్రకాశమే స్వభావంగా గల ఏ మహాశక్తి వల్ల సూర్యుడు ప్రకాశిస్తున్నాడో; ఏ ప్రకాశం వల్ల ఈ మహా విశ్వమంతా తెలియబడుతున్నదో; ఆ మహా జ్యోతి స్వరూపమే మనందరికీ జ్ఞాన ప్రకాశాన్ని స్వానుభవంగా ప్రసాదించుగాక!

శ్రీ గురుదక్షిణామూర్తికి ఇవే మన ప్రణామాలు.



అమ్మగారు ప్రక్కలోనే కూర్చొని పాదాలొత్తుతున్నది. ఇది మరీ అన్యాయం. కాంతామణి కటాక్ష వీక్షణాలకై ఎదురుచూస్తూ ఉన్న ఈ సంసారి మనకేం తత్త్వాన్ని బోధిస్తాడు? ఈ వైకుంఠ వైభవం చూడండి ఎలా ఉందో! చాలు చాలు ఇక ఆ కైలాసపతి శంకరుణ్ణి ఆశ్రయిద్దాం రండి” అని నారదుడు అనటంతో అందరూ హిమాచలం వైపుగా పయనించి కైలాసపర్వతాన్ని అధిరోహించారు. తీరా అక్కడికి వెళ్ళి చూస్తే ఇంకేముంది? శంకరుడు అర్ధనారీశ్వరుడై తాండవం చేస్తున్నాడు. మహర్షులంతా అది చూచి నోటిమీద వేలేసుకొని ఓహో! ఇతడూ స్త్రీ లోలుడే. బ్రహ్మ స్త్రీని తాకకుంగా ఉంటే విష్ణువు తాకుతున్నాడు. ఈయన ఏకంగా శరీరం లోనే ఇముడ్చుకున్నాడు. ఇది మరీ ఘోరం. చాలు చాలు అని చక్కా పోయారు అంతా. శివుడది గ్రహించి, అయ్యో స్త్రీలతో కలిసి ఉన్నంత మాత్రాన జ్ఞాన శూన్యులని భావించి త్రిమూర్తులను తిరస్కరించారే! ఏమి భ్రమ? తీవ్ర జిజ్ఞాసాపరులైన వీరికి బోధించగల వారెవరు? అని చింతించి తపస్సు చేసుకోవాలనే నెపంతో పార్వతీ దేవిని పంపివేసి, దయామయుడైన పరమ శివుడు ఆ మహర్షులు వెళ్ళే మార్గములో మానస సరోవర ఉత్తర భాగంలో ఉన్న వటవృక్షం క్రింద దక్షిణామూర్తిగా, యువకునిగా, చిన్ముద్రతో దక్షిణాభి ముఖంగా కూర్చొన్నాడు.

'శ్రీ' అంటే మాయాశక్తి, 'దక్షిణ' అంటే సమర్ధుడైన, 'అమూర్తి' అంటే మూర్తి లేనివాడని అర్థం.

ఆచార్య శంకరుల రచనా శిల్పం అద్భుత సౌందర్య భరితం. ముందుగా దక్షిణామూర్తి ధ్యాన శ్లోకాలు 5. ఆ తరువాత స్తోత్రం 10 శ్లోకాలు. దక్షిణామూర్తిని స్తుతించే ముందు ధ్యానించి ఆయన అనుగ్రహాన్ని పొందుదాం!

- వ్యాఖ్యాత

# శ్రీ దక్షిణామూర్తి ధ్యానం

శ్లో॥ మౌన వ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మ। తత్వం యువానం
వర్షిష్ఠాంతే వసదృషిగణైః ఆవృతంబ్రహ్మనిష్ఠైః॥
ఆచార్యేంద్రం కర కలిత చిన్ముద్రం। ఆనందరూపం
స్వాత్మారామం ముదితవదనం। దక్షిణామూర్తి మీడే॥ 1

భావం : మౌన వ్యాఖ్య చేత వెల్లడించబడే పరబ్రహ్మ స్వరూపుడూ, యువకుడు, బ్రహ్మనిష్ఠులై వృద్ధ శిష్యులైన ఋషి గణాలచేత పరివేష్టింపబడిన ఆచార్య శ్రేష్ఠుడు, చిన్ముద్రాంచిత కరకమలములతో ఆనంద స్వరూపుడు, ఆత్మానందము ననుభవిస్తూ ప్రశాంత వదనముతో ఉన్న సద్గురువు శ్రీ దక్షిణామూర్తిని స్తోత్రము చేయుచున్నాను.

వ్యాఖ్య : శ్రీ దక్షిణామూర్తి యొక్క స్వరూపం ఇక్కడ వర్ణింప బడినది.

1. మౌన వ్యాఖ్య : పరమాత్మ మౌనం ద్వారా వ్యాఖ్యానించ దగినవాడు. పరమాత్మ నిరాకారుడు, నిర్గుణుడు, సూక్ష్మాతి సూక్ష్ముడు. సర్వ వ్యాపి గనుక ఆయనను మాటలతో వర్ణించడం అసాధ్యం. నిశ్శబ్దమే ఆయనకు సరైన వర్ణన. మాటలు అణగినచోట మిగిలేది బ్రహ్మమే. అంతే కాదు అసలు పరమాత్మే 'మౌన వ్యాఖ్య' అనికూడా చెప్పవచ్చును. పరమాత్మలాగే మన మనస్సు కూడా కంటికి కనింపించేదికాదు. అయినా వాడి మనస్సు 'వెన్న' అనో - వాడి మనస్సు బండరాయి అనో అంటూ వుంటాం. ఎలా అనగలుగుతున్నాం? మనస్సు మనకు వెన్న లాగా, బండరాయిలాగా కంటికి కనిపిస్తున్నదా? చేతికి తగులుతున్నదా? లేదు. అతడు వ్యవహరించే తీరును బట్టి చెప్పగలుగు తున్నాం. బాధలో ఉన్నవాడిని చూచి మనస్సు విలవిలలాడితే మనస్సు వెన్న అంటాం. బాధలో ఉన్న వాడిని మరికాస్త బాధపెడితే - సూటీపోటీ మాటలు అంటూ రాక్షసంగా వ్యవహరిస్తే వాడిమనస్సు బండరాయి అంటాం. అంటే మనస్సు కంటికి కనిపించక పోయినా, వాడి దేహం వ్యవహరించు తీరును



స్థితిలో సిద్ధులను ఉపయోగించాల్సిన అవసరమే రాదు. ఒకవేళ కొన్ని ప్రత్యేక పరిస్థితులలో - లోక కల్యాణ కాంక్షతో - అంతఃప్రేరణతో ఈ సిద్ధులను ఉపయోగించినప్పటికీ ద్వైతాన్ని చూసే భేదబుద్ధి లేదు కనుక సిద్ధులు అతడిని వీడిపోవటమే ఉండదు. ఉన్నా పట్టించుకోని వాడికి, ఉండటం లేకపోవటం అనే ప్రశ్నే రాదు. 'అవ్యాహతం' - అడ్డం లేకుండా ఉండిపోతాయి. కనుక శ్రీ దక్షిణామూర్తి స్తోత్రాన్ని శ్రవణ, మనన, ధ్యానాదుల చేత సాధన చేసిన వారు ఆత్మాను భూతితో పాటు అప్రయత్నంగా సిద్ధులను కూడా పొందుతారు. మానవ జీవిత పరమ పురుషార్థం అన్ని బంధాల నుండి ముక్తిని పొందటమే. మోక్ష స్థితిలో - పరమానంద స్థితిలో - స్వస్థితిలో ఉండిపోవటమే. సాధకుల యొక్క గమ్యం అదే. దానిని సాధించే మార్గం ఏమిటో ఈ దక్షిణామూర్తి స్తోత్రంలో చక్కగా ఆచార్య శంకరులు ఎంతో నైపుణ్యంగా సూచించారు. అంతే కాదు సాధకులు ఈ మార్గంలో ప్రయత్నించినపుడు మార్గ మధ్యంలోనే అప్రయత్నంగా (వాటికై ఏ ప్రయత్నము చేయకుండానే) అనేక ప్రయోజనాలు చేకూరుతాయని చెప్పారు.

దక్షిణామూర్తి స్తోత్రానికి వార్తికాన్ని వ్రాసిన సురేశ్వరాచార్యుల వారు తమ వార్తికంలో ఈ భావాన్ని అందంగా ఇలా వర్ణించారు.

''ఒక వంటవాడు చలికాలంలో వంట చేస్తున్నప్పుడు వంట తయారవడంతో పాటు అతడు కోరకుండగానే చలి నుండి రక్షింపబడతాడు". అలాగే సర్వాత్మత్వానుభవం లభించిన వానికి మధ్య లోనే ఈశ్వరత్వము, అష్టసిద్ధులు, సకల ఐశ్వర్యాలు కూడా లభిస్తాయి. తానే సర్వమూ అని తెలుసుకొని తనలోనే సర్వాన్నీ చూస్తున్నప్పుడు ఈశ్వరత్వం కూడా అందులోనే ఉంటుంది. నా చేతులు నా నుండి ఎలా వేరుకావో అలాగే బ్రహ్మతత్త్వంలో అన్ని భావాలు అవినాభావంగా, అద్వయంగా, ఏకంగా ఉంటాయి.

బ్రహ్మ తత్త్వాన్ని పొందినవాని ఆనందాన్ని వర్ణిస్తూ

2. మహిమ : ప్రపంచమంతా వ్యాపించి సర్వాన్ని తెలుసుకోగలగటం.

3. లఘిమ : దూది పింజలాగా గాలికన్నా తేలికైపోవటం.

4. గరిమ : చిన్న అణువును కూడా పర్వతమంత బరువుగా చేయగలయటం.

5. ప్రాప్తి : సృష్టిలో ఎక్కడికైనా క్షణ కాలంలో చేరగలగటం

6. ప్రాకామ్య : గాలిలో ఎగరటం, ఆకాశంలో సంచరించడం.

7. ఈశత్వం : విశ్వామిత్రునిలాగా సంకల్ప మాత్రంగా దేనినైనా సృష్టించ గలగటం.

8. వశిత్వం : అందరినీ, చివరికి దేవతలను కూడా తన వశంలో ఉంచుకోవటం.

ఇవి అల్పమైన లౌకిక శక్తులు. సర్వాత్మత్వమే సర్వోన్నత స్థితి, అష్టసిద్ధులకన్నా మహిమాన్విత మైన స్థితి. అయినప్పటికీ సర్వాత్మత్వాను భూతితో పాటు ఈ ఈశ్వరత్వం, అణిమాది అష్టసిద్ధులు కూడా లభిస్తాయి అని శంకరులు ఈ శ్లోకంలో తెలియ చేస్తున్నారు. ఆత్మానుభూతితో పాటు అభించే అష్ట సిద్ధుల వల్ల ఏ ప్రమాదమూ ఉండదు. కాని మానసిక ఏకాగ్రతతో తపస్సు చేసి ఈ అష్ట సిద్ధులను పొందిన యోగి వాటిని ఉపయోగించేటప్పుడు తనకు తెలియకుండానే వాటి వ్యామోహంలో పడిపోతాడు. దానివల్ల అహంకారం బలపడుతుంది. అహంకారం ఎప్పుడూ ప్రపంచానికి దగ్గరచేస్తుంది, ద్వైతాన్నే చూస్తాడు. అందువల్ల మనవాడు, పరాయివాడు అని, మంచివాడు, చెడ్డవాడు అని, మిత్రుడు, శత్రువు అని రాగద్వేషాల వలలో చిక్కుకుంటాడు. దానితో తనకు వచ్చిన సిద్ధులను దుర్వినియోగం చేస్తాడు. దంబం కోసం ప్రయత్నిస్తాడు. మనస్సు బలహీనమై మనో నిగ్రహాన్ని కోల్పోతాడు. దానితో అరిషడ్వర్గాలు ప్రవేశిస్తాయి. క్రమంగా సాధించిన సిద్ధులన్నీ జారిపోతాయి. నిర్వీర్యుడైపోతాడు.

అలాగాక ఆత్మ సాక్షాత్కారం అనుభవించిన జ్ఞానికి అందరిలోనూ, అంతటా తన స్వరూపమే (ఆత్మ స్వరూపమే) సాక్షాత్కరిస్తుంది. ఆ ఏకత్వ



బట్టి మనస్సును తెలుసుకో గలుగుతున్నాం. అంటే అవ్యక్తమైన మనస్సు మౌనం. వ్యక్తమైన దేహం దాని వ్యాఖ్య. అలాగే పరమాత్మ కూడా వ్యక్తావ్యక్త స్వరూపుడు. నిరాకారుడై అవ్యక్తంగా ఉండేదీ ఆయనే. సాకారుడై, సగుణుడై వ్యక్తంగా ఉండే ఈ జగత్తూ ఆయనే. అంటే అవ్యక్తంగా ఉన్న పరమాత్మ మౌనం. వ్యక్తంగా ఉన్న ఈ జగత్తు దాని వ్యాఖ్య. కనుక పరమాత్మయే మౌనవ్యాఖ్య.

పరమాత్మ మౌనవ్యాఖ్య : పరమాత్మను వర్ణించడానికి సరైన ఉపాయం కూడా మౌన వ్యాఖ్యయే. అట్టి మౌనవ్యాఖ్య ద్వారా పరమాత్మ తత్త్వాన్ని నిరూపించేవాడు శ్రీ గురుదక్షిణామూర్తి.

2. ఋషి గణై: ఆవృతం : అట్టి గురువు ఋషి గణాలచేత పరివేష్టింపబడి యున్నాడు. ఎట్టి వారు ఆ ఋషి గణాలు? బ్రహ్మనిష్ఠులు, వృద్ధులు, ఆశ్రమవాసులు, అంతర్ముఖమైన వారు. అంతర్ముఖ దృష్టిలో బాగా అనుభవం గడించినవారు. అంటే వచ్చినవారు సామాన్యులు కాదు. పరమాత్మ తత్త్వాన్ని తెలుసుకోవాలనే తీవ్ర జిజ్ఞాస కలిగిన వారు. అందుకే తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఇట్టివారిచేత పరివేష్టింపబడి యున్న ఆ గురువు ఎట్టి వాడు ?

3. యువానాం : యువకుడు గురువు. ఎందుకని యువకుడు?.

శరీరానికి పెరుగుదల, నశింపు ఉంటాయి. కాని ఆత్మకు ఏ వికారాలూ, మార్పులూ ఉండవు. ఇక్కడ గురువు దేహతాదాత్మ్యంతో ఉన్న జీవుడు కాదు. దేహంతో ఏమాత్రం సంబంధం లేని శుద్ధమైన ఆత్మ. కనుక ఎప్పుడూ యువకుడే.

4.ఆచార్యేంద్రం : ఆయన ఆచార్య శ్రేష్ఠుడు. తాను ఆచరణ చేస్తూ శిష్యుల చేత ఆచరింప చేయించేవాడే నిజమైన ఆచార్యుడు - గురువు. ఆచరణలేని వేదాంతము శుష్క వేదాంతము. అదే మెట్ట వేదాంతము. అట్టి వేదాంతము వలన గురువుకు ప్రయోజనం లేదు, శిష్యునకూ ప్రయోజనం లేదు. ఇక్కడి గురువు ఆచార్య శ్రేష్ఠుడు. ఆచార్యులలో శ్రేష్ఠుడు.

5. కరకలిత చిన్ముద్రం : ఎలా కూర్చున్నాడు ఆ మహాత్ముడు? చేతితో చిన్ముద్రను

చూపుతూ కూర్చొని ఉన్నాడు. చూపుడు వ్రేలును బొటనవ్రేలుతో తాకించి గుండ్రంగా ఉంచి, మిగిలిన మూడు వ్రేళ్ళు కలిపి నిటారుగా నిలపడం చిన్ముద్ర. ఇది బోధా ముద్ర - సాధనాముద్ర అని 2 విధములు. గురువు చూపే చిన్ముద్ర బోధాముద్ర . బొటనవ్రేలు పరమాత్మ, చూపుడు వ్రేలు జీవాత్మ (అహంకారము లేదా జీవభావం). మిగిలిన 3 వ్రేళ్ళు త్రిగుణాలు. (త్రిగుణాలతో కూడిన ఈ ప్రపంచాన్ని దూరంగా ఉంచి ఇప్పటివరకూ ఆ త్రిగుణాలతో కూడియున్న జీవభావాన్ని లేదా అహంకారాన్ని పరమాత్మతో ఐక్యం చేసి మోక్ష సిద్ధిని పొందమని శిష్యునికి బోధ చేసే బోధా ముద్రయే గురువు చూపే చిన్ముద్ర. ఇక శిష్యుడు చూపే చిన్ముద్ర సాధనా ముద్ర. ఎలా?

మనో వాక్కాయముల చేత చేయబడు అన్ని కర్మలను శుద్ధం చేసుకొని, సంఘటితం గావించి, వ్యక్తిత్వాన్ని శుద్ధం గావించుకొని, అహంకారాన్ని పరమాత్మతో కలిపి ఐక్యం చేయడానికి చేసే సాధనయే శిష్యునిది. కనుక ఇది సాధనా ముద్ర.

6) ఆనందస్వరూపం, స్వాత్మారామం, ముదితవదనం :

నిరంతరం ఆత్మతో రమించే వాడికి ఆనందమే ఆనందం. మార్పులతో కూడిన ఈ ప్రపంచాన్ని పట్టించుకున్నపుడే సుఖమో, దుఃఖమో వస్తుంది. కాని ప్రపంచాన్ని నిర్లిప్తంగా చూస్తూ - పూర్తి వైరాగ్యంతో ఏ మాత్రం ప్రపంచ భావన లేకుండా ఎప్పుడూ ఆత్మలో రమిస్తూ ఆత్మతో తాదాత్మ్యం చెంది, తాను ఆత్మే అని గ్రహించి ఆత్మగా ఉండిపోయే మహాత్ములకు ఆనందమే ఆనందం. అదే ఆత్మానందం. దుఃఖం అంటే ఏమిటో తెలియని ఆనందం, వర్ణించడానికి భాష లేని ఆనందం. అట్టి ఆనందం ముఖంపై వ్యక్తమవుతూనే ఉంటుంది. అదే ముదిత వదనం. అందుకే ఎప్పుడూ పరమ ప్రశాంతంగా ఉండగలుగుతారు. అందుకే ఆనందరూపం అన్నారు శ్రీ గురు దక్షిణామూర్తి రూపాన్ని. ఆయన వదనం ముదిత వదనం.

7) దక్షిణామూర్తి : గురువు ఎప్పుడూ ఉత్తరదిశలో ఉంటాడు. అయితే జిజ్ఞాసా



5. అన్యమైన ఆలోచనలు, ప్రాపంచిక విషయాల స్మరణ - ఏ మాత్రం లేకుండా ఏకధారగా సర్వత్రా ఉన్నది తానేనని, తాను సూక్ష్మాతి సూక్ష్మమైన, సర్వ వ్యాపకమైన, స్వయం ప్రకాశమైన పరమాత్మ చైతన్యమేనని, కేవలం తాను మాత్రమే ఉన్నానని గ్రహించి అట్టి పరమాత్మగా ఉండి పోవటమే చివరి మెట్టు.

ఈ విధమైన ధ్యానం వల్లనే గురుముఖతః విన్న సత్యాన్ని, మననంలో తెలుసుకున్న సత్యాన్ని, స్వానుభవంగా గుర్తించ గలుగుతాడు. అదిగా - ఆత్మగా - కేవలంగా ఉండిపోతాడు.

శ్రవణ మనన ధ్యానాలతో పాటు ఆచార్య శంకరులు ఈ శ్లోకంలో ఆత్మానుభూతికి సంకీర్తనాన్ని కూడా కలిపి చెబుతున్నారు. ఆత్మ యొక్క మాహాత్మ్యాన్ని కీర్తించడం వల్ల ఆత్మను బాగా అర్థం చేసుకోవచ్చు. అర్థమవుతున్నకొద్దీ శ్రద్ధ పెరుగుతుంది. శ్రద్ధ వలన సాధన తీవ్ర మవుతుంది. ఫలితంగా మనసు ఏకాగ్ర మవుతుంది. మనస్సు ఏకాగ్రమైతే ధ్యానంలో ఉన్నట్లే. ఆత్మానుభూతి పొందిన జ్ఞాని కూడా సంకీర్తన చేస్తూనే ఉంటాడు.

స్వయంగా ఆచార్య శంకరులు ఎన్నో సంకీర్తనలు, అష్టకాలు, పంచకాలు రచించి ఎందరో సాధకులకు మార్గ దర్శకులైనారు. సాధకులు, జ్ఞానులు కూడా సంకీర్తన తమ ధర్మంగా భావిస్తే ఎందరికో మేలు కలుగుతుంది. అందుకే ఆచార్య శంకరులు ఆచరిస్తూ మార్గ దర్శకులయ్యారు.

అజ్ఞానంతో చేసిన భావన వల్లనే దేవుడు జీవుడయ్యాడు. పరమాత్మ పరిమితుడని భావిస్తున్నాడు. జ్ఞానంతో చేసిన భావన వలన జీవుడు తిరిగి దేవుడవుతున్నాడు. తన దివ్యత్వాన్ని తెలుసుకుంటాడు. తన దివ్యత్వం తెలుసుకోవటంతో అతడు అందరిలోని ఆత్మగా భాసిస్తున్నాడు.

ఇంత ప్రయత్నం చేసి ఆత్మానుభవం పొందితే ఇంకా ఏమిటి ప్రయోజనం? సర్వాత్మత్వమే ఒక మహా విభూతి. గొప్పప్రయోజనం. సర్వబంధాల నుండీ విముక్తి కలిగి శాశ్వతానందాన్ని పొందటం జరుగుతుంది. అదేగాక ఈశ్వరత్వం కూడా కలుగుతుంది. దానితో అష్టసిద్ధులు కలుగుతాయి. అవే -

1. అణిమ : సూక్ష్మ రూపాన్ని పొంది అన్నిటి లోనికి ప్రవేశించ గలగటం.

తెలియదు అనే అజ్ఞానం తొలగిపోతుంది.

2. స్వయంగా లోతుగా విన్న శాస్త్రాన్ని పదేపదే మననం చేస్తూ ఉంటే రెండవది - అంటే నాకు అర్థం కాలేదు అనే అజ్ఞానం తొలగుతుంది.

3. ఇక ధ్యానం చేస్తూ చేస్తూ ఉంటే మూడవది - అంటే నాకు అనుభవం కాలేదు అనే అజ్ఞానం తొలగిపోతుంది. అప్పుడు సాధకుడు ఆత్మయే అవుతాడు. అందరిలో ఉన్న ఆత్మ తానే అవుతాడు.

అయితే ఈ 3వదైన ధ్యానమే చాలా కష్టమైనది. చాలా దీర్ఘకాలం చేయవలసినది. చాలా అర్హతలు పొంది చేయవలసినది. ఎన్నో మెట్లు ఎక్కవలసినది.

### ధ్యానంలో మెట్లు

1.శ్రవణ మననాల ద్వారా అర్థమైన జ్ఞానాన్ని తన స్వానుభవంగా మలుచుకోవాలనే తపనలో మనస్సును నిలపడమే ధ్యానానికి మొదటి మెట్టు. అంటే మనకు ప్రాపంచికమైన కోరికలు ఉంటే ఎలా ఎప్పుడూ వాటినే తలుచుకుంటూ ఉంటామో, అలాగే తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవంగా మార్చుకునే తీవ్ర తపన ఎప్పుడూ ఉండాలి. ఇలా నిరంతరం తపించడమే ధ్యానానికి మొదటి మెట్టు.

2. ఈ తపనతో ఎల్లప్పుడూ మనసును బహిర్ముఖం కానీయకుండా అంతర్ముఖం చేసి, ఆత్మ తత్త్వాన్ని గురించి శాస్త్రాలు ఏం చెప్పినాయో ఆ వర్ణనలు ఏకాగ్రంగా భావించడం ధ్యానంలో రెండవమెట్టు.

3. తనలో ఉన్న ఆత్మ తన దేహంతో పరిమితమయ్యేది కాదని, అది సర్వ వ్యాపకమని, అపరిమిత తత్త్వమని, సూక్ష్మాతి సూక్ష్మమని, ఈ జగత్తు నందు, జగత్తులో సమస్త చరాచరము లందు వ్యాపించి ఉన్నదని నిరంతరం భావించడమే ధ్యానంలో మూడవ మెట్టు.

4.'సో2హం సర్వాత్మా' - అన్ని వస్తువులలోనూ, అన్ని ప్రాణుల లోనూ ఆత్మగా - చైతన్య శక్తిగా ఉన్నది పరమాత్మనైన నేనే నని ఎల్లప్పుడూ తెలుసుకుంటూ ఉండటమే నాల్గవ మెట్టు.



పరులైన శిష్యులు ఆధ్యాత్మిక జ్ఞానం కోసం లేదా పరమాత్మ తత్త్వాన్ని తెలుసుకోవడం కోసం ఆయనను ఆశ్రయించినపుడు ఆయన దక్షిణాభి ముఖంగా కూర్చొని బోధ చేస్తాడు. అంటే శిష్యులు ఉత్తరాభిముఖులై ఉండాలన్న మాట. ఎందుకు ? ఉత్తరం అంటే ఉత్+తరం ఈ ప్రపంచ భావాలను, విషయాలతో పెట్టుకున్న సంబంధాలను తరించి పైకి వెళ్ళడమే ఉత్తరం. మోక్షాన్ని అందుకోవాలనే శిష్యులకు ఉత్తరం అవసరం. ఇక దక్షిణం అంటే ప్రపంచంతో గల సంబంధాలు పెంచుకొని ఇక్కడే కూరుకుపోవడం. అయితే దక్షిణాభిముఖుడైన గురువు ఇక్కడే కూరుకు పోయేవాడు అనేనా భావం? కాదు. పరబ్రహ్మ స్వరూపుడైన గురువుకు ఈ ప్రపంచమే లేదు. కనుక కూరుకు పోవటమనే ప్రశ్నేలేదు. ఆయన ఉత్తర దక్షిణాల కతీతుడు. అయితే ఉత్తరం వైపు తిరిగిన (తరించడానికి ప్రయత్నించే) శిష్యులనుద్ధరించడానికి ఆయన దక్షిణాభి ముఖుడవుతున్నాడు. (వారితో సంబంధం పెట్టుకున్నాడు). అట్టి శ్రీగురు దక్షిణా మూర్తిని ఆరాధిస్తున్నాను - అని భావం.

- శ్రీ గురు దక్షిణా మూర్తిని ధ్యానిస్తూ ఆయనకు నమస్కరిస్తున్నారు ఆచార్య శంకరులు. ఏమని ధ్యానిస్తున్నారు?

శ్లో॥ వట విటపి సమీపే, భూమి భాగే నిషణ్ణం
సకల ముని జనానాం, జ్ఞాన దాతార మారాత్।
త్రిభువన గురుమీశం,దక్షిణా మూర్తి దేవం
జనన మరణ దు:ఖచ్ఛేద, దక్షం నమామి ॥ 2

భావం : మర్రి చెట్టు సమీపంలో నేలమీద కూర్చొని, తన దగ్గరకు వచ్చిన మునిగణాలకు జ్ఞాన బోధ చేసేవాడు, 3 లోకాలకు గురువు, ప్రభువు అయిన వాడు, జనన మరణ దు:ఖాలను పోగొట్ట గలిగినవాడు అయిన పరమాత్మ దక్షిణామూర్తికి నమస్కారము.

వ్యాఖ్య : ఈ ధ్యాన శ్లోకం తనను ఆశ్రయించి వచ్చిన ముని గణాలకు బోధ చేస్తున్న దక్షిణామూర్తి చిత్రపటాన్ని మన కళ్ళముందు నిలబెట్టినట్లున్నది. ఒక

ప్రశాంత ప్రదేశం, అక్కడొక పెద్ద మర్రిచెట్టు, ఆచెట్టు మొదట్లో ఒక అరుగు. దానిపై శ్రీ గురుదేవులు శ్రీ దక్షిణామూర్తి అర్థ నిమీలిత నేత్రులై, ప్రశాంత వదనముతో, ముదిత వదనముతో, చేతితో చిన్ముద్రతో కూర్చొని ఉన్నారు. ముని గణాలు ఆయన చుట్టూ చేరి ఆయన చేసే జ్ఞాన బోధ కొరకు ఎంతో వినయంతో, శ్రద్ధతో, భక్తితో ఎదురు చూస్తున్నారు.

ప్రపంచాన్ని మర్రి చెట్టుతో పోల్చారు కఠోపనిషత్తులోనూ, భగవద్గీత 15వ అధ్యాయము లోనూ. ఊర్ధ్వమూలం అధ: శాఖం అశ్వత్థం - అని. ఈ ప్రపంచం అశ్వత్థం. రేపులేనిది, నశ్వరమైనది. ఇదే సత్యమని ఇందులో కూరుకుపోతే గతిలేదు. దు:ఖ సముద్రములో మునిగిపోవటమే. అందుకే దీనిని ఛేదించి తరించిపోవాలి, దీని మూలాన్ని కనుక్కోవాలి. ఆ మూలం ఊర్ధ్వం అంటే ఉన్నతంగా ఉంది. అదే పరమాత్మ. అంటే పరమాత్మను అన్వేషణ చేయాలి. ఈ ప్రపంచ వ్యామోహాలలో మునిగిపోయి దీనితో ప్రమేయం పెట్టుకోరాదు. ప్రపంచాన్ని మర్రిచెట్టుతో పోల్చడానికి ఒక కారణం ఉంది. మర్రిచెట్టు చాలా పెద్దది. అయితే అంత పెద్ద చెట్టు వచ్చింది చిన్న విత్తనంలో నుంచే. మహావృక్షమై కాలక్రమంలో పై నుంచి ఊడలు దిగి నేలలో పాతుకు పోతాయి. కాలం గడిచే కొద్దీ ఈ ఊడలు బాగా బలపడి అసలు మ్రాను అంత పెద్దవిగా అవుతాయి. అప్పుడు ఏది అసలు మ్రానో ఏవి ఊడలో తెలియకుండా పోతాయి. ఈ ప్రపంచం కూడా అంతే. ఆలోచిస్తూ పోతూ ఉన్న కొద్దీ ఈ ప్రపంచానికి మూలం తెలియదు. చెట్టు ముందా? విత్తు ముందా అన్నట్లుగా విప్పలేని సమస్యగా తయారవుతుంది. అందువల్ల ఈ ప్రపంచాన్ని గురించి, దీని అందచందాల గురించి, గొప్ప తక్కువ తారతమ్యాల గురించి ఆలోచించడం కాకుండా దీని మూలకారణం ఏమిటా? అని ఆలోచించాలి. వారే నిజమైన జిజ్ఞాసువులు. దీనికి కారణమైన భగవంతుని ఆశ్రయించాలి. అందుకే వారు మర్రిచెట్టు మూలం వద్దకు చేరారు. మూల కారణమైన



పపంచంలోని ఆకర్షణలకు లోనై అనేక కోరికలతో - బలహీనమైన మనస్సుతో, కోరికలు తీరని తాపంతో సాధకుడు మొట్టమొదటగా భగవంతుని వైపు తిరుగుతాడు. అట్టి వారికి వేదాలలోని కర్మకాండ అనేక యజ్ఞయాగాదులు, పూజలు, వ్రతాలు, నోములు, మొదలైన నియమాలను తెలియజేశాయి. కోరికలు తీర్చుకునేందుకే మొదలు పెట్టినా ఆ సాధనల ద్వారా మనస్సును శుద్ధం చేసుకుంటే - కోరికలు అల్పమైనవని భావించి సాధకుడు కొంత ప్రగతిని సాధిస్తాడు; శాస్త్రాలను తెలుసుకోవాలని భావిస్తాడు. ఆ విధంగా తత్త్వాన్ని తెలుసుకుంటూ మనో బుద్ధులను మరింతగా శుద్ధం చేసుకుంటూ ఉంటే భగవంతుడూ గురువు వేరు కాదని సాధకుడు తెలుసుకో గలుగుతాడు. ఈ విధంగా గురుభక్తితో, గురుసేవతో మనస్సును పూర్తిగా సత్వ గుణంలో ఉంచ గలుగుతాడు. తీవ్ర జిజ్ఞాసతో ఉత్తమాధికారి అవుతాడు. ఉత్తమాధికారి ఐనవాడు దీనిని చదివి లేదా విని మననం చేసి లేదా ధ్యానం చేసి సర్వాత్మ భావాన్ని పొందుతాడు.

సర్వాత్మత్వం అంటే ఈ ప్రపంచం, ఇందులోని జీవుళ్ళు అంతా ఒకే ఒక్క ఆత్మ చైతన్యమే. తానూ ఆత్మయే. ఉన్నదంతా ఆత్మయే. ఆత్మ తప్ప అన్యమేదీ సత్యంగా లేదు. ఉన్నట్లు భ్రమ కొల్పింది - అనే నిశ్చయ జ్ఞానమే ఈ సర్వాత్మత్వం. సర్వత్రా, సర్వదా, సర్వమూ ఆత్మేనని - ఆత్మకన్యంగా మరేమీలేదని ఈ స్తోత్రంలో ఆచార్య శంకరులు స్పష్టం చేశారు. ఉపనిషత్తులలో చెప్పబడిన జ్ఞానం ఇదే. ఈ స్తోత్రాన్ని చదివి ఇట్టి జ్ఞానాన్ని తెలుసుకుంటే ఏమిటి ప్రయోజనం ?-

దీనిని చదివి శ్రవణ, మనన, నిధి ధ్యాసనల ద్వారా స్వానుభవంగా మలుచుకుంటే ముక్తియే - జీవన్ముక్తియే అని ఫలశ్రుతి.- ఎలా?

ఆత్మను గురించి మనకున్న అజ్ఞానం 3 విధాలు. అవి 1. నాకు తెలియదు 2. నాకు అర్థం కాలేదు 3. నాకు అనుభవం కాలేదు. ఈ మూడు తొలగితే అజ్ఞానం తొలగినట్లే, జ్ఞానం అనుభవానికి వచ్చినట్లే.

1.శాస్త్రాన్ని గురుముఖత శ్రద్ధతో శ్రవణం చేస్తే మెదటిది - అంటే నాకు

రమణ మహర్షులవారు ఉపదేశ సారంలో కూడా అష్టమూర్తుల పూజను గురించి చెప్పడం జరిగింది.

శ్లో॥ "జగత ఈశ ధీయుక్త సేవనం - అష్టమూర్తి భృద్దేవ పూజనం" జగత్తును పరమేశ్వర బుద్ధితో సేవించటమే అష్టమూర్తుల పూజ - అని. గురు రూప పరమాత్మను సేవించుటయే నిజమైన పూజ అని స్పష్టం. ఇదే సాధకులు ఆత్మానుభూతిని పొందుటకు అర్హతను సంపాదించే ఉపాయం.

శ్లో॥ సర్వాత్మత్వమితి స్ఫుటీ కృతమిదం । యస్మాద ముష్మీన్ స్తవే
తేనాస్య శ్రవణాత్త దర్ధమననాత్ । ధ్యానాచ్ఛ సంకీర్తనాత్
సరాత్మత్వ మహావిభూతి సహితం । స్యాదీశ్వరత్వం స్వతః
సిద్ధ్యేత్ తత్ పునరష్టధా పరిణతం । చైశ్వర్య మవ్యాహతం ॥ 10

భావం: ఈ జగత్తంతా ఆత్మయేనని ఈ స్తోత్రంలో చక్కగా చెప్పబడినది. అందువలన ఈ స్తోత్రాన్ని శ్రవణం చేసి, దాని అర్థాన్ని మననం చేసి ధ్యానము చేసి, సంకీర్తన చేసినట్లైతే సర్వాత్మత్వమనే గొప్ప సంపదతో కూడిన ఈశ్వరత్వం స్వయంగా సిద్ధిస్తుంది. ఆ ఈశ్వరత్వం సిద్ధించటం వల్ల అష్ట విధములైన సిద్ధులు నిరాఘాటంగా సిద్ధిస్తాయి.

వ్యాఖ్య : ఈ దక్షిణామూర్తి స్తోత్రాన్ని చదివి లేదా విని, దాని అర్ధాన్ని మననం చేసి, ధ్యానించటం వలన కలిగే ప్రయోజనమేమిటో ఈ శ్లోకంలో వివరిస్తున్నారు. అంటే ఇది ఫలశ్రుతికి సంబంధించిన శ్లోకం అన్నమాట. అంతే గాకుండా ఈ స్తోత్రాన్ని అధ్యయనం చేసి ఇందులో చెప్పిన సర్వాత్మ భావాన్ని ఎలా అనుభవానికి తెచ్చుకోవాలో కూడా అంతర్లీనంగా ఈ శ్లోకంలో తెలుపబడియున్నది. అంతేకాదు అన్ని రకాల సాధకులు కూడా దీనివల్ల ప్రయోజనం పొందగలరు. 1) ఉత్తమాధికారులైతే జీవన్ముక్తిని పొంది సర్వత్రా తానే ఉన్నట్లు - తనకన్నా అన్యంగా ఏమీ లేనట్లు గ్రహించి బ్రహ్మానంద సాగరంలో ఓలలాడుతారు. 2) ఇక మంద మధ్యమాధికారులు ఉపాసనతో తమ మనశ్శరీరాలను శుద్ధం చేసుకొని, సాధనలో ప్రగతిని సాధిస్తూ క్రమంగా ముక్తిని ఎలా పొందవచ్చో కూడా తెలియజేయటం జరిగింది.



ఆ భగవంతుని ఆశ్రయించారు. దక్షిణామూర్తి గురువు మాత్రమే కాదు, ఆయన ప్రభువు, ఈశ్వరుడు, ముల్లోకాలకు గురువు, జ్ఞాన ముద్రతో జ్ఞాన బోధ చేసే వారు. త్రిభువన గురువైన దక్షిణామూర్తి జ్ఞానబోధ చేస్తే - ఆ బోధను విన్న శిష్యులకు ఇక జనన మరణ దు:ఖాలు ఉండే ప్రశ్నే లేదు. ఆయన గురువే కాదు పరమాత్మ కూడా.కనుక పరమాత్మను చేరగానే ఇక జనన మరణాలు ఉండవు గదా! కనుక జనన మరణ దు:ఖాలు ఉండే అవకాశం లేదు.

- అక్కడి దృశ్యం ఎలా ఉంది ?

శ్లో ॥ చిత్రం వట తరోర్మూలే,వృద్ధా: శిష్యా గురుర్యువా।
గురోస్తు మౌనం వ్యాఖ్యానాం, శిష్యాస్తు ఛిన్న సంశయా: ॥ 3

భావం : ఆశ్చర్యం! వటవృక్షం యొక్క మొదట్లో కూర్చున్న శిష్యులు వృద్ధులు, గురువేమో యువకుడు. గురువు తన మౌనంతోనే శిష్యుల యొక్క సర్వ సందేహాలు తీరుస్తాడు.

వ్యాఖ్య : ఇంతకు ముందు శ్లోకంలో అక్కడి దృశ్యాన్ని మన కళ్ళముందుంచితే - ఈ శ్లోకంలో అక్కడి దృశ్యాన్ని విశ్లేషిస్తున్నారు. ఎంతో చిత్రంగా ఉన్నది అక్కడి దృశ్యం. మర్రిచెట్టు మొదట్లో చేరిన శిష్యులంతా వృద్ధులు. ఎన్నో సంవత్సరాల నుండి తపస్సు చేస్తున్న ఋషి గణాలు, ముని జనాలు, అంతరదృష్టిలో బాగా అనుభవం గడించిన ఆశ్రమవాసులు, జిజ్ఞాశివులు. అయితే గురువు మాత్రం యువకుడు. తక్కువ వయస్సులో ఉన్నవాడు. కనుక మరి ఏమి అనుభవం ఉందో- మరి ఇంతటి వృద్ధులైన వారికి, సాధకులైనవారికి ఏమి బోధ గావించగలడో- ఆశ్చర్యంగా, చిత్రంగా ఉంది. ఇక మరొక చిత్రమైన విషయం ఉంది. గురువు నోరు తెరచి ఒక్క మాట మాట్లాడలేదు. శిష్యులకేమీ బోధచేయలేదు, బోధ చేయమని శిష్యులు అడగలేదు. అప్పటివరకూ ఏదేదో అడగాలని వచ్చినవారు శిష్యులు. తమ తమ సందేహాలు తీర్చుకోవాలని అనుకున్నారు. కాని గురువు సమీపంలో కూర్చొన్న తర్వాత ఎంతసేపు కూర్చున్నారో తెలియదుకాని, ఒక్క సందేహాన్ని కూడా ఎవ్వరూ వ్యక్తం

చెయ్యలేదు. ఎందుకంటే వారికి సందేహాలన్నీ తీరిపోయాయి. ఏమీ అడగకుండానే, గురువు ఏమీ చెప్పకుండానే ఇలా సందేహాలు తీరిపోవడం అనేది మరొక ఆశ్చర్యకరమైన విషయం. సామాన్యుడి దృష్టిలో ఇది నిజంగా ఆశ్చర్యమే. అయితే ఇలా గురువు యువకుడిగా శిష్యులు వృద్ధులుగా ఉండటానికి, గురువు మౌనంతోనే శిష్యుల సందేహాలను తొలగించడానికి ఒక అంతరార్థం ఉంది.- శరీర తాదాత్మ్యంతో ఉన్నవారు శిష్యులు. అంటే దేహమే నేనను దేహాత్మబుద్ధి గలవారు. దేహానికి వృద్ధాప్యం ఉన్నది కనుక వారి దేహాలు వయస్సు మళ్ళి ఉన్నాయి గనుక వారు వృద్ధులు. కాని గురువు ఆత్మయే నేనను భావన గలవాడు. నిరంతరం ఆత్మనిష్ఠలో ఉన్నవాడు. శరీర స్పృహ లేనివాడు. శరీరముతో సంబంధము లేనివాడు. కనుక శరీర తత్వంతో సంబంధము లేకుండా ఎప్పుడూ ఒక్కటిగా ఉండే ఆత్మయే అతడు కనుక అతడు ఎప్పుడూ యువకుడే. సనక సనందనాదులు దక్షిణామూర్తిని ఆశ్రయించే వరకూ వృద్ధులే. ఆయన మౌనబోధను విన్న తరువాత 5ఏళ్ళ పసివారిలా కనిపించారు. జ్ఞాన బోధకు ముందు శరీర తాదాత్మ్యంతో ఉన్నారు. కనుక వృద్ధులే.

సాధారణంగా గురువు శిష్యులకు జ్ఞాన బోధ చేస్తుంటాడు. అయితే శిష్యులు సమస్త జ్ఞానాన్ని వంట బట్టించుకున్న తరువాత, మనన నిధి ధ్యాసనలతో పరిపక్వం చెందిన తరువాత ఇక తెలుసుకోవలసినది, తెలియజెప్పటం అవసరం లేదు. ఇక ఆ దశలో మాటలకు అవకాశం లేదు. విచారణతో పనిలేదు. అయినా ఆ సమయంలో మనస్సు ఊరకే ఉండదు. ఎగిరెగిరి పడుతుంది. అలాంటప్పుడు వారు ఒక ఆత్మనిష్టుడైన గురువును సమీపించి, పరిపూర్ణ శాంతితో మౌనంగా కూర్చున్న గురువు సాన్నిధ్యంలో ఉన్నప్పుడు శిష్యుల మనస్సులు శాంతిస్తాయి. సందేహాలే ఉండవు. మపస్సు నిశ్చలమై ఆత్మ స్వరూపమే అవుంతుంది. "భ్రాంతులుడిగిన బ్రహ్మంబు బట్టబయలు"- అన్నిమాటలు, అన్ని ఆలోచనలు, అన్ని కోరికలు, అన్ని



అలా ఎవరైతే విమర్శించి చూచి, పరమాత్మకన్నా భిన్నంగా మరొకటి లేదని, ఆ పరమాత్మ తానేనని తెలుసుకుంటాడో అట్టి గురు రూపి శ్రీ దక్షిణామూర్తికి నా ప్రణామాలు అంటున్నారు శ్రీ ఆచార్య శంకరులు.

గురు రూపి దక్షిణామూర్తియే అష్టమూర్తులతో కూడిన ప్రపంచంగా కనిపిస్తున్నాడు. కనుక ఈ ప్రపంచాన్ని చూస్తూ ఇందులో ఉంటూనే ఈ ప్రపంచానికి ఆధారము, అధిష్టానము అయిన సద్గురువును ఆరాధించాలి, పూజించాలి, అర్చించాలి, సేవించాలి, ధ్యానించాలి. అప్పుడే ఆత్మ సాక్షాత్కారము.

ఈ శ్లోకంలో ప్రధానంగా ఆత్మానుభూతికి అర్హతను సంపాదించే ఉపాయంగా ఉపాసనను తెలియ జేస్తున్నారు. అర్హత అంటే మనో బుద్ధులను శుద్ధం చేయటమే. అప్పడే తెలిసిన జ్ఞానం అనుభవానికొస్తుంది. కనుక ఏం చేయాలి? అష్టమూర్తులను పూజించాలి. అష్టమూర్తులే పంచభూతాలు, సూర్య చంద్రులు, జీవుడు. ఆ మొత్తం జగత్తే, కనుక జగత్తును పూజించాలి. జగత్తు - జీవుడు ఒక్కటే. అంటే జీవుణ్ణి పూజించాలి. జీవుణ్ణి పరమాత్మగా భావించి పూజించాలి. సద్గురుమూర్తి దక్షిణామూర్తియే పరమాత్మ. తనను తాను తెలుసుకున్న జీవుడు. కనుక గురువును పూజించాలి. ఎలా? కేవలం పూలతో పూజచేయడం మాత్రమే నిజమైన పూజ కాదు. గురువును పరమాత్మగా భావించాలి. అందుకు తగ్గట్లుగా మనోబుద్ధులను సవరించుకోవాలి. దేహ మనో బుద్ధులన్నిటినీ గురుపూజలో, గురుసేవలో, గురు స్మరణలో, గురు మంత్రంలో, గురువు ఉపదేశించిన జ్ఞాన బోధలో వినియోగించాలి. అప్పడే గురువు అనుగ్రహం ద్వారా పరమాత్మ అనుగ్రహం; పరమాత్మ అనుగ్రహం వల్ల పరమాత్మ తనంటత తాను వ్యక్తం కావటం జరుగుతుంది.

ఒక అర్థంలో సూర్యుడంటే బాగా కష్టపడి పనిచేసి భగవంతుడిచ్చిన శక్తులనిఉపయోగించు కోవటం.చంద్రుడంటే భోగలాలస జీవితం, సోమరితనం, నిద్రలో కాలం గడపటం.

మరొక అర్థం సూర్యుడంటే ఎప్పుడూ ప్రాపంచిక వ్యవహారాలలో నిమగ్నమై, ప్రపంచంలోని ఆకర్షణలకు , ప్రలోభాలకు లొంగి తమ తమ ఆశయాలను నెరవేర్చుకునే వారు. చంద్రుడంటే ప్రపంచ వ్యవహారాల పట్ల అయిష్టతతో - వైరాగ్యంతో అంతర్ముఖులై ఆత్మసాధన చేసుకునేవారు.

మనిషి యొక్క వేరు వేరు మనస్తత్వాలకి ప్రతీకలు సూర్యచంద్రులు, ఈ 8 వేరు వేరుగా కనిపించినా విమర్శించి చూస్తే కనిపించేది ఉన్నదొక్కటే జీవుడు. 5 భూతాలతో స్థూల శరీరం, సూర్య చంద్రులంటే వారి వారి మనో బుద్ధులు, జీవుడంటే అన్నిటితో తాదాత్మ్యం చెందిన ఆత్మ చైతన్యం. కనుక ఈ అష్టమూర్తులూ జీవుడే. ప్రపంచమూ పరమాత్మ యొక్క అష్టమూర్తులే. జీవుడూ పరమాత్మ యొక్క అష్టమూర్తులే. పరమాత్మను పూజించాలంటే ఈ అష్టమూర్తులను పూజించాలి. అంటే ప్రపంచాన్ని, జీవుణ్ణి పరమాత్మగా భావించి చేసే పూజయే అష్టమూర్తి పూజ. అదే నిజమైన దైవ పూజ. ఇదే ఉపాసన. గురుపూజ అష్టమూర్తి పూజయే. గురువులను దైవంగా భావించి చేసే గురుపూజ పరమాత్మ పూజయే.

ఇలా ఉపాసన చేస్తూ చేస్తూ ఉంటే మనో బుద్ధులు శుద్ధి అవుతాయి. ఏకాగ్రత కలుగుతుంది. అప్పుడు శాస్త్రాన్ని గురు ముఖత: అధ్యయనం చేసి, తార్కికంగా మననం చేసి, నిధి ధ్యాసన చేస్తే సాధకులు తప్పకుండా సత్యాన్ని తెలుసుకోగలుగుతారు. సర్వవ్యాప్తంగా ఒకే ఒక సత్యం ఉందని, సమస్త జగత్తు అందులో ఊహించబడి, మనస్సు చేత కల్పించబడి నిజమనే భ్రమ కలిగిస్తున్నదనీ, సచ్చిదానంద బ్రహ్మము తప్ప వేరే రెండవదేదీ లేదని తెలుసు కుంటారు.



సంకల్పాలు ఆగినచోట మిగిలేది బ్రహ్మమే.

- గురువు ఎట్టి వాడో తెలియ జేయుచున్నారు ?

శ్లో ॥ నిధయే సర్వ విద్యానాం, భిషజే భవరోగిణాం।
గురవే సర్వ లోకానాం, దక్షిణామూర్తయే నమ: ॥ 4

భావం : అన్ని విద్యలకు నిధి, భవ రోగాలకు వైద్యుడు, అందరికీ గురువు అయిన దక్షిణామూర్తికి నమస్కారము.

వ్యాఖ్య : విద్యలు అనేకం. భౌతిక విద్యలు, ఆధ్యాత్మిక విద్యలు. భౌతిక విద్యలన్నీ ఈ ప్రకృతికి సంబంధించినవి- ప్రపంచానికి సంబంధించినవి. ఆధ్యాత్మిక విద్యలు ఈ ప్రపంచానికి అతీతంగా ఉన్న పరమాత్మను తెలుసుకొని ఆ పరమాత్మతో ఐక్యతను సంఘటింపచేసేవి. అయితే ప్రపంచమంతా పరమాత్మలోనే కల్పితం కనుక అన్నీ పరమాత్మలో భాగమే కనుక అన్ని విద్యలకు నిధి ఆ పరమాత్మే.

అలాగే మామూలు రోగాలకు వైద్యులుంటారు. అయితే జనన మరణాలనే రోగాలు మానవ వైద్యుల చేతిలో లేవు. ఎవరు ఎప్పుడు జన్మించాలో, ఎవరు ఎప్పుడు మరణించాలో నిర్ణయించేది పరమాత్మ. కనుక ఆయనయే భవరోగానికి వైద్యుడు.

ఇలా అన్ని విద్యలకు గురువు, భవరోగాలకు వైద్యుడు అయిన పరమాత్మే ఇక్కడ అందరికీ గురువు అయిన దక్షిణామూర్తి.

ఇంతకీ ఆయన పరమాత్మా? గురువా? గురువు, పరమాత్మా రెండూ ఆయనే. ఏ గురువైనా జ్ఞానబోధ చేయాలంటే ఆయనలో జ్ఞానస్ఫూర్తి ఉండాలి. ఆయనలో దివ్య చైతన్యం ఉండాలి. ఆ చైతన్యం లేనిదే ఏ గురువూ జ్ఞానాన్ని బోధించలేడు. లోపల నుండి పరమాత్మ పలికిస్తుంటే పలికేవాడే గురువు. కనుక గురువు లందరిలోనూ ఉన్నది ఆ పరమాత్మ చైతన్యమే. కనుక అందరు గురువులు ఆ పరమాత్మే. అట్టి పరమాత్మే అయిన శ్రీగురు దక్షిణామూర్తికి నమస్కారములు - అని ప్రార్థన.

-అట్టి గురువుకు నమస్కారములు సమర్పిస్తూ....

శ్లో॥ ఓం నమఃప్రణవార్థాయ, శుద్ధ జ్ఞానైక మూర్తయే।

నిర్మలాయప్రశాంతాయ, దక్షిణామూర్తయే నమః॥ 5

భావం : ఓంకార రూపునికి నమస్కారము. ఓం కారానికి అర్థమైనవాడు, ఏకమైన శుద్ధ జ్ఞాన స్వరూపుడు, మాలిన్య రహితుడు, పరిపూర్ణ శాంతి స్వరూపుడు అయిన దక్షిణామూర్తికి నమస్కారము.

వ్యాఖ్య : ఓంకారమే పరమాత్మ. పరమాత్మే ఓంకారము. దక్షిణామూర్తి సాక్షాత్తు పరమాత్మే. అంటే ఓంకారమే. అందుకే ఓంకార రూపునికి నమస్కారము అంటున్నారు.

ఓంకారం పరమాత్మ యొక్క నామం, రూపంకూడా. అందరికీ నామం వేరు, రూపం వేరు. శ్రీరాముడు - శ్రీ కృష్ణుడు - గణపతి - సూర్య భగవానుడు - ఈశ్వరుడు ఇలా ఎన్నో నామాలు. ఆ నామాన్ని ఉచ్ఛరించినపుడు ఆయా దేవతల రూపాలు మన కళ్ళ ముందు నిలుస్తాయి. మరి పరమాత్మ సంగతో... పరమాత్మ యొక్క నామం - రూపం రెండూ ఒక్కటే. అదే ఓం. ఓం అనే శబ్దాన్ని ఉచ్ఛరించగానే ఆ శబ్దము పరమాత్మకు చెందినదని మనకు తెలుస్తుంది. కనుక ఓం కారానికి అర్థం ఆ పరమాత్మే, ఆయన దక్షిణామూర్తియే.

లోకంలో ఎన్నో రకాల జ్ఞానాలున్నాయి. అన్ని జ్ఞానాలకు ఆధారమైనది శుద్ధమైన జ్ఞానం. అదే పరమాత్మ జ్ఞానం. అది ఏక రూపమైనది. పరమాత్మ ఏకం అద్వయం కనుక ఆ పరమాత్మ జ్ఞానం కూడా ఏకమే. పరమాత్మ ఒకే ఒక్క చైతన్యమే. దానికి అన్యంగా రెండవదేదీ లేదు. రెండవదేదీ లేదు కనుక (కల్తీ లేదు) అది నిర్మలం. మాలిన్యము లేనిది. ఎగిరెగిరిపడే మనస్సు ఆత్మలో లేదు కనుక అది పరమ ప్రశాంతం. అట్టి ఏకమైన జ్ఞాన స్వరూపుడు, నిర్మలుడు, ప్రశాంతుడు అయిన దక్షిణామూర్తికి నమస్కారము - అని దక్షిణామూర్తిని ధ్యానిస్తున్నారు శిష్యులు. -



వ్యక్తమవుతున్నదని, కనుక ఈ ప్రపంచం అనే కార్యం పంచభూతాలనే కారణమైతే ; పంచ భూతాలనే కార్యం పరమాత్మ అనే కారణమే. కనుక సర్వ ప్రపంచానికి కారణమైనది పరమాత్మే. పరమాత్మ అవ్యక్త కారణమైతే ప్రపంచం వ్యక్తమైన కార్యం అన్నమాట. అంటే ప్రపంచము పరమాత్మే. ఇలా తెలుసుకొని ఈ దృశ్యమానమయ్యే ప్రపంచాన్ని పరమాత్మగా ఎవరు చూడగలరో వారే జ్ఞాని. పరమాత్మ చైతన్యమే భావాలుగా, జగత్తుగా స్ఫురిస్తున్నది, ఆ పరమాత్మ తానేనని, తనకన్నా వేరైనదీ, రెండవదీ ఏదీలేదని నిశ్చయంగా తెలుసుకో గలిగిన వాడే జ్ఞాని. ఇట్టి జ్ఞానాన్ని సంపాదించడం కోసం జీవితాన్ని అంకితం చేసి శ్రద్ధతో సాధన చేసేవాడు ఉపాసకుడు. సాధకుడు ఉపాసన చేస్తూ చేస్తూనే తనలో ఉన్న సత్యాన్ని తెలుసుకుంటాడు. తాను ఉపాసించే దైవమూ, తనలోని ఆత్మా, తానూ ఒక్కటేనని గ్రహించి అలా ఒక్కటిగా ఉండిపోతాడు.

ఈ ప్రపంచాన్ని పరమాత్మ యొక్క వ్యక్త రూపాలైన అష్టమూర్తులుగా ఈ శ్లోకంలో వర్ణిస్తున్నారు. నిజంగా ఈ ప్రపంచం ఈ 8 మూర్తులతో కూడియున్నది. 8 తత్వాల సమ్మేళనం ఈ ప్రపంచం. అవి భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం అనే పంచభూతాలు, సూర్యుడు, చంద్రుడు, జీవుడు మొత్తం 8. వ్యక్తి యొక్క శరీరము పంచభూతాలతో నిర్మింపబడి ఉంటుంది. అలాగే ఈ బ్రహ్మాండం కూడా పంచభూతాలతోనే నిర్మితమైనది. పిండాండం బ్రహ్మాండం రెండూ ఒక్కటే. అది వ్యష్టి, ఇది సమిష్టి. సమిష్టి యొక్క సూక్ష్మ రూపమే వ్యష్టి. వ్యష్టి యొక్క స్థూల రూపమే సమిష్టి. రెండింటికీ ఏ తేడా లేదు. ఇలా ఈ 8 మూర్తులతో కూడిన ఈ జగత్తును పరమాత్మగా భావించి ఆరాధిస్తే అదే ఉపాసన.

ప్రపంచంలో సూర్య చంద్రులున్నట్లే, మనిషిలో రెండు మనస్తత్వాలున్నాయి. అవే సూర్య చంద్రులు.

వీరంతా పరమాత్మ వ్యక్త రూపాలుగా కీర్తించబడేవారు. ఇలా వీరిని ఆరాధిస్తూ, పూజిస్తూ, ధ్యానిస్తూ, మనోబుద్ధులను పరిశుద్ధము, ఏకాగ్రము చేసుకొని ఈ నానాత్వమైన ప్రపంచాన్ని గుర్తిస్తూనే దీనికి ఆధారమైన ఏకత్వాన్ని దర్శించేవారు.

మందాధికారులైనవారు పరమాత్మయొక్క వ్యక్తరూపాలైన అష్టమూర్తులను ఉపాసించి క్రమముక్తిని పొంద గలుగుతారు. ఇక ఉత్తమాధికారులైనవారు, ఆధ్యాత్మిక రంగంలో ఉన్నవారు, గురు ముఖత శాస్త్రాన్ని విని, స్వంతంగా మననం చేసుకొని; గురువు చూపిన మార్గంలో సాధనలు చేసి, వారు మనోబుద్ధులను శుద్ధం కావించుకొని సద్యోముక్తిని - జీవన్ముక్తిని పొందగలుగుతారు.

అయితే ఇంతవరకూ విన్న సాధకుడు ఈ జీవ జగత్తులకు ఆధారం, అధిష్ఠానం సర్వత్రా ఉన్న పరమాత్మేనని, ఆ పరమాత్మే తనలో ఆత్మ చైతన్యంగా ఉన్నదని, అదే తన స్వరూపమని తెలుసుకున్నప్పటికీ మాయ కారణంగా - ప్రాపంచిక వ్యామోహాల కారణంగా పరిమిత మనస్కుడై ఉండటంవల్ల ఆ అనుభూతిని పొందలేక పోతున్నాడు. అట్టి వారికిఉపాయంగా ఈశ్వరోపాసనను చెబుతున్నారు ఆచార్య శంకరులు.

కార్యం ఎప్పుడూ కారణం కంటే వేరు కాదు. కుండ మట్టి కన్నా వేరు కానట్లు, నగ బంగారం కన్నా వేరు కానట్లు, ప్రపంచము పరమాత్మ కన్నా వేరుకాదు. ఎందుకంటే ప్రపంచము పంచ భూతాలతో తయారైనదే. ఆ పంచ భూతాలు పరమాత్మనుండి వచ్చినవే. "తతః ఆకాశః సంభూతః ఆకాశాద్వాయుః వాయోరగ్నిః ... అంటూ తైత్తిరియోపనిషత్తు చెప్పుచున్నది. పరమాత్మే ఆకాశంగా వ్యక్త మయ్యాడని- ఆ ఆకాశం నుండి వాయువు, వాయువు నుండి అగ్ని వచ్చాయని, ఆ పంచ భూతాలతో ఈ ప్రపంచము



# శ్రీ దక్షిణామూర్తి స్తోత్రము

శ్లో ॥ విశ్వం దర్పణ దృశ్యమాన నగరీ । తుల్యం నిజాంతర్గతం
పశ్యన్నాత్మని మాయయా బహిరివో । ద్భూతం యధా నిద్రయా ।
య: సాక్షాత్ కురుతే ప్రబోధ సమయే । స్వాత్మాన మేవాద్వయం
తస్మై శ్రీ గురు మూర్తయే నమఇదం । శ్రీ దక్షిణా మూర్తయే ॥ 1

భావం : ఎవరు ఈ సమస్త జగత్తును అద్దంలో కనిపించే నగరం లాగా, స్వప్నంలో కనిపించే దృశ్యంలాగా, ఆత్మ చైతన్యమైన తనలోనే ఉన్నా, తనకన్నా వేరుగా బయట ఉన్నట్లు భ్రమపడుతూ, ఆత్మానుభూతిని పొందినప్పుడు అంతా ఒకటే అయిన తన స్వరూపంగా (ఆత్మగా) సాక్షాత్కరించుకుంటారో అట్టి గురుమూర్తి అయిన దక్షిణామూర్తికి ఇదిగో నమస్కారము.

వ్యాఖ్య : మొదటి 3 శ్లోకాలు ఈ జగత్తును గురించి, తరువాత 3 శ్లోకాలు చూచేవాడిని గురించి, ఆ పై 3 శ్లోకాలు చూపించే ప్రకాశం గురించి, చివరి శ్లోకం అంతా తన్మయమే - పరమాత్మే అని తెలియజేస్తాయి.

విశ్వం దర్పణ దృశ్యమాన నగరీ తుల్యం, నిజాంతర్గతం : ఈ జగత్తు లేదా విశ్వము సత్యమా? అసత్యమా? సత్యముకాదు, అసత్యమూ కాదు. మరి ? మిథ్య. ఎల్లప్పుడూ కనిపించేది కాదు, అసలు ఎప్పుడూ కనిపించనిదీ కాదు, మనం చూస్తున్నప్పుడు మాత్రము కనిపించేది. కనుక మిథ్య. అంతే కాదు, అది నిజాంతర్గతం. అంటే మనలోనే ఉన్నది. అంటే ఆత్మలోనే కల్పించబడినది. మన మనస్సు పనిచేస్తున్నంత కాలం ప్రపంచం ఉనికిని కలిగి ఉంటుంది. మన మనస్సు పనిచేయకుండా ఉంటే - నిశ్చలమైతే- నిస్సంకల్పం అయితే ప్రపంచానికి ఉనికి లేదు. మనస్సు పనిచేస్తున్న జాగ్రదావస్థలోనూ - స్వప్నావస్థలోనూ జాగ్రత్ ప్రపంచము, స్వప్న ప్రపంచము ఉనికిని కలిగి

ఉన్నాయి. మనస్సు ఆగిపోయిన సుషుప్తిలో ఏ ప్రపంచమూ లేదు. అంటే మనస్సుంటే ప్రపంచం ఉంది. మనస్సు లేకపోతే ప్రపంచమే లేదు. అందువలన ప్రపంచము మనస్సులోనే ఉనికి కలిగి ఉంది. మన ప్రతిబింబము అద్దంలో కనిపించినట్లుగా - నగరం అద్దంలో కనిపించినట్లుగా ఈ ప్రపంచాన్ని పోల్చారు. ఎందుకు ? అద్దంలో కనిపించిన నగరమంతా యదార్ధముగానే అనిపిస్తుంది. కాని సత్యము కాదు. అద్దంలో కనిపించే మన ప్రతిబింబం అచ్చంగా మనలాగే ఉన్నా అది సత్యం కాదు. నిశితంగా పరిశీలించి చూస్తే అందులో తేడా స్పష్టంగా కనిపిస్తుంది. మనకు వ్యతిరేకంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఈ ప్రపంచము మనస్సు అనే అద్దంలో కనిపించే పరమాత్మ ప్రతిబింబమే. మనస్సనే అద్దం ఉన్నంత వరకే ప్రపంచము. అద్దం ముందు కూర్చొని కుడిచేతితో రాస్తుంటే ఎడమచేతితో రాస్తున్నట్లుంటుంది. బయట కుడివైపున ఉన్న వస్తువులు ఎడమవైపున ఉన్నట్లుగా అనిపిస్తుంది. అంటే బింబానికి ప్రతిబింబానికి వైరుధ్యం జాగ్రత్తగా పరిశీలిస్తే కొట్టొచ్చినట్లు కనబడుతుందన్నమాట. దీనిని బట్టి బింబం సత్యమేగాని ప్రతిబింబం సత్యంకాదు. అద్దంలో చూస్తున్నంతసేపు అది కనిపిస్తుంది. అలాగే ఈ ప్రపంచం కూడా పరమాత్మ యొక్క ప్రతిబింబమే. మనసు ద్వారా చూస్తున్నప్పుడే ఇది ఉనికి కలిగి ఉంటుంది కనుక సత్యం కాదు. అంతేకాదు బింబంలోని కుడి ప్రతిబింబములో ఎడమగా కనిపిస్తున్నట్లుగానే పరమాత్మ యొక్క సత్‌చిత్ ఆనంద లక్షణాలు ప్రపంచంగా గుర్తించినపుడు అసత్-జడ-దు:ఖ పూరితాలుగా కనిపిస్తాయి. కనుక జగత్తు ప్రతిబింబము లాగా సత్యము కాదు.

<u>యధా నిద్రయా ఆత్మనిపశ్యన్ మాయయా బహి: ఇవ ఉద్భూతం :</u> కలలో లాగా ఈ ప్రపంచాన్ని తనలోనే చూస్తున్నా మాయచేత బయట చూస్తున్నట్లుగా



ఇత్యా భాతి చరాచరాత్మక మిదం। యస్యైవ మూర్త్యష్టకం।
నాన్యత్ కించన విద్యతే విమృశతాం। యస్మాత్ పరస్మాత్ విభో
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం। శ్రీ దక్షిణా మూర్తయే॥ 9

భావం: భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశం, సూర్యుడు, చంద్రుడు, జీవుడు అనేవి ఎవరి యొక్క అష్టమూర్తులో; ఎవరు ఈ చరాచరాత్మకమైన జగత్తుగా భాసిస్తూ ఉన్నారో, ఎవరిని ఆరాధించి సర్వ వ్యాపకమైన ఆత్మచైతన్యం కన్నా వేరుగా రెండవదేదీ లేదని జ్ఞానులు తెలుసు కుంటున్నారో, అట్టి పరమ గురువు శ్రీ దక్షిణామూర్తికి ఇవే నా నమస్కారములు.

వ్యాఖ్య : క్రిందటి శ్లోకంతో ఆపి ఉంటే ఇది దక్షిణామూర్తి అష్టకం అయి ఉండేది. వేదాంతం అంతా చెప్పి ఆత్మ సాక్షాత్కారానికి తగిన సాధనలు చెప్పకపోతే ఆ గ్రంధం అసంపూర్ణమే. అందుకే దీనిలో ఒక సాధనను చెబుతున్నారు.

తత్వ రహస్యాలను శోధించాలన్నా; ఆత్మను సాక్షాత్కరింప చేసుకోవాలన్నా; మనో నిశ్చలత్వం, ఏకాగ్రత, శుద్ధమైన అంతరంగం ఉండాలి. అప్పడే మనస్సు ధ్యానానుకూలం అవుతుంది. అందుకే అంతరంగ శుద్ధిలేని సామాన్యులకు, జ్ఞానాన్ని పొంది కూడా అనుభవానికి తెచ్చుకోలేని సాధకులకు అనువుగా వారి మనసుకు అర్హతను కలిగించటానికి ఇక్కడ ఒక ఉపాసనను తెలియజేస్తున్నారు. ఉపాసన అంటే భగవంతునికి దగ్గరగా ఉండటం. ఎలా? పరమాత్మ యొక్క ఏదో ఒక వ్యక్తరూపాన్ని భక్తి శ్రద్ధలతో ఆరాధించి, పూజించి, ధ్యానించి ఏకాగ్రతను పెంచుకోవాలి. మనస్సుకు పరవశత్వం కలగాలి. మన పురాణాలలో అనేక వ్యక్త రూపాలున్నాయి. రాముడు, కృష్ణుడు, శివుడు, గణపతి, విష్ణువు, ఇలా ఎన్నో వ్యక్తరూపాలు చెప్పబడ్డాయి, పురాణాలు రాకముందు -అంటే వేదవ్యాసునికి ముందు ప్రకృతి శక్తులే దేవతలుగా కీర్తించబడేవారు. సూర్యుడు, చంద్రుడు, ఇంద్రుడు, అగ్ని, వాయువు.....

తండ్రి - కొడుకు మొ॥లైన తేడా లేవీ ఉండవు. ఏకమైన సచ్చిదానంద స్వరూపమే మిగిలి ఉంటుంది. స్వప్న ప్రపంచం జాగ్రదావస్థ లోని మనస్సులో లీనం కావటం మనందరికీ తెలుసు, అలాగే ఈ జాగ్రత్ ప్రపంచము కూడా ఆత్మలో లీనమైపోతుంది.

ఈ సృష్టి - జీవుళ్ళు అంతా మాయే అయితే జ్ఞానాన్ని అందించే వేదాల సంగతి ఏమిటి? వేదాలు కూడా మాయలో భాగమే. అయినప్పటికీ అవి చెప్పే విషయం మాత్రం నిత్యసత్యం గురించే. వేదాలు సత్యాన్ని సూచిస్తున్నాయి. మార్గాన్ని చూపుతున్నాయి. కాని అవే సత్యం అని వేదాంత విజ్ఞానం అనటం లేదు. నిశ్శబ్దాన్ని వర్ణించే పదాలు నిశ్శబ్దానికి వ్యతిరేకమైన పదాలే అయినా అవి మన బుద్ధికి నిశ్శబ్దం అంటే ఏమిటో తెలియజేస్తున్నాయి. అలాగే వేదాలు సత్యం (ఆత్మ) కాకపోయినా సత్యాన్ని మన బుద్ధికి అందించి మనకు మార్గం చూపేవి. నీవు ఆత్మే అయితే - ఆత్మ బ్రహ్మమే అయితే, ఉన్నదంతా నీవే అయితే - ఇక సాధించాల్సింది ఏముంది? ముక్తి ఎవరికి? కనుక శాస్త్రం వృధా, గురువు వృధా, సాధనలు వృధా - కదా! ఇక ఎలా ఉంటే ఏం? ఏం చేస్తే ఏం? అని కొందరు హేళనగా అంటారు. అది నిజమే. నీవు ఆత్మనని సర్వదా గ్రహించి - ఆత్మగా, బ్రహ్మముగా ఉంటే - అంతే. అలా ఉండేంత వరకు అన్నీ అవసరం.

అజ్ఞానంతో నిండిన మనస్సుతో తాదాత్మ్యం చెందిన ఆత్మ అధమాత్మ. విజ్ఞానంతో నిండిన మనస్సుతో తాదాత్మ్యం చెందిన ఆత్మ ఉత్తమాత్మ. ఉత్తమాత్మే సత్యాన్ని తెలుసుకో గలదు. ఒకే చెట్టు మీద 2 పక్షులు ఒకటి పండుని తింటున్నది, రెండవది కేవలం చూస్తున్నది అనే ముండకోపనిషత్తు ఉపమానం పై రెండు రకాల ఆత్మలను తెలియచేయడానికే. కనుక బుద్ధిని శుద్ధి చేసి కేవలంగా ఉంటే ఆత్మానుభూతే.

శ్లో॥ భూరంభాస్యనలో నిలోంబర మహః। నాధో హిమాంశుః పుమాన్



ఉంటుంది. మనం నిలబడ్డ చోటనే ఉన్నప్పటికీ దూరంగా ఉన్న అద్దంలో చూచినప్పుడు మనం ఎక్కడో దూరంగా ఉన్నట్లు అనిపిస్తుంది. అలాగే ప్రపంచము మనలోనే ఉన్నప్పటికీ అది మనకన్నా బయట దూరంగా ఉన్నట్లు అనిపిస్తుంది. ఈ విషయాన్ని అర్థం చేసుకోవడానికి కలను చక్కని ఉదాహరణగా చెబుతున్నారు ఆచార్య శంకరులు.

కలలోని మనుషులు, వస్తువులు, ప్రదేశాలు - అన్నీ నిజంగా మన మనస్సులోనే అనుభవింపబడుతున్నాయి అన్న విషయము మన అందరికీ తెలిసినదే. అయినా కల గనేటప్పుడు మనుష్యులు, వస్తువులు, ప్రదేశాలు అన్ని మనకన్నా బయట ఎంతో యదార్థంగా స్పష్టంగా ఉన్నట్లు మనందరి అనుభవం. అయితే మెలుకువ వచ్చిన తరువాత మనకు తెలిసిపోతుంది - ఉన్నదొక్కటే మనస్సని ఆ మనస్సే తనలో అన్నీ కల్పించుకున్నదని, స్వప్న ప్రపంచము నిజంగా మనస్సు కంటే బయట లేదని, మనస్సులోనే ఉన్నదనీ అర్థమై పోతుంది. ఇదే విధంగా వివిధ రూపాలతో, ప్రత్యేకతలతో కూడిన సమస్త విశ్వము మనస్సులోనే ఉనికి కలిగి, గుర్తింపబడి, అనుభవింప బడుతున్నప్పటికీ ఎంతో నిజంగా బాహ్యంగా ఉన్నట్లుగా గుర్తింపబడి అనుభవింపబడుతున్నది.

ఈ ప్రపంచం అంతా మనస్సులో కల్పింపబడి యున్నదే అనటానికి కైవల్యోప నిషత్తులోని మంత్రం గొప్ప ఋజువు.

మం॥ మయ్యేవ సకలం జాతం మయిసర్వం ప్రతిష్టితం।
మయి సర్వం లయం యాతి తత్ బ్రహ్మోద్వయమస్మ్యహం ॥ 19

- నాలోనే అన్నీ పుడుతున్నాయి. నాలోనే అన్నీ స్థితిని కలిగి ఉంటున్నాయి. నాలోనే అన్నీ లయం అయిపోతున్నాయి. అద్వయమైన ఆ బ్రహ్మమును నేనే.-

కనుక గుర్తింపబడుతున్న ఈ నానాత్వ ప్రపంచమంతా మన: కల్పిత

భ్రమ మాత్రమే. యదార్థం కాదు. ఈ ప్రపంచాన్ని యదార్థమని ఎప్పుడు తలుస్తున్నాం? ఈ ప్రపంచ భ్రమలో ఉన్నంతకాలమే స్వప్నాన్ని యదార్థమని, అది మన బయట ఉన్నదని ఎప్పుడు తలుస్తున్నాము? స్వప్నావస్థలో ఉన్నంత వరకు. జాగ్రదావస్థలో మేలుకుంటేనో, స్వప్న ప్రపంచం గాని- అందులోని అనుభవాలు గాని, స్వాప్నికుడు గాని యదార్థము కాదని, అది అంతా ఎక్కడో బయట జరుగలేదని, అది మన మనస్సు లోనే కల్పించబడినదని తెలుసుకుంటున్నాం. అలాగే జాగ్రదావస్థలో ఉన్నంతవరకూ ఈ ప్రపంచం యదార్థమని - అది మనకు బయట ఉన్నదని తలుస్తాము. కాని జాగ్రదావస్థ నుండి జ్ఞానావస్థ లోకి మేలుకుంటే - ఈ ప్రపంచము గాని, ఇందులోని అనుభవాలుగాని, వీటిని పొందిన వాడుగాని యదార్థము కాదని, అవన్నీ మనస్సు కల్పించిన మాయాజాలమని తెలుస్తుంది. అయితే కలలో నుంచి మనం ఏ ప్రయత్నము లేకుండానే మేలుకుంటాం. కాని ప్రపంచంలో నుండి అంత తేలికగా అప్రయత్నంగా మేలుకోలేము. ఎంతో ప్రయత్నం కావాలి, సాధన చేయాలి. భగవంతుని అనుగ్రహం కావాలి. భగవంతుని గురించి తెలుసుకోవాలి. మనోబుద్ధులను శుద్ధి చేసుకోవాలి. జ్ఞానం కావాలి. ఆత్మజ్ఞానం కలగాలి. నేను ఆత్మననే అనుభూతి కలగాలి. అప్పుడే జాగ్రదావస్థ నుండి మెలకువ. అదే ప్రబోధ సమయం అంటే. అట్టి ప్రబోధ సమయంలో తాను ఆత్మనని గ్రహిస్తాడు. అలా గ్రహించగలిగిన శ్రీ దక్షిణామూర్తికి నా నమో వాకములు అంటూ గురువును పరమాత్మగా భావించి స్తోత్రం చేస్తున్నారు శంకరులు ఈ శ్లోకంలో.

య: సాక్షాత్ కురుతే : ఈ ప్రపంచమంతా అనుభవాలు, ఉద్రేకాలు, ఆలోచనల రూపంలో ఉన్నది. అనుభవాలను పొందేది దేహం, ఉద్రేకాలు చెందేది మనస్సు, అలోచనలు చేసేది బుద్ధి. ఎంత కాలమైతే ఈ దేహమనో బుద్ధులతో



విచారణ ద్వారా, శాస్త్ర వాక్కుల ద్వారా, అనుభవం ద్వారా నమ్మాలి, విశ్వసించాలి. కలలో నుండి బయట పడాలంటే మెలకువ రావాలి. కలలోని సింహం వెంటబడి తరుము తుంటే స్వప్న పురుషుడైన నీవు జాగ్రత్ లోకి మేలుకుంటావు. అలాగే జాగ్రత్ లోని గురువు చేసే బోధతో, నీ మనో బుద్ధులను సాధన ద్వారా శుద్ధి చేసుకోవడంతో పరిమితమైన అహంకారం నుండి - ఈ అజ్ఞానావస్థ నుండి అనంతమైన ఆత్మచైతన్యం లోకి - జ్ఞాన స్థితిలోకి మేలుకుంటావు. చివరికి భావాతీతమైన ఆత్మస్థితిలో నిలవగలుగుతావు.

వేదాంతంలో మాయగా చెప్పబడే అనిర్వచనీయమైన మహాశక్తి వల్ల ఏకమైన - స్వయం ప్రకాశమైన పరమాత్మలో అనేక రూపాలతో కూడిన ఈ విశాల విశ్వం అంతా ఉన్నట్లుగా మనస్సులో స్ఫురిస్తుంటుంది. ఇలా స్ఫురించిన నానాత్వాన్ని నిజమని భావించడంతో ప్రపంచంలో అనేక అనుభవాలు కలుగుతున్నాయి. ఏకమైన పరమాత్మలో అధ్యాస కారణంగా ఈ అనంత నామరూపాలు నాట్యం చేస్తున్నాయి. ఏకమైన సూర్య కాంతిని గాజు పట్టకం గుండా పంపినపుడు సప్తవర్ణాలు కనిపించినట్లు ఏకమైన పరమాత్మ బుద్ధిలో ప్రతిఫలించినపుడు ఈ నానాత్వం ఏర్పడుతున్నది. అయితే ఈ నానాత్వమంతా ఏకమైన పరమాత్మలో ఊహించబడ్డదే. పరమాత్మకు ఇక్కడ ఏ ఉద్దేశాలు ఆపాదించటానికి వీలులేదు. కేవలం ఒక క్రీడ లాంటిది. బ్రహ్మ సూత్రాలలో "లోకవత్తు లీలా కైవల్యం (2-1-33). పరమాత్మ యొక్క లీలా నర్తనలే ఈ లోకం అని చెప్పటం జరిగినది. కనుక కనిపించే నానాత్వమంతా కేవలం భ్రమ. ఉన్నట్లు కనిపిస్తుంది. అంతే. స్వయం జ్యోతి అయిన శుద్ధ చైతన్యంలో మనస్సు ఈ భ్రమలన్నిటినీ సృష్టిస్తుంది. తండ్రికి కుమారునిగా, కుమారునికి తండ్రిగా, తల్లిగా, చెల్లిగా, బంధువుగా, స్నేహితుడిగా ఈ పరమ సత్యమే నటిస్తుంది. ఎప్పుడు ఈ పరమసత్యం తెలియబడుతుందో - అప్పడు గురువు - శిష్యుడు, యజమాని- సేవకుడు,

వ్యక్తులు ఒకరితో మరొకరు ఏదోఒక సంబంధంతో ఉంటారు. హక్కుదారు- హక్కు భుక్త సంబంధం, ఇల్లు - ఆ ఇంటి హక్కు దారు, భూమి - భూమి యజమాని, సంపదలు దాని హక్కుదారు, ఇలాగా ..... అలాగే వ్యక్తుల మధ్య సంబంధం - గౌరవంతో శిష్యుడు - గురువు సంబంధం, ప్రేమతో తండ్రి- కుమారుల సంబంధం,అక్కా -చెల్లెళ్ళ సంబంధం, భార్యాభర్తల సంబంధం, ఇరుగు పొరుగు సంబంధం, శత్రుత్వంతో సంబంధం. ఈ సంబంధాలన్నీ వ్యక్తి తనలో ఊహించుకునేవే. నిజానికి ఆత్మ తప్ప మరేమీలేదు. ఈ నానాత్వం, ఇందులోని సంబంధాలు - అన్నీ మాయ కారణంగా వచ్చిన భ్రమలే. ఈ భ్రమలూ, భ్రాంతులూ మెలకువలోనూ ఉంటున్నాయి. కలలోనూ ఉంటున్నాయి. భ్రాంతులు తొలగితే మిగిలి ఉండేది ఏకమైన పరమాత్మయే - శ్రీదక్షిణామూర్తియే. అందుకే "భ్రాంతులుడిగిన బ్రహ్మంబు బట్టబయలు" అన్నారు వేదాంతులు.

స్వప్న పురుషుడు స్వప్నావస్థను వదలి మేలుకునేంత వరకూ స్వప్నం కొనసాగుతూనే ఉంటుంది. అలాగే సాధకుడు గురూపదేశం ద్వారా శాస్త్రాధ్యయనంతో తనలోని అజ్ఞానాన్ని అంతం చేసుకునేంత వరకు ఈ జగత్తు కనిపిస్తూనే ఉంటుంది. అవిద్య తొలగితేనే విద్య ప్రకాశిస్తుంది. విద్యా ప్రకాశంలోనే ఇంతవరకూ చూడబడిన నానాత్వ ప్రపంచమంతా నిజం కాదని, నిజంగా ఇక్కడ ఎప్పుడూ ఆ పరమాత్మే గోచరిస్తున్నాడనీ తెలుసుకుంటారు.

ఇక్కడే మనం ఒక విషయాన్ని స్పష్టంగా గుర్తించాలి, శాస్త్రము, గురువు, ఉపదేశము, అధ్యయనము - అన్నీకూడా మాయలోని భాగాలేనని, కనుక అవన్నీ భ్రమేనని స్పష్టంగా గుర్తుంచుకోవాలి. కలలో కనిపించిన వ్యక్తులు, వస్తువులు, జరిగిన సంఘటనలు, వాటిని చూస్తున్న, అనుభవిస్తున్న నీవు, అన్నీ కలలోని భాగమేనని - అంతా భ్రమేనని మేలుకున్న తరువాత తెలుసుకుంటావు. ఇప్పుడు జాగ్రత్ లోని అన్నీ భ్రమే అని ఎలా నమ్ముతాం?



తాదాత్మ్యం చెంది అవే మనంగా ఉంటామో అంతకాలం ఈ ప్రపంచము మన అనుభవంలో ఉంటూనే ఉంటుంది. అయితే ఎప్పుడు మనం ఈ దేహ మనో బుద్ధుల తాదాత్మ్యం విడిచిపెడతామో అప్పుడు ఈ అనుభవాలు, ఉద్రేకాలు, ఆలోచనల రూపంలో గుర్తింపబడుతున్న ఈ నానాత్వ ప్రపంచమంతా అంతర్ధానమై పోతుంది. కర్తనూ భోక్తనూ అనుకునే అహంకారము అంతమై పోవడంతో దానిచే చూడబడే ఈ ప్రపంచము అదృశ్యమై పోతుంది. స్వప్నంలో ఎన్ని అనుభవాలు ఎంత నిజంగా ఉన్నా ఆ స్వాప్నికుడు కూడా తన తాదాత్మ్యం నుండి విడిపోయి జాగ్రదావస్థ లోనికి రాగానే స్వప్న ప్రపంచమంతా ఎలా అదృశ్యమై పోతుందో అలాగే జాగ్రదావస్థలో కూడా కర్తృత్వ భోక్తృత్వ రూప అహంకారము నశించగానే ఈ సమస్త జగత్తు అంతమైపోతుంది. అప్పుడు శుద్ధ చైతన్య స్వరూపంగా, సత్, చిత్, ఆనందమయమయిన ఆత్మగా సాధకుడు తనను తాను గుర్తిస్తాడు. ఇప్పుడతను ఆత్మయే, పరమాత్మయే. ఇదే సాక్షాత్కారము. ఈ అనంత సత్యమే గురువు (దక్షిణామూర్తి). తాను సచ్చిదానంద స్వరూపుడిగా ఉన్నా జిజ్ఞాసువులకు సత్యాన్ని అందించాలని ప్రయత్నం చేస్తాడు. అలా సత్యాన్ని అందించేవాడే నిజమైన గురువు. అయితే కేవలం గురువు సత్యాన్ని అందించినంత మాత్రానే శిష్యునికి సాక్షాత్కారం కలుగదు. శిష్యునిలో తీవ్ర ముముక్షుత్వము, సంసిద్ధతా, సునిశిత మేధాశక్తి, సద్గురు కృప కూడా ఉండాలి. అప్పుడే అగాధమైన తత్వార్థపు లోతులు, మహా వాక్యాల లక్ష్యార్థాలు బుద్ధికి అంది క్రమంగా బుద్ధికి అతీతమైన స్వస్థితిలో నిలువ గలుగుతాం. అందుకే సృష్టిని ఈశ్వర స్వరూపంగా, సృష్టి రహస్యాన్ని బోధించే గురుబోధను ఈశ్వరవాణిగా భావించే ధీశాలికి మాత్రమే ఆత్మానుభవం సాధ్యమని ఉపనిషత్తులు చెబుతున్నాయి. 'ఆచార్యవాన్ పురుషోవేద' అని ఛాందోగ్యోపనిషత్ చెప్పేదీ ఇదే. సద్గురువు

లభించినవానికే సత్యానుభూతి సిద్ధిస్తుంది. హృదయపూర్వకంగా, జీవితానికి ఏకైక లక్ష్యంగా, ఎవరు ఆత్మానుభూతిని కోరుకుంటారో అట్టివారికే సాక్షాత్కారం అని ముండకోపనిషత్ చెబుతుంది. ఈ 10 శ్లోకాలలోనూ గురువును ఆరాధించడం స్పష్టంగా కనిపిస్తుంది. ఋషులకు ఆత్మవిద్యను బోధించడానికే కైలాసశిఖరాగ్రంలో దక్షిణాభిముఖుడై పరమశివుడు ఆశీనుడయ్యాడు గురువురూపంలో.

ఇప్పటికీ హిమాలయాల్లో నివశించే మహాత్ములంతా బ్రహ్మ ముహూర్తములో దక్షిణాభిముఖులై ధ్యానిస్తూ ఉండడం ఆచారం. అందుకే ఆ సమయంలో దేశంలోని సాధకులు హిమాలయాల వైపు అంటే ఉత్తరాభిముఖులై ధ్యానిస్తూ ఉంటారు. వారికి గురువనుగ్రహము లభిస్తుంది.

'గురు: సాక్షాత్ శివ ఏవ న సంశయదా:'

గురువు సాక్షాత్తు శివుడే. ఇందులో సందేహము లేదు. అట్టినా గురువునకు నమస్కరిస్తున్నాను అని సాధకులు గురు ఉపాసన చేయాలి.

సురేశ్వరాచార్యులు తమ వార్తికమైన 'మానసోల్లాసం'లో దైవానికి గురువుకు భేదము లేదని ఒక ప్రఖ్యాత శ్లోకంలో తెలియచేశారు.

శ్లో॥ ఈశ్వరో గురురాత్మేతి మూర్తి భేద విభాగినే।
వ్యోనవద్ వ్యాప్త రూపాయ దక్షిణామూర్తయేనమః॥ (1-30)

- నిర్గుణ పరమాత్మకు వ్యక్తరూపమైన సగుణ బ్రహ్మమే గురువు. ఆకాశంవలె సర్వత్రా వ్యాపించి ఉండే శ్రీదక్షిణామూర్తికి నా నమస్సులు. ఇక ఈ శ్లోకంలో సత్యాన్ని మరుగు చేసే మాయ అంటే ఏమిటో తెలుసుకోవాలి.

మనం చూసేదంతా నిజంకాదు. సూర్యుడు తిరగడాన్ని మనం చూస్తున్నాం. నిజం కాదు. 2) భూమి స్థిరంగా ఉండటం చూస్తాం. కాని నిజంకాదు. 3) చీకటిలో పామును చూస్తాం. కాని నిజంకాదు. 4) ఎడారిలో



రచిస్తున్నారు.

(పరమాత్మ దృష్ట్యా చూస్తే ఉన్నదంతా ఒకే చైతన్యం. అలాంటపుడు ఇందులో నుండి సృష్టి కర్త రావటం -సృష్టి చేయడం నిజంకాదు. ఇదే నిజమైతే ముక్తి కోసం శిష్యుడు గురువు వద్ద శాస్త్రాలు నేర్చుకోవటం వ్యర్థమే కదా! ఇదంతా మాయా ప్రభావమే అయినా అసలు మాయ అంటే ఏమిటి? మాయ స్వభావం ఏమిటి? మాయ చేసే పని ఏమిటి? తెలివైన ఏ సాధకుడికైనా ఈ సందేహాలు వస్తుంటాయి. ఈ సందేహాలను తీర్చుకోవటం కోసమే గత 7 శ్లోకాల్లో చెప్పిన సారాన్ని మళ్ళీ ఇక్కడ అందించ బోతున్నారు ఆచార్య శంకరులు.)

కారణ రూపుడైన పరమాత్మ కార్య రూపమైన మనశ్శరీరాలుగా వ్యక్తమై వాటిలో ప్రవేశించి, వాటితో తాదాత్మ్యం చెంది, ఆ కారణంగా తన నిజ రూపాన్ని మరిచిపోతున్నాడు. ఇలా తనను తాను మరవటం వల్లనే తన గూర్చి, చూడబడే జగత్తును గూర్చి అనేక భ్రమలకు లోనౌతూ సుఖ దుఃఖాలతో కూడిన ఈ సంసార సాగరంలో పడి ఈత రాని వాడిలాగా చిక్కుకు పోతున్నాడు. ఇలా పరమాత్మ జీవుడిగా తనను తాను భావించుకుంటూ ఈ నానాత్వ ప్రపంచాన్ని గుర్తించి అనుభవిస్తున్నాడు. "ఆత్మనాభేదతః" తనలోనే అన్ని భేదాలనూ, మార్పులను ప్రతి క్షణం గుర్తిస్తున్నాడు.

ఈ ప్రపంచము, ఇందులోని వ్యక్తులు, వస్తువులు, విషయాలూ, అన్నీ ఒక దానితో ఒకటి ఏదో ఒక సంబంధంతో పెనవేసుకు పోయి ఉన్నాయి. ప్రతి దానికీ ఒక కారణము, కార్యము ఉంటాయి. కుర్చీ కార్యము , కొయ్య కారణము; గుంటూరు వెళ్ళటం కార్యము, అలా వెళ్ళాలని బుద్ధి నిశ్చయించుకోవటం కారణము. వేదాంతం వినటం కార్యము, ముక్తిని పొందాలనే తీవ్ర కాంక్ష కారణం. ఇలా ప్రపంచపు నానాత్వమంతా కార్య కారణాలతో కనిపిస్తుంది.

"ఏకమేవాऽద్వయంబ్రహ్మ నేహ నానాస్తికించన" ఉన్నది ఒకే ఒక్క బ్రహ్మము. రెండవదేదీ లేదు, కొంచెం కూడా ఇక్కడ ఇతరమైనది లేదు. అని బృహదారణ్యకోపనిషత్తు బ్రహ్మతత్వాన్ని స్పష్టంగా చెబుతున్నది. "బ్రహ్మనో అన్యధా కించన". బ్రహ్మం తప్ప వేరేది లేనే లేదు. జగత్తు, జీవుడు, ఈశ్వరుడు అన్నీ బ్రహ్మమే. బ్రహ్మముకన్న అన్యంగా వేరుగా ఏదీ లేదని ఉపనిషత్తులు ఘోషిస్తున్నవి.

అలా ఐతే ఏ గురువైనా శిష్యునికి ఈ సత్యాన్ని ఎలా బోధిస్తాడు? అసలు గురువు ఎవరు? శిష్యుడెవరు? బంధమేమిటి? ముక్తి ఏమిటి? అసలు పరమాత్మకన్నా వేరే జగత్తు లేకపోతే - ఎవరూ పుట్టకనేపోతే - పుట్టని వారికి బంధం ఏమిటి? ఇవన్నీ సందేహాలే.

బ్రహ్మంకన్నా వేరుగా ఏమీ లేకపోయినా మాయా ప్రభావానికి లోనైనప్పుడు, జీవుడుగా అనేక రూపాలతో కూడిన ఈ విశాల విశ్వాన్ని గుర్తిస్తాడు. ఎంతో వైవిధ్యం గల మానవులను, వ్యక్తులను మనం మన స్వప్నంలో ఎలా గుర్తిస్తున్నామో, అలాగే జీవుడు కూడా ఈ జగత్తును అంతటిని గుర్తిస్తున్నాడు. ప్రపంచంలోని సర్వ వ్యవహారాలు అజ్ఞానంతో కూడిన మనస్సులో జరిగినట్లు గుర్తింపబడతాయి. మనస్సులోనే జరుగుతున్నా స్వప్నంలో లాగా బయట జరుగుతున్నట్లు భ్రమ పడతాడు. ఈ మొత్తం నాటకానికి అంతమే ముక్తి.

ఈ భ్రమను గురించి వ్యాఖ్యాతలు ఇలా చెబుతున్నారు " పరమాత్మ అనాది, అనిర్వచనీయం. అధ్యాస కారణంగా మాయా ప్రభావంతో అన్ని వ్యవహారాలు బ్రహ్మ సాక్షాత్కార పర్యంతమూ తెలియబడుతూనే ఉంటాయి. బ్రహ్మ సాక్షాత్కారంతో ఈ ప్రపంచ భ్రమ పూర్తిగా నశించి పోతుంది.-

ఈ భావాన్ని మనస్సులో ఉంచుకునే ఆచార్య శంకరులు ఈ శ్లోకాన్ని



నీటిని చూస్తాం. నిజంకాదు. 5) భూతాన్ని చూస్తాం. నిజంకాదు. - ఎందుకని? సత్యాన్ని గుర్తించకపోవటం వల్లనే ఇలా భ్రమ పడుతున్నాం. మరి ఇక్కడ మనం చూసే ప్రపంచం సత్యమా? కాదని శాస్త్రాలు, మహాత్ములు ఘోషిస్తున్నారు. మరి కనిపిస్తున్నదికదా! కనిపించినదంతా నిజంకాదని పై ఉదాహరణలు చూపుచున్నారు. మరి నిజం ఏమిటి ? ఏకమైన ఆత్మయే, పరమాత్మయే, పరబ్రహ్మమే. ఏకమైన సత్యం ఇలా ప్రపంచంగా ఎందుకు కనిపిస్తున్నది? మాయయా! అన్నారు, మాయ అంటే ఏమిటి? మాయలో విద్య అవిద్య రెండూ ఉన్నాయి. అవిద్యలో అగ్రహణం, అన్యధా గ్రహణం అని రెండున్నాయి. ఉన్న సత్యాన్ని గ్రహించలేకపోవటం అగ్రహణం. ఆ సత్యాన్ని వేరొక విధంగా చూడటం అన్యధా గ్రహణం. మన బుద్ధి అగ్రహణంలో ఉంటే అన్యధా గ్రహణం సృష్టించే మాయ మనకు అనుభవమే. త్రాడు అని తెలియకపోతే పాము అని భ్రమపడతాం. ఎక్కడ అగ్రహణం ఉందో అక్కడ అన్యధా గ్రహణం ఉంటుంది. అన్యధా గ్రహణం తొలగాలంటే అగ్రహణం తొలగాలి. అగ్రహణం తొలగిన కొద్దీ సత్యం అవగత మవుతుంది. ఈ మాయను తొలగించడం కష్టమే అయినా నన్ను ఆశ్రయించినవారికి తేలికేనని భగవానుడు గీతలో తెలియచేశాడు

శ్లో॥ దైవీహ్యేషా గుణమయీ మమమాయా దురత్యయా।
మామేవ యే ప్రపద్యంతి మాయామేతాం తరంతితే॥ (భ.గీ. 7-14)

తా : దివ్యమైన, గుణమయమైన నా ఈ మాయ దాటరానిది. నన్నే ఎవరు ఆశ్రయించి సేవిస్తారో వారుమాత్రమే ఈ మాయను దాటగలరు.

మనకు అనుభవంలో ఉన్న ఈ ప్రపంచపు ముఖ్య అంశాలన్నీ ఈ మొదటి శ్లోకంలో ఉన్నాయి. జీవుడు - జగత్తు - జగదీశ్వరుడు వీటన్నిటిలోనూ వ్యక్తమయ్యే ఏకైక సత్యమే సద్గురువు రూపంలో శ్రీ దక్షిణామూర్తిగా ఆరాధింపబడుతుంది. రాబోయే శ్లోకాలన్నీ ఈ మొదటి

శ్లోకాన్ని వివరించే వ్యాఖ్యానాల వంటివే. హేతువాద దృష్టితో ఆలోచించేవారికి ఈ శ్లోకంలోని విషయాలపై అనేక సందేహాలు కలుగవచ్చు. ఈ సందేహాలన్నీ తొలగిస్తూ మాయయా అన్న పదాన్ని పూర్తిగా నిర్వచించడానికి రెండవ శ్లోకము ప్రయత్నిస్తున్నది.

(గురువును పరమాత్మకు అభిన్నంగా ఎలా భావించి సేవ చేయాలో ఈ దక్షిణామూర్తి స్తోత్రం మనకు తెలియ జేస్తున్నది.)

శ్లో ॥ బీజస్యాంత రివాంకురో జగదిదం॥ ప్రాక్ నిర్వికల్పం పున:
మాయా కల్పిత దేశకాల కలనా॥ వైచిత్ర్య చిత్రీ కృతం।
మాయావీవ విజృంభయత్యపి మహా॥ యోగీవ య: స్వేచ్ఛయా
తస్మై శ్రీ గురుమూర్తయే నమఇదం। శ్రీ దక్షిణామూర్తయే॥ 2

భావం : విత్తనంలో మొలకలాగా ఈ జగత్తంతా సృష్టికి ముందు ఏ మార్పులు లేకుండా ఉన్నది. మాయచేత కల్పించబడిన దేశ కాల భేదం వలన చిత్రంగా సృష్టింపబడిందీ జగత్తు. ఇంద్రజాలకునిలాగా, యోగిలాగా ఎవరు తన సంకల్పముతో ఈ జగత్తును విజృంభింప చేస్తున్నారో అట్టి గురుమూర్తి దక్షిణామూర్తికి నా నమస్కారము.

వ్యాఖ్య : సృష్టికి పూర్వం ఈ మహా విశ్వంలో ఏ తేడాలు లేవు. అంతా ఏకమైన సత్యం మాత్రమే. అనుభవించేవాడు, అనుభవించబడేవి, అనుభవించడం అనే త్రిపుటి లేనే లేదు. ఏ వైవిధ్యం లేకుండా ఒక్కటిగా ఉన్నది. ఇదే విషయాన్ని వేద మంత్రాలు స్పష్టం చేస్తున్నాయి.

" ఓం ఆత్మావా ఇదమేకం ఏవాగ్ర ఆసీత్ నాన్యత్ కించన మిషత్" (ఐ.ఉ)

- ఆదిలో ఒక్కటైన ఆత్మ మాత్రమే అంతటా ఉన్నది. రెండవదేదీ లేనే లేదు.

"సదేవ సౌమ్య ఇదమగ్ర ఆసీత్"

- సౌమ్యా! సృష్టికి పూర్వం సత్తు (ఉనికి) మాత్రమే ఉన్నది.



ఈ ఆత్మను నేరుగా చూపటంలో ఇక్కడ ఈ శ్లోకంలో వర్ణించిన పద్ధతి గొప్ప ప్రజ్ఞాపాటవాలతో నిండి యున్నది. ఈ పద్ధతిని ఆధారం చేసుకొని ఆచార్య శంకరులు ఈ శ్లోకాన్ని రచించిన తీరు వేదాంత వాఙ్మయంలో అలౌకిక సౌందర్యాన్ని నింపుకొని రసజ్ఞుల హృదయంలో ఉజ్వలంగా ప్రకాశిస్తున్నది. ఆయన శైలి అనన్య సామాన్యం. అపూర్వం. అద్భుతం.

శ్లో॥ విశ్వం పశ్యతి కార్యకారణతయా। స్వస్వామి సంబంధత:
శిష్యాచార్య తయాతథైవ పితృపుత్రా। ఆధ్యాత్మనా భేదత:
స్వప్నే జాగ్రతి వా య ఏష పురుషో। మాయాపరిభ్రామిత:
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం। శ్రీ దక్షిణామూర్తయే ॥ 8

భావం : ఏ పురుషుడు మాయా ప్రభావం చేత స్వప్నము నందు గానీ, జాగ్రత్ నందు గానీ ఈ జగత్తును కార్యకారణ సంబంధము చేతగానీ, యజమానీ సేవక సంబంధము చేతగానీ, శిష్యుడు - ఆచార్యుడు అనే సంబంధము చేతగానీ, అలాగే తండ్రి-కొడుకు అనే సంబంధము చేతగానీ తనలోనే అనేక భేదాలను చూస్తున్నాడో అట్టి పరమ గురువు శ్రీదక్షిణామూర్తికి ఇవే నా నమస్కారములు.

వ్యాఖ్య : సమస్త భావాలకు అతీతమైనది బ్రహ్మ తత్త్వం - పరమాత్మ తత్త్వం. అది బుద్ధికి ఏ విధంగానూ అందకుండానే సమస్యగానే మిగిలిపోతుంది. బుద్ధి ఏదోఒక దశలో సందేహ రాహిత్య స్థితికి, భావాతీత స్థితికి చేరుకోవాలి. తర్కం ఆగిపోవాలి. అప్పడే ఆత్మానుభూతి సాధకునికి ఆహ్వానం పలుకుతుంది. అయితే ఆ స్థితికి చేరుకోవటం, ఆ భావాతీత స్థితిని ఆలోచించడం చాలా కష్టం. ఈ కష్టాన్ని గ్రహించే శాస్త్రం ఎంతో దయతో సాధకుని మనస్సును నేర్పుగా నడిపిస్తూ, అడుగులు తడబడే అతని నడకకు చేయిని అందిస్తూ సర్వ భావాలకు అతీతమైన జ్ఞాన స్వరూపంలో నిలిపే ప్రయత్నం చేస్తున్నది.

సంపాదించాలి. ఇలా 3 దేహాలను తిన్నగా నిలబెట్టాలి. చూపుడు వ్రేలు ఈ 3 దేహాలకు ఆధారంగా వున్న ఆత్మ. బొటన వ్రేలు అంతటా ఉండే పరమాత్మ. చూపుడు వ్రేలును బొటన వ్రేలుతో కలపడం అంటే ఆత్మ అన్ని దేహాల తాదాత్మ్యం నుండి విడిపోయి పరమాత్మలో చేరుకొని ఐక్యం కావటం. (బొటనవ్రేలు మిగిలిన వ్రేళ్ళకు ఆధారంగా ఉన్నట్లు పరమాత్మే అన్నిటికీ వ్యక్తిత్వాన్ని ఇస్తుంది) ఆత్మ - పరమాత్మ ఒక్కటే ననే ఈ జీవ బ్రహ్మైక్యానుభవం అవాక్ మానసగోచరం. అనంతం. చూపుడు వ్రేలు బొటనవ్రేలుతో కలిపితే ఏర్పడిన వృత్తం అనంతత్వాన్ని సూచిస్తుంది. వృత్తానికి ఆదీ అంతమూ లేదు. అలాగే బ్రహ్మానికి ఆదీ అంతమూ లేదు. ఇది అపరిచ్ఛిన్నం, అవ్యయం, ఏకం, అనంతం.

సత్యాన్ని అన్వేషించాలనే జిజ్ఞాసతో, శ్రవణ మనన నిధి ధ్యాసనలతో ప్రయత్నించే శిష్యునికి గురువుచే చూపబడే ఈ ముద్ర శిష్యునికి ఎంతో స్ఫూర్తి నిచ్చి అతని మనస్సును మహోన్నత ధ్యానస్థితి లోనికి తీసుకు వెళుతుంది. అట్టి జ్ఞానముద్ర ద్వారా జీవ బ్రహ్మైక్యాన్ని సూచించే గురువు దక్షిణామూర్తికి ఇదే నా ప్రణామాలు అంటున్నారు ఆచార్య శంకరులు.

15 సం॥ల క్రితం కృష్ణా నదీ తీరాన తండ్రి చెయ్యి పట్టుకొని నడుస్తున్న ఆ చిన్న బాలుడే ఇప్పుడు నా ఎదురుగా ఉన్న యువకుడు అని చెబుతున్నప్పుడు - ఆ మాటల వెనుక నా అర్థం ఏమిటి? ప్రదేశం, కాలం, వయస్సు, బాహ్యంగా కనిపించే శరీరం అన్నీ మారిపోయాయి. అయినా వాటిని పట్టించుకోకుండా అప్పుడూ ఇప్పుడూ కూడా ఉన్న స్థిర సత్యం ఒక్కటే. ఆ వ్యక్తే ఈ వ్యక్తి అని భావం. అలాగే వివిధ దశలలో - అవస్థలలో - పరిస్థితులలో అనేక రకాలుగా వ్యక్తమవుతున్నప్పటికీ - అన్నిటిలోనూ క్రమంగా స్థిరంగా ఉంటూ సర్వాన్ని సాక్షిగా చూస్తున్న ముఖ్యమైన కర్త - జీవభావం కలిగిన చైతన్యం ఒక్కటి ఉన్నది. ఇది ఏ మార్పులూ లేకుండా స్థిరంగా, నిత్యంగా ఉంటుంది. ఇదే ఆత్మ.



ఇలా ఆదిలో అంతటా ఒక్కటే అయిన ఆత్మ తప్ప అన్యమేమీ లేదని శృతులు ఘోషిస్తున్నాయి. అంటే ఏ వైవిధ్యము లేకుండా కేవల ఆత్మ చైతన్యమే ఉన్నది.ఈ విషయాన్ని ఆచార్య శంకరులు మనకు తెలియచేయడానికి ఒక అద్భుతమైన, భావగర్భితమైన ఉదాహరణ నిస్తున్నారు.

పరిపూర్ణము, ఏకము అయిన ఆత్మ తత్వంలో ఈ సమస్త సృష్టి 'విత్తనంలో దాగి ఉన్న మహావృక్షంలా' ఇమిడి ఉన్నది - అని. పైకి చూడటానికి విత్తనమంతా ఒక్కటిగానే ఉంటుంది. కాని దానిలో ఆకులు, పూలు, పళ్ళు, కొమ్మలు, ప్రాను - అన్నీ సూక్ష్మరూపంలో నిక్షిప్తమై ఉంటాయి. ఆయా రూపాలు గాని, ఆకారాలుగాని, రంగులుగాని - ఏ భేదాలు విత్తనంలో కనిపించవు. కాని దాన్ని భూమిలో నాటిన తర్వాత అనుకూల పరిస్థితులు గనుక ఉంటే ఆ విత్తనం నుండే మొలక వస్తుంది. అది పెరిగి పెద్దదై మహా వృక్షమౌతుంది. అప్పుడు ఆకులు, పూలు, పండ్లు, కాయలు, కొమ్మలు, ప్రాను - అనే ఎన్నో భాగాలు ఏర్పడతాయి. ఎంతో వైవిధ్యము కనిపిస్తుంది. అంటే ఇవన్నీ వచ్చే అవకాశం ఆ విత్తనంలో ముందే ఉందన్నమాట. అలాగే నామ రూపాలతో, అనేక వైవిధ్యాలతో అనేక రకాల ప్రాణులతో కనిపించే ఈ విశాల విశ్వం అంతా సమిష్టి వాసనా రూపంలో అవ్యక్తంగా ఆత్మచైతన్యంలో నిక్షిప్తమై ఉన్నది. అవ్యక్తంగా ఉన్న ఈ వాసనలు అనుకూల సమయంలో వ్యక్తం కావటమే సృష్టి. కనుక సహజంగానే సమిష్టి వాసనల నుండి వ్యక్తమై గుర్తింపబడుతున్న ఈ సృష్టి - అనేక వైవిధ్యాలతో - వైరుధ్యాలతో ఉన్న ఈ సృష్టి, సృష్టికర్త కూడా ఆత్మచైతన్యంకన్న ఏ విధంగాను వేరు కాదు. వృక్షం విత్తనంకన్నా వేరుకానట్లే ఈ విశాల విశ్వం ఆత్మకన్న వేరుకాదు. అనంతమైన ఆత్మచైతన్యంలో వాసనలన్నీ అవ్యక్తంగా నిక్షిప్తమై ఉండి, అప్పుడప్పుడు సృష్టికర్త చేత సృష్టింపబడ్డట్లుగా నామరూపాలతో వ్యక్తమవుతూ, కొంతకాలం స్థితి గలిగి

ఉంటూ, చివరకు అందులోనే లయం అవుతున్నాయి.

ఆత్మ చైతన్యంలో నిక్షిప్తమైన సమిష్టి వాసనలు అనుకూల సమయంలో ఈ విశాల విశ్వంగా, వైవిధ్య భరితమైన ప్రపంచంగా వ్యక్తమవుతుందని తెలుసుకున్నాం. అయితే ఎలా వ్యక్తమవుతున్నది? దేని సాయంతో వ్యక్తమవుతున్నది? విత్తనంలో ఉన్న అంకురం నీరు, గాలి, వెలుతురు తగిలేసరికి నేలని చుట్టుకొని వచ్చి మహా వృక్షంగా వ్యక్తమవుతున్నది. మరి దేని సాయంతో ఆత్మ ఈ విశ్వంగా వ్యక్త మవుతున్నది?

'మాయా కల్పిత దేశకాలకలనా వైచిత్ర్య చిత్రీకృతం :

మాయ చేత కల్పించబడ్డ దేశకాల మహిమ వల్లనే ఈ సృష్టి. ఈ జగత్తులోని ప్రతివస్తువు, ప్రతి ప్రాణి నామరూపాలతో ఉంటుంది. దేశకాలాల పరిధిలో ఉంటుంది. పొడవు, పొట్టి, లావు, సన్నం, పెద్ద, చిన్న ఇవన్నీ ఆయా వస్తువులు లేదా ప్రాణులు ఆక్రమించిన ప్రదేశాన్ని బట్టి ఉంటాయి. అలాగే పూర్వం ఇప్పుడు, పసితనం వృద్ధాప్యం, మొలక చెట్టు - ఇవన్నీ కాలాన్ని బట్టి వచ్చిన తేడాలు. అయితే ఈ దేశకాలాలు రెండూ బుద్ధిలోని కల్పనే. అందుకే మాయా కల్పితం అన్నారు. అసలు మాయ అంటే ఏమిటి? సమిష్టి వాసనలే మాయ. ఈ సమిష్టి వాసనలన్నీ ఆత్మచైతన్యంలో అవ్యక్తంగా నిక్షిప్తమయి ఉన్నాయని ఇంతకు ముందే చెప్పుకున్నాం. అంటే ఆత్మలోనే - ఆత్మ నాశ్రయించుకునే మాయ ఉన్నది. ఈ మాయా శక్తి వల్లనే బీజంలాంటి ఆత్మ వైవిధ్యంతో కూడిన ఈ విశాల విశ్వంగా వ్యక్తమవుతున్నది. వృక్షం ఉద్భవించే అవకాశం విత్తనంలో అణిగి ఉన్నట్లుగా ఈ విశ్వం ఉద్భవించే అవకాశం ఆత్మలో అణిగి ఉంటుంది. గాలి నీరు తగిలి సరైన సమయంలో విత్తనం వృక్షంగా విజృంభించినట్లు, సృష్టి సమయం వచ్చినప్పుడు (పున: సృష్టి సమయే) అంటే సృష్టి ప్రారంభము కావాల్సినపుడు ఆత్మలోని సృష్టి అవకాశం మాయాశక్తి



వ్యవహారాలకు, అనుభవాలకు ప్రాధాన్యత నివ్వకుండా వీటికి ఆధారమైన ఆ 'నేను'ను- 'ఆత్మ ప్రకాశాన్ని' తెలుసుకోవాలని తీవ్ర జిజ్ఞాసతో ప్రయత్నిస్తారో అట్టివారికి ఆ ఆత్మయే తనను తాను జ్ఞానముద్ర ద్వారా ప్రకటించు కుంటుంది. ఇలా అర్హత గల వారికి తనని తాను ప్రకటించుకునే పరమ సత్యము గురువు దక్షిణామూర్తి. ఆయనకే ప్రణామములు.

ఏ పరమ సత్యం ఆధారంగా జీవన క్రియలు జరిగి పోతున్నాయో, ఏ పరమ సత్యం ఆధారంగా అన్ని అనుభవాలూ తెలుస్తున్నాయో - ఆ పరమ సత్యం తానేనని స్వానుభవంగా తెలుసుకోవాలి, తాను కేవలం ఈ దేహానికే పరిమితం కాదని, అనంతమూ, సర్వ వ్యాపకము, సర్వానికి అధిష్ఠానము అయిన బ్రహ్మమే తానని గ్రహించి, బ్రహ్మ తత్వంతో తన ఐక్యతను గుర్తించగలిగిన సద్గురువు - అర్హత గలిగిన శిష్యునికి జ్ఞానముద్ర ద్వారా సత్యాన్ని బోధిస్తాడు. ఈ శ్లోకంలో భద్రమైన ముద్ర అని చెప్పబడిన చిన్ముద్రయే జ్ఞాన ముద్ర. పరమ పవిత్రమైన ఈ ముద్ర, శిష్యునిలోని ఆత్మా, సర్వత్రా ఉండే బ్రహ్మము ఒక్కటేననే సత్యాన్ని చక్కగా తెలుపుతుంది.

మధ్యవ్రేలు - ఉంగరం వ్రేలు - చిటికెనవ్రేలు- ఈ మూడిటిని దగ్గరగా చేర్చి తిన్నగా నిలబెట్టి, చూపుడువ్రేలుతో బొటనవ్రేలును తాకటంతో వృత్తాకారం ఏర్పడుతున్నది. ఇలా ఉన్న భంగిమనే చిన్ముద్ర అంటారు. ఇదే జ్ఞాన ముద్ర - బోధా ముద్ర. గురువు శిష్యునికి చూపే ముద్ర.

ఈ ముద్రలో ఎంతో అర్థం ఉంది. తిన్నగా నిలబెట్టిన 3 వేళ్ళూ స్థూల, సూక్ష్మ, కారణ శరీరములు. వీటిని తిన్నగా ఉంచడం అంటే తగిన విధంగా తయారుచేయాలి. అంటే కర్మయోగం ద్వారా స్థూల శరీరాన్ని శుద్ధం చేసుకొని, భక్తి యోగం ద్వారా సూక్ష్మ శరీరాన్ని శుద్ధం చేసుకొని , జ్ఞానయోగం ద్వారా కారణ శరీరములోని వాసనలను శుద్ధం చేసుకొని పూర్తి అర్హతలను

ఎన్ని వ్యవహారాలు మారినా, ఎన్ని అనుభవాలు మారుతున్నా ఈ నేను - నేను అనే కర్త - భోక్తా మాత్రం మారదు. జీవితంలోని అన్ని అనుభవాలనూ ఈ నేను గుర్తిస్తూనే ఉంటుంది. నేను భోజనం చేస్తున్నాను, నేను ఊరికి వెళ్ళాను, నేను సంతోషంగా ఉన్నాను, నేను మాట్లాడుతున్నాను, నేను నడుస్తున్నాను ఇలా అన్నిటినీ గుర్తించేది, అనుభవించేది, చూసేది, ఈ నేనే. అనుభవాలు ఎన్నిఉన్నా - ఎన్ని మారుతున్నా, మారకుండాఉన్నా ఈ 'నేను' కి ఆధారం ఏ మార్పులూ లేని అనంత చైతన్యమైన "పరమాత్మే". ఈ పరమాత్మ సర్వ వ్యాపకమై అంతటా ఉండేది, అన్నింటికీ అతీతంగా ఉండేది మాత్రమే కాదు, శరీరంలో సహజంగా, అంతర్గతంగా ఉంటూ శరీరంలో తెలుసుకోబడుతుంది. అందుకే "అంతఃస్ఫురంతంసదా" శరీరం లోపలే ఉండి అంతఃకరణములో ప్రకాశిస్తున్నది, తెలుసుకోబడుతుంది అన్నారు ఆచార్య శంకరులు.

అయితే అందరూ తమలో ఉన్న ఈ 'నేను'కు ఆధారమైన ఆ చైతన్యాన్ని, ఆత్మను తెలుసుకోగలరా? పూలదండలో దారం దాగి ఉన్నదని పిల్లలకు తెలుస్తున్నదా? తెలియదు. పెద్దలకు, ఆ అనుభవం ఉన్నవారికే తెలుస్తుంది. ఉన్నదని తెలిసిన వారంతా దానిని చూడగలరా? ఎవరైతే పూల యొక్క సౌందర్యాన్ని, సువాసనని గ్రహిస్తూ పరవశిస్తుంటారో వారు దారాన్ని దర్శించలేరు, ఎవరైతే ఆ పూలమీద నుండి దృష్టిని మరల్చి ఆ పూలకు ఆధారంగా ఏమున్నదా? అని వాటిని విడదీసి చూడగలిగిన వారికే ఆ దారం కనబడుతుంది.

అలాగే ఆత్మచైతన్యం ఆధారంగా నడిచే జీవిత వ్యవహారాలలో, అనుభవాలలో మన దృష్టిని లగ్నం చేసినంతకాలం ఈ నేను - లేదా ఆత్మ ప్రకాశం మరుగున పడే ఉంటుంది. అలాగాక ఎవరైతే ఈ జీవిత



సాయంతో నామ రూపాలుగా చిత్రీకరించబడి చరాచర జగత్తుగా మనచే గుర్తించబడుతుంది. విత్తనం చెట్టు కావాలంటే దానిలో ప్రాణం ఉండాలి. జీవంలేని విత్తనం మొలకెత్తదు. అలాగే మాయను కదిలించి నామరూపాలతో కూడిన ఈ జగత్తు సృష్టించబడటానికి ఆత్మచైతన్యం కావాలి. ఈ సందర్భంలో ప్రతివారికి కలిగే మరో సందేహం ఉంది. నిజమే, ఈశ్వరుడు తన మాయాశక్తితో ఈ విశ్వాన్ని సృష్టిస్తున్నాడు. అయితే ఏ పదార్థంతో సృష్టిస్తున్నాడు? ఏ ముడి సరుకును ఉపయోగిస్తున్నాడు? కుండ తయారు కావాలంటే మట్టి కావాలి. మరి ఈ విశ్వం తయారు కావడానికి ఏమి కావాలి? ఏ ముడి సరుకుని ఉపయోగిస్తున్నాడు? దీనికి సమాధానం 3వ పాదంలో అద్భుతమైన ఉదాహరణ లిస్తున్నాడు. మాయావిలాగా, మహా యోగిలాగా, తన యిచ్ఛతో సృష్టిస్తున్నాడు అని.

మాయావి - లేక ఇంద్రజాలం చేసేవాడు అక్కడలేని వస్తువుల నెన్నిటినో చూపిస్తాడు. అది కనికట్టు విద్య. ఉన్న వస్తువును మరొక దానిలా చూపిస్తాడు. లేదా ఎక్కడో ఉన్న వస్తువును కంటి రెప్ప వేసి తీసేలోపల మన ముందుకు తెస్తాడు. అతడు మాయా లోకాన్ని సృష్టించి చూపుతాడు. అలాగే - మహాయోగి అతీంద్రియ శక్తులు కలిగి ఉంటాడు. ఇతరులకు మేలు చేయాలనే దృష్టితో లేనివాటిని సృష్టిస్తాడు. విశ్వామిత్రుని వంటి యోగులు త్రిశంకు స్వర్గంలాంటి లోకాన్ని నిర్మించినట్లుగా.

స్వేచ్ఛగా - అంటే పసి పిల్లవాడు ఒక ఊహా లోకాన్ని సృష్టించి అందులో ఆడుకుంటాడు, అలాగ - ఈ విశ్వం ఏమీ లేకుండానే చూచేవాడికి మాత్రం కనిపించేలా ఈ ప్రపంచాన్ని సృష్టించాడు. అంటే మనస్సుతో చూచేవానికే ప్రపంచము. మనోనాశనం గావించుకున్న జ్ఞానికి ఈ ప్రపంచము లేదు. కనుక కేవలం మాయా కల్పితం ఈ జగత్తు. పైన తెలిపిన ఉదాహరణలలో లాగా

ఈ విశ్వం సృష్టిచబడుతున్నది. అంటే ఏ ఉపాదాన కారణం (ముడిసరుకు) లేకుండానే సృష్టింపబడుచున్నది. అందుకే అనేక ఉపనిషత్తులలో ఈ సృష్టికంతటికి ఉపాదాన, నిమిత్త కారణాలు రెండూ భగవంతుడే - పరమాత్మే అని చెప్పటం జరిగింది.

"తదాత్మానం స్వయం ఆకురుతా" తన నుండే జగత్తును స్వయంగా సృష్టిస్తున్నాడు.

"సచ్చత్ యచ్ఛా భవత్" - చరాచరములన్నీ తానే అయిఉన్నాడు (తైత్తి - II 7,6).

ఇక జిజ్ఞాసువులు - హేతువాదులు మరొక సందేహాన్ని వెలిబుచ్చవచ్చు - పరమాత్మను మాయాశక్తి ఏ విధంగా పరిమితం చేయగలదు ? - అని.

నిజంగా సృష్టి అనేది లేనే లేదు. ఉన్న దొక్కటే - ఆత్మచైతన్యం. అది ఏ మార్పులు - వికారాలూ లేకుండా ఒక్కటిగానే ఉంటుంది. అయితే జీవభావంతో - మనోబుద్ధులనే పరికరాలతో చూచినప్పుడు మాత్రమే ఈ సృష్టి కనిపిస్తుంది. ఆత్మదృష్టిలో మాయా లేదు - మాయచే కల్పించబడిన సృష్టీ లేదు. (మాయానాస్తి, మాయాకార్యం నాస్తి) ఎర్రకళ్ళజోడు పెట్టుకున్నవానికే ఎరుపు. కళ్ళజోడు తీసేస్తే ఉన్నదేదో కనిపిస్తుంది.

మన ఆలోచనలు కదులుతుంటే బుద్ధి ఉన్నదన్నమాట. బుద్ధి ఉంటే అక్కడ దేశము కాలము వ్యక్తమవుతూ ఉంటాయి. వాటి ద్వారా చూచినపుడు సుఖదుఃఖాలతో కూడిన ఈ పరిమితమైన ప్రపంచము అనుభూత మవుతుంది. ఎప్పడైతే ఈ ఆలోచనలు (సంకల్పాలు) అంతమైపోతాయో అప్పడు మాయ జయింపబడుతుంది.

శుద్ధమైన ఆత్మతత్త్వం అనంతంగా, నిత్యంగా, ఏకంగా అనుభవ మవుతుంది. కలగంటున్న వ్యక్తి స్వప్న ప్రపంచంలో ఏ విధమైన అనుభవాలు



తెలియచేయబోతున్నారు.

అంతటా ఉండే దివ్య చైతన్య ప్రకాశాన్ని సాక్షాత్కరింపజేసుకోవాలంటే మానవ దేహాన్ని, మానవ వ్యక్తిత్వాన్ని నిశితంగా పరిశీలన చేయాలి. దారాన్ని వెతకాలంటే పూల దండను పరిశీలించాలి. బంగారు తీగను వెతకాలంటే ముత్యాలు, వజ్రాల కంఠహారాన్ని పరిశీలించాలి. అలాగే ఆత్మ ప్రకాశాన్ని గ్రహించాలంటే మానవ దేహాన్ని, వ్యక్తిత్వాన్ని నిశితంగా పరిశీలించాలి. పూలదండలోని పూలకన్నా దారం వేరుగా దాగి ఉన్నట్లు, మానవునిలో అన్ని అవయవాలూ, కోశాలూ, ఇంద్రియాలు, అంతఃకరణాలకు వేరుగా ఆత్మచైతన్యం దాగి ఉన్నది.

జీవిత కాలంలో వ్యక్తి అనేకమైన మార్పులను పొందుతూ ఉంటాడు. బాల్యం, కౌమారం, యవ్వనం, మధ్యవయస్సు, వార్ధక్యం అనే మార్పులు వయస్సును బట్టి క్రమంగా వస్తుంటాయి. ఇక జాగ్రదావస్థ, స్వప్నావస్థ, సుషుప్తి అవస్థలు అనేవి మానవుడు రోజూ పొందే అవస్థలు. ఇవి అందరికీ అనుభవంలో ఉండేవే. ఇక ప్రతి మానవుడూ తన జీవితంలో ఆరోగ్యం, అనారోగ్యం, సంపదలు, దారిద్ర్యం, చిక్కులు, సమస్యలు, సంతోషం, దుఃఖం - ఇలా ఎన్నో రకాలైన అనుభవాలను సుఖదుఃఖాలను పొందాలి. ఇక చూడటం, వినటం, మాట్లాడటం, పోట్లాడటం, రకరకాల పనులు చేయటం ఇవన్నీ అతడి రోజువారీ వ్యవహారాలు. అయితే ఈ అన్ని అవస్థలలోనూ అన్ని మార్పులలోనూ, అన్ని వ్యవహారాలలోనూ తప్పనిసరిగా, తీయకుండా, అనుస్యూతంగా, అనుసరించి ఉండేది 'నేను' అనే ప్రాథమిక భావం (ప్రథమ తలంపు). ఇది లేనప్పుడు జీవుడూ లేడు, ఈ ప్రపంచంలో అతని వ్యవహారాలూ లేవు, అనుభవాలూ లేవు. ఈ 'నేనే' అందరి లోనూ కర్తగా - భోక్తగా వ్యవహరిస్తూ ఉంటుంది.

భావం: బాల్యం, కౌమారం. యవ్వనం, వార్థక్యం అనే అవస్థలు; జాగ్రత్, స్వప్న, సుషుప్తి అనే అవస్థలు; అలాగే దర్శన, స్వర్శనాది అన్ని అవస్థలూ మారి పోతుండగా; మార్పులేకుండా అన్ని అవస్థల యందు నేనునేను అంటూ కేవల సాక్షిగా ప్రకాశిస్తూ ఉన్న ఏ ఆత్మ స్వరూపం కలదో; ఆ ఆత్మ స్వరూపాన్ని భక్తులకు చిన్ముద్రచేత ప్రకటిస్తున్న పరమ గురువు శ్రీ దక్షిణామూర్తికి ఇవే నా నమస్కారములు.

వ్యాఖ్య : రంగు రంగుల పూలన్నిటినీ అందమైన మాలగా తయారు చేయాలంటే ఒక దారం కావాలి. ముత్యాలు, పగడాలు, కెంపులు, వజ్రాలు మొదలైన వాటితో కంఠమాలను తయారు చేయాలంటే ఒక బంగారు తీగ కావాలి. అయితే మాలనో, కంఠహారాన్నో తయారు చేశాక ఆ దారం కాని, బంగారు తీగకాని కనిపించదు. ఎవరూ దానిని పట్టించుకోరు. అందరూ ఆ పూల యొక్క సౌందర్యానికో, సువాసనకో పరవశించి పోతుంటారు. అలాగే వజ్రాలు, కెంపులు, మొ॥న వాటి విలువలను లెక్కగట్టటంలో మునిగి పోతారు. ప్రత్యేకంగా ఆ దారం కోసం, తీగకోసం అన్వేషిస్తే తప్ప కనపడదు.

ఇదే విధంగా అనంతమైన వైవిధ్యంతో అలరారే పదార్థ నిర్మితమైన ఈ జగత్తు ఎంతో క్రమబద్ధంగా, అనుభవాలు పొందటానికి వీలుగా పనిచేయాలంటే వీటన్నింటికీ వెనుకగా అన్నింటినీ కలిపి ఉంచి పనిచేయించ గలిగే ఒక దివ్య చైతన్యం - పరమ సత్యం ఉండి తీరాలి. అన్నింటికీ పనిచేసే చైతన్యాన్ని ఇస్తూ, అన్ని ప్రాణులకు వేరు వేరు పనులు చేయటానికి, అనుభవాలు పొందటానికి ఆధారంగా ఉండే ఆ దివ్య చైతన్య శక్తిని - ప్రకాశాన్ని గురించి ఈ శ్లోకం తెలియచేస్తున్నది. అంతేగాక ఆ దివ్య చైతన్య శక్తిని తెలుసుకొని, చివరకు అది నేనే నని గ్రహించి - అట్టిచైతన్య శక్తిగా ఉండిపోయేందుకు గల ఉపాయాన్ని కూడా ఎంతో స్పష్టంగా ఇందులో



పొందుతున్నా, మేలుకొనటంతోనే ఏ మార్పులు లేకుండా - అనుభవాలూ లేకుండా ఉండిపోతాడు. అలాగే పరమాత్మ తత్త్వం ఎప్పడూ ఏ వికారము చెందటంలేదు. ప్రపంచంగా మారటం లేదు. కేవలంగా - ఏకంగా- శుద్ధంగా సదా తాను మాత్రమే ఉంటుంది. కనుక మాయ అనేది ఎప్పడూ లేనిదే. కనుక ఆత్మను అది పరిమితం చేయటం అనే ప్రశ్నేలేదు.

విత్తనంలో వృక్షం గర్భితమై ఉంది అని ప్రారంభించి వెంటనే ఈ సృష్టికి మాయావి - యోగి యొక్క సృష్టిని ఉదాహరణగా చూపారు ఆచార్య శంకరులు. ఎందుకు ? వృక్షం రాగానే విత్తనం నశిస్తుంది. ఇదే విధంగా ప్రపంచము సృష్టించబడగానే ఆత్మ నశిస్తుందా? అనే సందేహము రాకుండా ఉండటానికి - పొరబడకుండా ఉండటానికి మాయావి యోగుల సృష్టిని వెంటనే ఉదాహరణగా తెచ్చారు. విత్తనంలో వృక్షం గర్భితమైనట్లు ఆత్మలో జగత్ సృష్టి అవకాశం గర్భితమైనది నిజమే అయినా, వృక్షంకోసం విత్తనం నశించినట్లు ఆత్మతత్త్వం నశించదు. ఇంద్ర జాలికుడు ఎన్ని సృష్టించినా అసలు వస్తువు మారటంలేదు. త్రాడును కర్రగా చూపించినా త్రాడు నశించడంలేదు. త్రాడు త్రాడుగానే ఉంటుంది. ఏ మహాత్ముని ఇచ్ఛా మాత్రాన మాయావి , యోగి సృష్టిలా ఈ జగత్తంతా భాసిస్తున్నదో ఆ మహాశక్తికి (పరమాత్మ) - పరమ గురువు దక్షిణామూర్తికి నా నమస్సులు.

శ్లో ॥ యస్యైవ స్ఫురణం సదాత్మకం। అసత్కల్పార్థకం భాసతే
సాక్షాత్తత్త్వ మసీతి వేదవచసా। యోబోధయత్యాశ్రితాన్।
యత్ సాక్షాత్ కరణాత్ భవేన్న పునరా । వృత్తిర్భవాంభోనిధౌ
తస్మై శ్రీగురుమూర్తయేనమఇదం। శ్రీ దక్షిణామూర్తయే॥ 3.

భావం : ఏ పరమాత్మ యొక్క సద్రూపచైతన్యం అసద్రూపజగత్తుగా ప్రకాశిస్తుందో, ఏ పరమాత్మ ఆశ్రితులైనవారికి 'తత్త్వమసి' అనే వేదవాక్కుల

ద్వారా అపరోక్షంగా బోధిస్తున్నాడో, ఏ పరమాత్మ సాక్షాత్కారము వల్ల జనన మరణాలతో కూడిన ఈ సంసార సాగరము నందు తిరిగి ప్రవేశం లేకుండా ముక్తి కలుగుతుందో అట్టి గురుమూర్తి దక్షిణామూర్తికి నా నమస్కారములు.

వ్యాఖ్య : మొదటి శ్లోకంలో ఈ ప్రపంచము అద్దంలో కనిపించే నగరంలాగా నిజంగా ఉన్నట్లే అనిపిస్తుందిగాని నిజం కాదని అది కేవలం ప్రతిబింబం వంటిదేనని, ప్రపంచము మన మనస్సులో కల్పించబడి అనుభవించ బడుతున్నదేనని తెలుసుకున్నాం.

ఇక రెండవ శ్లోకం విత్తనంలో మహావృక్షం ఇమిడి ఉండి ఏ విధంగా అనుకూల పరిస్థితులలో విస్తరిస్తుందో - వ్యక్తమవుతుందో అలాగే ఈ సమస్త సృష్టి ఏకైక సత్యమైన ఆత్మ చైతన్యంలో గర్భితమై ఉండి మాయాశక్తితో సంకల్ప రూపంలో స్ఫురిస్తూ ఉంటుందని తెలుసుకున్నాం.

కనుక మనం చూసేదంతా నిజంకాదని, నామ రూపాత్మకమైన, వైవిధ్య భరితమైన ప్రపంచము సత్ చిత్ ఆనంద రూపమైన ఆత్మ మీద ఆరోపించబడినదని స్పష్టమైనది. ఇట్టి పరిమితులతో కూడినట్టి, వైవిధ్య భరితమైనట్టి, సుఖదు:ఖ మిశ్రితమైనట్టి, నామరూపాలతో కూడినట్టి, మిధ్య యైనట్టి ఈ ప్రపంచములో ఇరుక్కొని ఇందులోనే తిరుగుతూ, సుఖదు:ఖాలు పొందుతూ ఒక గమ్యం లేకుండా సంచరించే మానవుడు పరమాత్మకు దూరంగా వెళ్ళిపోతున్నాడు. ఇంకా ఇంకా కష్టాలు పరంపరగా ఎదుర్కొంటూ జనన మరణ సంసార చక్రంలో ఇరుక్కు పోతున్నాడు. అలాగాక తరుణోపాయం ఏమిటా అని ఆలోచన చేసే మానవుడికి తరించే మార్గాన్ని ఈ శ్లోకంలో వివరించబోతున్నారు ఆచార్య శంకరులు. ఈ అన్ని శ్లోకాలలోనూ గురువు, పరమాత్మ ఒక్కరే అని అభేదాన్ని చెప్పటంలో శంకరుల వారు అద్భుత నైపుణ్యాన్ని చూపించారు. గురువును మానవమాత్రునిగా కాక పరమాత్మగా



కాదు. ఆ దీపం వల్లనే అంతా చూడగలిగాం. అలాగే అనంత చైతన్య ప్రకాశం సర్వాన్ని ప్రకాశింపచేస్తూ వస్తువులు అనుభవాలు ఉన్నా, లేకున్నా ఉండి తీరాలి, ఇది లేనిదే ఈ జగన్నాటకం సంభవం కాదు.

సునిశిత పరిశీలనా శక్తితో, గొప్ప మేధస్సుతో సత్యానికి ఇంత దగ్గరగా వచ్చిన బౌద్ధులు ఆ జీవన లీలకు వెనుకగా ఉన్న పరమ సత్యాన్ని ఎందుకు కనుగొనలేకపోయారు? శూన్యం దగ్గరే ఎందుకు ఆగిపోయారు? ఎందుకు ఉపనిషత్తులను సరిగ్గా అర్థం చేసుకోలేకపోయారు?. బుద్ధి పరమైన అన్వేషణ ఒక్కటే సత్యాన్ని దర్శించడానికి చాలదు. ఎందుకంటే బుద్ధి కూడా మాయచే కప్పబడి పరిమితమై ఉంటుంది. మనోబుద్ధులు శుద్ధమై వాసనా రహితమైతేనే సత్యత్వానుభవం కలుగుతుంది. పరిమితమైన వ్యక్తిత్వం పరమసత్యంలో కరిగిపోయినపుడు కలిగే అనుభవం, ఆ స్థితిని మాటల్లో చెప్పడం, ఆ స్థితిని అనుభవించిన వారికి మాత్రమే సాధ్యం. అట్టి అనుభూతి పొందిన గురువును ఆశ్రయించిన వారికి సత్యం తేలికగా అవగతమౌతుంది. గురువును దైవంగా భావించి, అసలు గురువే ప్రత్యక్ష దైవం అని భావించి, సేవించి, పూజించి, ఆయన అనుగ్రహాన్ని పొందితేతప్ప మనోబుద్ధులు వాసనా రహితమై, శుద్ధమై ఆత్మానుభూతికి అర్హతను సంపాదించవు. కనుకనే ఇక్కడ ఆచార్య శంకరులు గాఢ నిద్రలో కూడా సత్తామాత్రంగా (ఆత్మచైతన్య మాత్రంగా) ఉండి, నిద్ర లేచిన తరువాత ఇందాక నిద్ర పోయాను అని ఆ సుషుప్తిలో శూన్యత్వాన్ని కూడా తెలుసుకోగల గురురూపి శ్రీ దక్షిణామూర్తికి నా నమస్కారములు అంటూ గురువును ఆత్మగా ఉపాసిస్తున్నారు.

శ్లో॥ బాల్యాదిష్వపి జాగ్రదాదిషుతథా । సర్వాస్వవస్థావపి
వ్యావృత్తాస్వను వర్తమాన మహమితి । అంతః స్ఫురంతం సదా
స్వాత్మానం ప్రకటీ కరోతిభజతాం । యో భద్రయా ముద్రయా
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం । శ్రీ దక్షిణామూర్తయే ॥ 7

మాత్రంగా ఎప్పుడూ ఉంటుంది. (ఇక శూన్య వాద ఖండన)

శూన్యమే సత్యమైతే శూన్యం నుండే అన్నీ వచ్చాయనుకుంటే మన అనుభవం కూడా శూన్యమే కావాలి. అంటే కుండ లేదు, కుర్చీలేదు, ఇల్లు లేదు అనేటట్లుగా మన అనుభవం ఉండాలి. ఎందుకంటే కారణంలోని లక్షణాలు కార్యంలో ఉండాలి. బంగారంతో తయారయ్యే నగలలో బంగారం ఉన్నట్లు , కర్రతో తయారయ్యే కుర్చీలో కర్ర ఉన్నట్లు, మట్టితో తయారైన కుండలో మట్టి ఉన్నట్లు, శూన్యంతో తయారైనవన్నీ శూన్యం కావాలి. కాని మన అనుభవం అదికాదే. కుండ ఉంది, కుర్చీ ఉంది, నగ ఉంది అంటున్నాం కదా. సృష్టికి పూర్వం శూన్యం మాత్రమే ఉన్నదనే బౌద్ధుల వాదం అర్థరహితం. శూన్యం నుండి సత్తా గలిగిన ప్రపంచం ఎలా వస్తుంది? కనుక సత్తే సృష్టికి పూర్వం ఉండి ఉండాలి. ఈ సత్తు నుండే సర్వ జీవులు, ప్రపంచమూ పుట్టి ఉండాలి. అందుకే అన్ని వస్తువుల లోనూ, ప్రాణులలోనూ ఆ సత్తు నిత్యంగా స్థిరంగా ఉన్నది. శూన్య వాదాన్ని ఒప్పకుంటే వస్తువులు లేకపోవటాన్నే కాదు, చూసే నేను కూడా లేనని ఒప్పకోవాలి, ఇది ఎవరూ ఒప్పకోరు. నేను లేనని ఒప్పకోవటానికైనా నేను ఉండాలికదా. కనుక బౌద్ధుల శూన్యవాదం అసంబద్ధం.

సర్వాన్నీ ప్రకాశింపచేయగల ఈ చైతన్యం వల్లనే - ఆత్మతత్వం వల్లనే జీవిత నాటకం ఆడబడుతున్నది. 3 అవస్థలూ జరిగి పోతున్నాయి. ఈ ఆత్మ చైతన్యం సర్వదా సర్వత్రా ఉన్నది, ఉంటుంది.

నాటకశాలను ప్రకాశింపచేసే దీపం పైన అమర్చబడి ఉన్నది. దాని కాంతిలో నాటకశాల, నటులు, వాద్య బృందాలు, ప్రేక్షకులు, అందరూ స్పష్టంగా కనిపిస్తూ ఉంటారు. వీరంతా స్టేజి మీదకు రాక ముందుకూడా ఆ దీపం నాటక శాలను ప్రకాశింపచేసింది. వీరందరూ వచ్చాక వీరినీ ప్రకాశింపచేసింది. నాటకం ముగిసిన తరువాత వీరందరూ లేనప్పుడు కూడా యధాప్రకారం ఆ నాటకశాలను ప్రకాశింపచేసింది. ఆ దీపమే లేకపోతే నాటకం కనిపించేదే



స్తుతించటం ఈ స్తోత్రములోని ప్రత్యేకత. భగవంతుని ప్రతినిధిగా గురువును భావించకుండా సాక్షాత్తు భగవంతుని గానే గురువును భావించటం దైవానుగ్రహాన్ని పొందటానికి దగ్గర దారి యని చెప్పకనే చెబుతున్నారు.

ఎవరియొక్క సత్తాయే కదులుతూ ఈ మిథ్యా ప్రపంచంగా సృష్టించ బడుతుందో, ప్రకాశిస్తున్నదో - అట్టి పరమ పవిత్రమైన శ్రీ గురుదక్షిణామూర్తికి నా ప్రణామాలు అనటంతో దక్షిణామూర్తియే ఈ ప్రపంచానికి అధిష్టానమైన పరమాత్మ అని స్పష్టం చేస్తున్నారు. శంకరుల హృదయంలో పరమాత్మకు గురువుకు భేదం లేదని ఈ శ్లోకాల ద్వారా మనకు తెలుస్తున్నది.

ఈ ప్రపంచానికి ఇందులోని వస్తువులకు స్వతహాగా ఉనికి (సత్తా) లేదు. అందుకే ఆచార్య శంకరులు ఈ ప్రపంచాన్ని " అసత్ కల్పార్ధకం" అన్నారు. అంటే అసత్తుతో కల్పించినది- లేదా సత్య రహితమైనది - లేదా స్వతహాగా సత్యంకానిది - అని. స్వతహాగా అక్కడ వస్తువు లేకపోయినా ఉన్నట్లు భ్రమ గొల్పుతుంది.

చీకటిలో మనము వెళుతుంటే దారిలో పాము కనిపిస్తుంది. దానితో భయం వేస్తుంది.అయితే స్వతహాగా అది సత్యంకాదు. నిజంగా పాము అక్కడ లేదు. కాని పాము అనే భ్రమ కలుగుతుంది. దానితో భయం కలుగుతుంది. అసలు సత్యమేమిటంటే - అక్కడ త్రాడు పడి ఉన్నది. త్రాడే కనుక లేకపోతే పాము అనే భ్రమ అసలు కలిగేదేకాదు. కనుక తర్క బద్ధంగా ఆలోచిస్తే ఆ కనిపించిన పాముకు త్రాడే ఆధారం అని ఖచ్చితంగా చెప్పవచ్చును. అంటే త్రాడు యొక్క ఉనికే మన మనోకల్పితమైన పాముకి - తద్వారా కలిగిన భయానికి కారణమన్నమాట. ఇదే త్రాడుకి పాముకి మధ్యగల చిత్రమైన సంబంధం కాని సంబంధం. ఇదే అధ్యాస - మాయ. త్రాడు అనే సత్యం అగ్రహణంలో (తెలియకపోవటం) ఉండడం వలన పాము అనే భ్రమ అన్యధా

గ్రహణము (తప్పడు భావన) అయి భయానికి కారణమైనది.

ఇదే విధంగా మనం చూచే ఈ ప్రపంచం, మనచేత గుర్తించబడి, అనుభవించ బడుతున్న సమస్త నామరూపాలు కేవలం మనోకల్పిత భ్రమలే. వీటన్నిటికీ ఆధారం - అధిష్ఠానం ఆత్మ చైతన్యమే. అదే అసలు సత్యం. కనుక ఆత్మే సర్వానికి కారణం. కనిపించే ఈ ప్రపచం నిజంగా ఆత్మ మాత్రమే. అక్కడ కనిపించే పాము నిజంగా త్రాడే. అయితే చీకటిలో ఉన్నంత వరకూ సత్యాన్ని తెలుసుకోలేము, అలాగే అజ్ఞానంలో ఉన్నంతకాలం సత్యమైన ఆత్మను తెలుసుకోలేం, ప్రపంచమనే భ్రమ వీడలేము. అందువల్ల ప్రపంచ భ్రమలో ఉన్నంతకాలం ఈ సుఖదు:ఖాలను, బాధలను, భయాలను, అలజడులను, ఆందోళనలను తప్పించుకోలేం. జనన మరణాల నుండి విడుదల పొందలేం. కనుక మానవుని సమస్త దు:ఖాలకు కారణమైనది ఈ ప్రపంచం సత్యమనే భ్రమయే, అసలు సత్యాన్ని గ్రహించక పోవటమే.

"ఏకమేవా 2 ద్వయం బ్రహ్మనేహనానాస్తి కించన" - ఉన్నదంతా ఏకమైన అద్వయమైన బ్రహ్మమే. దీనికి అన్యంగా రెండవదేదీ లేనే లేదు - అని బృహదారణ్యకోపనిషత్తు చెబుతున్నది. దీనికి వ్యతిరేకంగా "ప్రపంచ మొక్కటే ఉన్నది, దీనికి అన్యంగా ఈ పరమాత్మ అనేది లేనేలేదు" అని అనుకుందాం. మరి ప్రపంచము ఎప్పుడూ ఉంటుందా ? లేదే. సృష్టికి ముందు లేదు, ప్రళయం తరువాతా లేదు. కనుక ప్రపంచం సత్యం కాదు. పరమాత్మే సత్యం. మరి ప్రపంచం ఎక్కడి నుండి వచ్చింది? ఎక్కడినుండీ రాలేదు. అసలు ప్రపంచం లేనేలేదు, అజ్ఞానంలో ఉన్న వాడికి పరమాత్మే ప్రపంచంగా కనిపిస్తుంది. భ్రమ కలుగుతుంది. అంతే. ఇంద్రజాలికుడు ఒక త్రాడును పైకి ఎగుర వేస్తాడు. అది కర్రగా నిలబడుతుంది. అయితే అది కర్రా? త్రాడా? చూచే వాళ్ళందరకూ కర్ర, కాని ఆ ఇంద్రజాలికునికి మాత్రం అది త్రాడే. అలాగే భ్రమ అజ్ఞానికే. మరి ఈ



ఏ అనుభవాలూ లేని - హాయిని అనుభవించాము - అని. దీనినే "ప్రత్యభిజ్ఞానం" అంటారు. ఆ జ్ఞానం ఆత్మదే.

తర్క బద్ధంగా ఆలోచిస్తే ఈ విషయం రూఢి అవుతుంది. నేను నిన్న విజయవాడలో 10 బుక్స్ కొన్నాను. ఆ విషయం ఈ రోజు నాకు గుర్తున్నది. అయితే ఇది నీకు గుర్తులేదు. అలాగే నిన్న నీవు మామిడి పండు తిన్నావు. అది నీకు ఈ రోజు గుర్తున్నది. కాని నాకు గుర్తులేదు. అంటే నా అనుభవం నాకు గుర్తుంటుంది. నీ అనుభవం నీకు గుర్తుంటుంది. మరి ఉదయాన్నే నిద్ర లేచి నేను హాయిగా నిద్రపోయానని గుర్తు తెచ్చుకుంటున్నావంటే నీలో ఏదో భాగం అప్పడు మెలకువతో ఉండి ఉండాలి కదా! ఆ హాయిని అనుభవించి ఉండాలి కదా! అప్పడు సుషుప్తిలో ఏ వస్తువులూ లేకపోవడాన్ని, ఏ అనుభవాలూ లేకపోవడాన్ని స్పష్టంగా గుర్తించి ఉండాలన్న మాట. ఈ జ్ఞప్తి- ప్రత్యభిజ్ఞానం మనందరికీ ఎంతో సహజమైన స్వతస్సిద్ధమైన అనుభవం. దీని ఆధారంగానే వేదాంతులు మనలో అన్నింటిని తెలుసుకునే తెలివి (ప్రజ్ఞ) ఉందని, అప్పడు ఏమీ లేవని తెలుసుకున్నదనీ గ్రహించారు. సుషుప్తిలో ఏదీ లేకపోవటాన్ని స్పష్టంగా గర్తించిన చైతన్యం ఉండటం వల్లనే అప్పడు శూన్యం మాత్రమే ఉన్నదని ఖచ్చితంగా చెప్పగలుగుతున్నాం. అలా గుర్తించే చైతన్యమే మనలోని ఆత్మ. ఈ ఆత్మే పరమ సత్యం. ఇదే శుద్ధ చైతన్యం. తెలుసుకునే తెలివికి ఆధారం.

సుషుప్తిలో విషయాలను గుర్తించే అంతఃకరణము లేదు. అందువల్ల దేనినీ తెలుసుకోలేక పోతున్నాం. అయితే ఇలా ఏమీ తెలుసుకోలేక పోవడాన్ని మాత్రం తెలుసుకుంటున్నాం. ఇది మనందరి అనుభవమే. ఇలా తెలుసుకుంటూ స్వయం జ్యోతిగా సర్వాన్ని - అన్ని వేళలా అన్ని అవస్థలలోనూ తెలుసుకునేదే ఆత్మ. అది స్థిరం. కనుక ఆత్మలో శూన్యత్వం లేదు, క్షణికత్వంలేదు, జడత్వం లేదు. ఆత్మ చైతన్య స్వరూపం. నిత్యం - ఏకం - పరిపూర్ణం. సత్తా

ప్రబోధ సమయే య: ప్రాక్ అస్వాప్సం ఇతి ప్రత్యభిజ్ఞాయతే : మేలుకున్న తరువాత ఎవరు ఇంతకు ముందు నేను హాయిగా నిద్రించానని తెలుసుకుంటారో ... సుషుప్తిలో ఏ దృశ్యాలు లేవు. ఏ అనుభవాలూ లేవు, ఏ రకమైన జ్ఞానమూ లేదు. అంతమాత్రం చేత ఆ స్థితిలో ఆత్మ నశించిందని - ఆత్మ లేదని అనటం తెలివి తక్కువ తనమే. సుషుప్తి స్థితిలో అన్ని ఇంద్రియాలూ విశ్రాంతి స్థితిలో ఉంటాయి. బుద్ధి తమస్సులో లీనమై ఉంటుంది. అందుకే ఆ సమయంలో ఏ దృశ్యాలూ కనిపించవు, మనసులో ఏ కోరికలూ ఉండవు, బుద్ధిలో ఏ విధమైన అలజడులూ ఉండవు. ఇవన్నీ లేనందువల్ల చైతన్యం దేనినీ ప్రకాశింపచేయటంలేదు. అందుకే అప్పుడు శూన్యం మాత్రమే ఉంటుంది.

ఇక్కడ ప్రతిరోజూ ఎంత మంది వస్తున్నారో నేను గుర్తిస్తున్నాను. అలాగే ఒక రోజున ఎవ్వరూ రాకపోతే అదీ గుర్తిస్తున్నాను. ఏది గుర్తించాలన్నా నేనుండాలి. ఉంటేనే గుర్తించడం సాధ్యం. అలాగే సుషుప్తిలో ఏ వస్తువులూ - అనుభవాలూ లేకపోవటాన్ని (మనలోని) చైతన్యం గుర్తిస్తున్నది. చైతన్యం అలాగే ఉన్నది. కాని అది ప్రకాశింప చేయగల వస్తువులే లేని స్థితి అది.

ఈ శూన్యత్వాన్ని మనం అనుభవిస్తున్నాము కనుకనే మెలుకువ రాగానే నిద్రలో నాకు ఏ అనుభవమూ లేదు అని చెప్పగలుగుతున్నాం. నాకే అనుభవమూ లేదు అంటే అప్పుడు అనుభవ యోగ్యమైన వస్తువులేవీ లేవనే అర్థం. జాగ్రదావస్థలో జాగ్రత్ ప్రపంచం ఉంది. దాన్ని చైతన్యం ప్రకాశింపచేస్తుంది. స్వప్నావస్థలో స్వప్న ప్రపంచం ఉంది. దాన్ని చైతన్యం ప్రకాశింపచేస్తుంది. సుషుప్తిలో ఏ ప్రపంచమూ లేదు. ఏమీ లేకపోవడాన్ని చైతన్యం ప్రకాశింపచేస్తున్నది. లేకపోతే ఏమీ లేకపోవటం ఎలా తెలుస్తుంది?

అందుకే మెలుకువ రాగానే (ప్రబోధ సమయే) మనలో ప్రతి ఒక్కరికీ ఈ విషయం గుర్తుకు వస్తున్నది - ఏమని? పరమ ప్రశాంతమైన -



భ్రమ తొలగేదెట్లా ? -

భ్రమ అజ్ఞానంలో ఉన్నవానికే గదా! జ్ఞానంలో - ఆత్మ జ్ఞానంలో - నేను ఆత్మను అనే జ్ఞానంలో - నిష్ఠలో ఉన్నవానికి ఈ భ్రమ ఉండే అవకాశం లేదు. కనుక మనం అజ్ఞానం నుండి జ్ఞానంలోకి మేలుకోవాలి. మన వేదాలలో, మహావాక్యాలలో సూచింపబడిన స్థితిని మన అనుభవంలోనికి తెచ్చుకోవాలి. అదే మన స్వరూప స్థితి, ఆత్మస్థితి, సత్, చిత్ ఆనందమయమైన ఆత్మ స్థితి. ఆ స్థితిని చేరుకునే దాకా మనం మాయా ప్రభావంలో ఉన్నట్లే. మాయా ప్రభావంలో ఉన్నంతవరకూ ఈ మాయా జగత్తుని, ఇందులోని వస్తువులను ఎంతో నిజమని భావిస్తూ, సత్యత్వ బుద్ధితో విశ్వసించి మాయా ప్రభావానికి లోనై పోతున్నాం. దారీ తెన్నూ కానక దు:ఖ సముద్రంలో మునిగి పోతున్నాం. దీనిలో నుండి బయటపడి - నిత్యమూ, శుద్ధమూ, అనంతమూ, అద్వయము, అనంత ఆనందసాగరము అయిన స్వస్వరూపాను భవంలో నిలబడాలంటే శ్రోత్రియుడు, బ్రహ్మనిష్ఠుడు అయిన సద్గురువు సహాయంతో వేదాలలోని మహా వాక్యాల లక్ష్యార్థాన్ని గ్రహించి ఆ స్థితిలో నిలిచిపోవాలి. ఇదే మనకున్న ఏకైక మార్గం.

నిజంగా అట్టి గురువు లభించడంగాని, మహా వాక్యాల లక్ష్యార్థం అవగతం చేసుకోవటంకాని అంత తేలికైన విషయం గాదు. అసలు బంధంలో ఉన్నాను, అజ్ఞానంలో ఉన్నాను, కనుక తరించాలి అనే ఆలోచన రావటం కూడా పూర్వజన్మ సుకృతం ఉంటేనే. మరి సద్గురువు లభించడం, ఆయన బోధను అర్థంచేసుకొని అందులో నిలవటం - అనేక జన్మలలో భగవంతుని ఆశ్రయించిన వారికే తప్ప అన్యులకు సాధ్యంకాదు. అందుకే ఈ శ్లోకంలోని 2వ పాదంలో ఆశ్రయించిన వారిని 'తత్త్వమసి' 'అదే నీవు' అని స్వయంగా వేద వాక్కులద్వారా ఎవరు బోధిస్తారో - అట్టి పరమాత్మే అయిన దక్షిణామూర్తికి

నమస్కారములు అంటున్నారు. అంటే భగవంతుని మరచిపోయి మాయకు లోబడి - ఈ మాయ కల్పించి చూపే ప్రపంచంలో ఇరుక్కు పోయేవాడికి దుఃఖపూరితమైన జనన మరణ సంసారచక్రమే గతి. అలాగాక ఆ పరమాత్మను శరణు పొందితే "సత్తు, చిత్తు, ఆనంద స్వరూపమైన ఆత్మవు నీవే"అని బోధిస్తాడు. అయితే పరమాత్మే స్వయంగా బోధిస్తాడా? అంటే అవుననే ఇక్కడ ఆచార్యశంకరుల సమాధానం. పరమాత్మ అంటే ఎవరు? కేవలం చైతన్యం. కనుక పరమాత్మ, చైతన్యం గురువు రూపంలో బోధిస్తాడు. నీవు పరమాత్మను వేరుగా, గురువును వేరుగా చూసినప్పుడు పరమాత్మ ఎలా బోధిస్తాడు ? అని అనుకుంటావు. కాని ఆచార్య శంకరులకు ఇలాంటి సందేహము రాదు. అందుకే పరమాత్మే అయిన గురు దక్షిణామూర్తికి నా నమస్సులు అంటున్నారు. ఇలాంటి భావంతో స్తుతించిన వారి ఈ నమస్కారాలు గురురూపంలో ఉన్న పరమేశ్వరునికే చేరతాయి. తనను ఆశ్రయించి శరణు కోరిన శిష్యుల మీద అపారమైన దయతో మహావాక్యాల లక్ష్యార్థాన్ని బోధించి, దానిని అర్థంచేసుకునే విధంగా సహాయ సహకారాలందించి మార్గదర్శిగా నిలిచే గురువే పరమదైవం. పరమాత్మ యొక్క వ్యక్త స్వరూపమే సద్గురువు.

ఐతే వేదాలలో చెప్పబడినంత మాత్రాన, సద్గురువు బోధించినంత మాత్రాన అదే నీవు ఎలా అవుతావు? ఆ పరమాత్మే నీవు ఎలా అవుతావు? పరమాత్మ అపరిమితుడు, నీవు పరిమితుడవు, పరమాత్మ అమృతం, నీవు మృతం. పరమాత్మ శుద్ధ చైతన్యం, నీవు జడం, ఇలా ఎన్నో భేదాలు ఉన్నాయి గదా! అనేది ద్వైతుల సంశయం. నిశితంగా పరిశీలించి చూస్తే ఈ సందేహాలకు ఆస్కారం లేదు. ప్రతివాదులు చూపించే ఈ లక్షణాలు పరిమితులు అన్నీ ఉపాధులకు చెందినవే. ఈ ఉపాధులకు అతీతంగా చూచినట్లైతే ఈ ఉపాధుల ద్వారా పని చేసే సత్యం మాత్రం ఒక్కటే - అని



గుండా ఇంద్రియ శక్తులను (చూచే శక్తి, వినే శక్తి, రుచి చూచే శక్తి) బయటకు పంపి, బయట ప్రపంచంలోని విషయాలను తెలుసుకునేవాడు వేరుగా ఈ గృహంలో ఉన్నాడని ఆ మహర్షులు గ్రహించారు. అంతేకాదు అలా ఇంద్రియ శక్తులను బయటకు పంపి ప్రపంచ విషయాలను తెలుసుకునే పురుషుడు తన ఇంద్రియ శక్తులను ఉపసంహరించుకున్నప్పుడు ఇక ఏ ప్రపంచమూ, ప్రపంచ విషయాలు లేకుండా పోతాయని అదే సుషుప్తి - గాఢనిద్ర అని గ్రహించారు.

ఇలా శరీరంలోనే - శరీరంకన్నా వేరుగా ఉండి ఇంద్రియ శక్తులను ఉపయోగించి ప్రపంచాన్ని చూచేవాడు, ఇంద్రియ శక్తులను ఉపసంహరించి చూడటం ఆపివేసిన వాడు ఆత్మయే. ఆ ఆత్మ సర్వత్రా ఉన్న పరమాత్మయే. ఆ పరమాత్మయే -

"కరణ ఉపసంహరణత: సుషుప్త ఆభూత్" : అన్ని ఇంద్రియ శక్తులను ఉపసంహరించుకొని అతడు సుషుప్తిలో ప్రవేశిస్తున్నాడు. అయితే ఇట్టి స్థితిలో అతడు తన స్వరూపాన్ని మరచిపోతున్నాడు. మాయ అతన్ని కప్పి వేస్తున్నది. అంతే. మాయ కేవలం కప్పి వేయగలదేకాని ఆత్మను చంపలేదు. ఇక్కడ తేల్చుకోవలసిన ముఖ్య విషయం సుషుప్తిలో ఆత్మ తాత్కాలికంగా మరుగున పడుతున్నదా ? లేక పూర్తిగా నశిస్తున్నదా ?

ఈ విషయాన్ని ఒక చక్కని ఉపమానంతో ఆచార్య శంకరులు వివరిస్తున్నారు. గ్రహణ సమయంలో సూర్యచంద్రులను రాహువు కప్పినప్పుడు తాత్కాలికంగా అవి ప్రకాశంచవు, కనిపించవు. అయితే రాహువు యొక్క పట్టు శాశ్వతంగా ఉండదు. కొద్ది కాలం గడిచిపోగానే యధావిధిగా సూర్య చంద్రులు ప్రకాశిస్తూ కనిపిస్తారు. అలాగే ఆత్మ కూడా. ఆత్మ యొక్క తేజం తాత్కాలికంగా కనుమరుగవుతుందేకాని పూర్తిగా నశించదు.

ఒక్క భారతీయ వేదాంతం మాత్రమే మానవుని యొక్క సమగ్రమైన సంపూర్ణ జీవితానుభవాలను ఎంతో నిశితంగా పరిశీలిస్తున్నది. జాగ్రదావస్థ లోని అనుభవాలను, స్వప్నావస్థ లోని అనుభూతులను, సుషుప్తి లోని ఏమీ తెలియని స్థితిని దేనినీ విస్మరించటం లేదు. ఈ మూడు అవస్థలు కలిస్తేనే మానవుని సంపూర్ణ జీవితానుభవం అవుతున్నది. జీవితాన్ని అన్ని కోణాల నుండి, విభిన్న దృక్పథాల నుండి పరిశీలించిన తర్వాతే మేధావులైన మన మహర్షులు శాస్త్ర రూపములో వారు సాధించిన ఫలితాలను ఎంతో సమర్ధవంతంగా మనకు అందించారు.

అవస్థాత్రయం :

1. మన ఇంద్రియాలను తెలుసుకుంటూ వాటి ద్వారా పని చేస్తుంటే మనం జాగ్రదావస్థలో ఉన్నట్లు.
2. మన ఇంద్రియాల నుండీ, శరీరం నుండీ చైతన్యం ఉపసంహరించ బడినప్పుడు మనస్సు తనలో అణిగివున్న కోరికలను తానే ఒక ప్రపంచాన్ని సృష్టించుకొని అనుభవిస్తుంది. ఈ స్థితిలో మనం స్వప్నావస్థలో ఉన్నట్లు.
3. మనచే తెలియబడే సర్వమూ ఎప్పుడైతే ఉండదో, ఎప్పుడు మనస్సు, బుద్ధి కూడా పూర్తి విశ్రాంతిలో ఉంటాయో, బుద్ధి దేనినీ గుర్తించలేని స్థితిలో - తెలుసుకోలేని స్థితిలో ఉంటుందో అప్పుడు కారణ శరీరం పూర్తి విశ్రాంతిలో ఉంటుంది. అట్టి స్థితిలో ఉన్నప్పుడు సుషుప్తిలో ఉన్నట్లు.

పాశ్చాత్య దేశాలలో ఇప్పటికీ సుషుప్తి అంటే ఏమిటో, ఎందుకు వస్తుందో, ఎలా వస్తుందో అని అక్కడి శాస్త్రవేత్తలు, వేదాంతులు పరిశోధనలు జరుపుతూనే ఉన్నారు. కాని మన భారతీయ ఋషులు, వేదాంతులు ఈ సుషుప్తిని గురించి ఎప్పుడో తెలుసుకున్నారు. శరీరమనేది ఒక ఇల్లు లాంటిదని, ఇంద్రియగోళాలు (కన్ను, ముక్కు, చెవి) కిటికీలని, ఈ కిటికీల



ఉపనిషత్తులన్నీ గట్టిగా చెబుతున్నాయి. పరిమితమైనది ఈ దేహమనే ఉపాధి. మరణించేదీ ఈ ఉపాధే. జడమైనదీ ఈ ఉపాధే. ఈ ఉపాధులను తొలగించి చూస్తే అంతా ఒక్కటే సత్యం. అదే ఆత్మ చైతన్యం. ఉపాధులు లేని శుద్ధ చైతన్యం పరమాత్మ. ఉపాధులు విడిచి సమాధి స్థితిలో, కేవల స్థితిలో నిలచిన సాధకుడు ఉపాధులు లేని శుద్ధ చైతన్యమే గనుక అతడు పరమాత్మే.

మనం కొంతకాలం క్రిందట ఢిల్లీలో ఒక చిన్న పసిబాలుణ్ణి చూశాం. 20 సం॥ల తరువాత ఆ బాలుడు పెరిగి పెద్దయిన తరువాత ఇప్పుడు తిరుపతిలో అతణ్ణి చూశాం. అప్పటికీ ఇప్పటికీ ఎన్నో తేడాలు. దేశం, కాలం, రూపం అన్నీ మారిపోయాయి. అప్పుడు ఢిల్లీలో ఇప్పుడు తిరుపతిలో (దేశం). అప్పుడు 1984 సం॥రం ఇప్పుడు 2004 సం॥రం (కాలం). అప్పుడు 2 అడుగుల ఎత్తు, బొద్దుగా చిన్న చిన్న చేతులు, చిన్న బోసినోరు, బోడిగుండు, డ్రాయరు మాత్రం వేసుకొని ఉన్నాడు.ఇప్పుడు ఎత్తు 5'6". సన్నగా ఇన్‌షర్ట్ చేసుకొని, కళ్ళకు అద్దాలు పెట్టుకొని, క్రాఫ్‌తో ఉన్నాడు. ఇన్ని తేడాలున్నా మనం మాత్రం ఆ బాలుడే ఇతడు అంటున్నాం. ఎందువల్ల? ఎన్ని తేడాలున్నా అసలు వ్యక్తి మారలేదు అతడే గనుక. రూపం మారవచ్చును, డ్రస్ మారవచ్చు, అలవాట్లు మారవచ్చు, ఆహారం మారవచ్చు, దేశకాలాలు మారవచ్చు, ఎన్ని మార్పులైనా అతడే ఇతడు అంటాం. ఇలా అనటమే "సమానాధికరణం" అంటారు. ఎన్ని మార్పులున్నా మన బుద్ధికి ఒక విధమైన ఏకత్వం అందుతుంది. ఇదే విధంగా తత్త్వమసి మహావాక్యం అనంత సత్యాన్ని మన బుద్ధికి అందిస్తుంది.

ఈ విధంగా వేదాలలోని తత్త్వమసి మొ॥న మహా వాక్యాలను తెలియజెప్పి, వాటి లక్ష్యార్థాలను బోధించే గురువును దైవంగా భావించి పూజించే సాధకులకు వాటి లక్ష్యార్థం అవగతమవుతుంది. అంతే కాదు ఆ మహా వాక్యాలలో - నిగూఢంగా దాగి ఉన్న తత్త్వ రహస్యపు లోతులను

గ్రహించి మననం చేసి, ఆ జ్ఞానానుభవంలో నిలచిపోయినపుడు అద్వయము, అనంతము, అయిన తన స్వస్థితి లోకి జాగృతుడవుతాడు శిష్యుడు. అంటే తత్త్వమసి మహా వాక్య లక్ష్యార్థం తన స్వానుభవంగా మారుతుంది. అలా తన స్వస్థితిలో తాను నిలచినపుడు ఇక తెలుసుకోవలసింది, పొందవలసింది, చేయవలసినది ఏమీ ఉండదు. అలా తెలుసుకోవలసినది, పొందవలసినది, చేయవలసినది ఏమీలేనపుడు ఇక జన్మించే అవసరంకాని, అవకాశంకాని లేదు. మళ్ళీ జన్మంటూ లేకపోతే దుఃఖాలు లేవు, మరణం లేదు. అదే జనన మరణ రహిత స్థితి. జన్మరాహిత్య స్థితి, మోక్షస్థితి.

ఇలా ఎవరి వ్యక్తరూపం ఈ ప్రపంచంగా భాసిస్తున్నదో - శ్రద్ధతో శరణు వేడిన వారికి ఎవరు తత్త్వమసి మొ॥న మహా వాక్యాల ద్వారా జ్ఞాన బోధ చేస్తారో - ఎవరి బోధవల్ల జనన మరణ సంసార (సాగరం) చక్రం నుండి ముక్తిని పొందుతున్నారో అట్టి సాక్షాత్ పరమాత్మయే అయిన గురువు శ్రీ దక్షిణామూర్తికి నా నమస్కారములు.

శ్లో॥ నానాఛిద్ర ఘటోదరస్థిత మహా। దీపప్రభా భాస్వరం
జ్ఞానం యస్యతు చక్షురాదికరణ। ద్వారా బహిఃస్పందతే।
జానామీతి తమేవ భాంతమనుభాతి। ఏతత్ సమస్తం జగత్
తస్మై శ్రీ గురుమూర్తయే నమ ఇదం। శ్రీదక్షిణామూర్తయే॥ 4

భావం: అనేక చిల్లులు గల కుండలోని దీపం అన్నివైపులా కిరణాలను ప్రసరింపచేసినట్లు కళ్ళు మొదలైన ఇంద్రియాల ద్వారా ఎవరి చైతన్యం బయటకు ప్రకాశిస్తూ ఉంటుందో; అట్టి స్వయంప్రకాశ పరమాత్మయే ఈ జగత్తు నంతటిని ప్రకాశింప చేస్తున్నాడు. అట్టి గురుమూర్తి దక్షిణామూర్తికి ఇవే నా నమస్కారములు.

వ్యాఖ్య: ప్రతిరోజు ప్రతిక్షణం నేను తెలుసుకుంటున్నాను, నేను చూచాను, నేను విన్నాను, అనే పలుకులు మన వాక్కు ద్వారా వస్తున్నాయి. అయితే ఎవరు



'సో2హం' అని ఈ శ్లోకం స్పష్టం చేస్తున్నది.

శ్లో॥ రాహుగ్రస్త దివాకరేందు సదృశో। మాయా సమాచ్ఛాదనాత్
సన్మాత్ర కరణోప సంహరణతో। యో భూత్ సుషుప్తః పుమాన్
ప్రాగస్వాప్సమితి ప్రబోధ సమయే। యః ప్రత్యభి జ్ఞాయతే
తస్మై శ్రీ గురు మూర్తయే నమఇదం। శ్రీ దక్షిణామూర్తయే॥ 6

భావం: గ్రహణ సమయంలో సూర్యచంద్రులు రాహువు చేత కప్పబడినట్లుగా ఇంద్రియ వ్యాపారాలన్నీ ఉపసంహరించబడిన సుషుప్తిలో ఏ పురుషుడు (ఆత్మ) మాయ కప్పివేయడం వల్ల సత్తామాత్రంగా గోచరిస్తూ, తిరిగి నిద్ర నుండి మేలుకొన్న సమయంలో ఇంతకుముందు నిద్రించాను అనే స్పృహ కలిగి వుంటాడో అట్టి పరమ గురువు శ్రీ దక్షిణామూర్తికి ఇవే నా నమస్కారములు.

వ్యాఖ్య: బౌద్ధుల శూన్య వాద ఖండనకై అద్భుతంగా తన వాదాన్ని ఈ శ్లోకంలో వినిపించారు ఆచార్య శంకరులు.

బౌద్ధులు తమ శూన్య వాదానికి ప్రమాణంగా ఈ సుషుప్తి అవస్థను చూపిస్తూ వుంటారు. సుషుప్తిలో దేహేంద్రియాలుకాని, మనోబుద్ధులుకాని ఏవీ ఉండవు. జాగ్రత్, స్వప్నావస్థలు ఉండవు. ఏ అనుభవాలు ఉండవు. ఏ అనుభవాలు బుద్ధికి అందవు. ఏమీలేని, ఏమీ తెలియని శూన్య స్థితి అది. అట్టి శూన్య స్థితిలో కూడా జీవుడు ఉంటున్నాడు. కనుక శూన్యమే పరమసత్యం (ఆత్మ) అంటారు శూన్యవాదులు (బౌద్ధులు).

వీరి వాదనను ఖండించడానికే ఇక్కడ ఈ శ్లోకంలో ఆచార్య శంకరులు - సుషుప్తిలో కూడా ఉండి అక్కడ ఏమీ లేని శూన్య స్థితిని తెలుసుకునే పరమ సత్యమైన పరమాత్మకు - పరమాత్మే అయిన దక్షిణామూర్తికి ప్రణామాలు అంటున్నారు.

శుద్ధమవుతుంది. ఆ బుద్ధికి గురుకృప తోడైనప్పుడే మాయా ప్రభావము నుండి బైట పడటం జరుగుతుంది. ఈ గురుకృప, భగవంతుని ఆశీర్వచనం లేనిదే మాయను దాటడం అసంభవం, ఈ విషయాన్ని భగవద్గీత ఇలా చెబుతున్నది.

శ్లో॥ దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా।
మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే॥

ఇదే భావం మనకు భాగవతంలో కూడా కనిపిస్తుంది. సర్వ సమర్పణ భావంతో భగవంతుని ఆరాధించే వారికి భగవంతుని ఆశీస్సులు లభిస్తాయి. వారు మాత్రమే భగవంతుని అర్ధభాగమైన మాయాశక్తి మాయాజాలము నుండి బైట పడగల్గుతారు. అట్టి వారు శరీరంలో "నేను" అనే భావాన్ని కలిగివుండరు. (శరీరమే నేను అనే భావం పోతుంది). మాంసమయమైన ఈ శరీరము చివరకు కుక్కలకు, నక్కలకు ఆహారం కావాల్సిందే. "నయేషాం మమాహమితి ధీ: శ్వశృగాల భక్ష్యే".

గురుభక్తి మాత్రమే దేహాత్మ భావం అనే వ్యాధిని నయం చేయగలిగిన ఏకైక ఔషధం. భక్తితో పదును పెట్టబడిన బుద్ధి గీతా ప్రవచనాలను అర్థం చేసుకోవాలని ప్రయత్నించినప్పుడు మాత్రమే అందులోని సూక్ష్మమైన లక్ష్యార్థాలను గ్రహించ గల్గుతుంది. అందుకే భగవంతుని వ్యక్తరూపమైన గురువును ఆరాధించడానికి అంతటి ప్రాధాన్యత నిస్తూ జగద్గురువు శంకరాచార్యులు ప్రతి శ్లోకం చివరి పాదాన్ని ఈ భావాన్ని చెప్పడానికే అంకితం చేశారు.

మనలోని సకల సంశయాలను నివారించే బుద్ధిని సందేహ రహితంగా, నిశ్చలంగా తయారుచేసి మాయా మోహం నుండి బైట పడవేసే శ్రీ గురు దక్షిణామూర్తికి ప్రణామాలు.

జడమైన ప్రపంచం ఏ సత్యం వల్ల ప్రకాశిస్తున్నదో అదే 'నేను' -



ఆ తెలుసుకుంటున్నది? చూచేది కన్ను, వినేది చెవి, తెలుసుకునేది బుద్ధి. అయితే నిజంగా వీటికి ఈ శక్తి ఉన్నదా? మరణించిన వాని చెవి, కన్ను, బుద్ధి పని చేస్తున్నాయా? లేదు. నిజంగా ఈ ఇంద్రియాలన్నీ జడమైనవి. వాటికి స్వతహాగా శక్తి లేదు. అయితే వాటికాశక్తి ఎక్కడి నుండి వచ్చినది? వాటన్నింటా ఉన్న ఆత్మచైతన్యం వల్లనే. పోనీ అంతటి శక్తి గల ఈ ఆత్మచైతన్యం ఈ కన్ను, బుద్ధి, చెవి లేకుండా తనంతట తానే చూడ గలుగుతుందా? విన గలుగుతుందా? తెలుసుకో గలుగుతుందా? తెలుసుకోలేదు. బల్బు తనంతట తానే వెలగలేదు. అందులోకి కరెంటు వస్తేనే వెలిగేది. పోనీ బల్బు లేకుండా కరెంటు వెలుగుతుందా? వెలగలేదు. కనుక జడమైన బుద్ధిలో ఆత్మచైతన్యం ప్రసరించినప్పుడే తెలుసుకోవటం జరుగుతుంది. బల్బులోనికి కరెంటు వచ్చినపుడు ఆ కరెంటు శక్తిని స్వీకరించి వెలిగేది ఫిలమెంట్. అయితే ఆ ఫిలమెంటు వెలుగును తనపై ఆరోపించుకొని బల్బు నేను వెలుగుతున్నాను అంటున్నది. అలాగే జడమైన బుద్ధిలో ఆత్మచైతన్యం ప్రతిబింబించగానే బుద్ధిలోని వృత్తులు కదలి తెలుసుకుంటున్నవి. అయితే కదలుతున్న మనోవృత్తులను తనపై ఆరోపించుకొని నేను తెలుసుకుంటున్నాను అని బుద్ధి లేదా జీవుడు అంటున్నాడు. ఇలా ఆత్మచైతన్యం కారణంగానే జడమైన బుద్ధి ఇంద్రియాల ద్వారా అన్నిటిని తెలుసుకోవటం జరుగుతున్నది. ఈ భావాన్నే ఆచార్య శంకరులు ఇక్కడ ఎంతో అందంగా, అర్థవంతంగా, అద్భుతంగా చిత్రీకరించారు. ఒక ప్రమిదను వెలిగించి అది ఆరిపోకుండా ఉండటానికి ఒక మట్టి కుండకు అనేక రంధ్రాలను చేసి ఆ ప్రమిదను అందులో పెట్టేవారు. ఆ దీపకాంతులు ఆ కుండ రంధ్రాల ద్వారా బయటకు ప్రసరించి చుట్టూ ఉన్న వస్తువులను వెలిగించి చూపుతుంది. మానవదేహం కూడా మట్టి కుండ వంటిదే. దీనికి ఇంద్రియ గోళాలనే రంధ్రాలున్నాయి. 2 కళ్ళు, 2 చెవులు,

2 ముక్కు రంధ్రములు, నోరు, "సప్త ప్రాణః ప్రభవంతి తస్మాత్" అని ముండకోపనిషత్తు చెప్పినట్లు - 7 ఇంద్రియ ద్వారాలు. ఇవే కుండకున్న రంధ్రాలు. కళ్ళు ఆకారాన్ని చూస్తున్నాయి, చెవులు శబ్దాన్ని వింటున్నాయి, ముక్కు రంధ్రాలు వాసనలను పీలుస్తున్నాయి, వీటన్నిటినీ మనసు తెలుసుకుంటున్నది. అయితే ఎలా ఇదంతా జరుగుతున్నది? అంటే లోపల స్వయం ప్రకాశమైన ఆత్మచైతన్యం ఉండడం వల్లనే. ఆత్మప్రకాశం కనుక లోపల లేకపోతే ఏ ఇంద్రియమూ పనిచేయదు. ఏదీ తెలుసుకోవటం జరుగదు. లోపల దీపం లేకపోతే గదంతా చీకటే. లోపల ఆత్మచైతన్యం లేకపోతే ఈ ప్రపంచమంతా తెలియబడదు. అంటే లోపల ప్రకాశం వల్లనే బయట ప్రపంచం కనిపిస్తుంది.

దీపం ఒక్క వెలుగును మాత్రమే ప్రసరింపచేసి అన్ని వస్తువులను తెలుసుకునేటట్లు చేస్తున్నది. కాని ఆత్మ కేవలం అంతేకాదు. మరి? కరెంటు తనంతటతాను స్వయంగా వెలగదు, గాలి నివ్వదు, చల్లబరచదు, వేడినివ్వదు, మాట్లాడదు. కాని ఆ కరెంటు శక్తి లైటులోకి వచ్చినప్పుడు వెలుగునిస్తుంది, ఫాన్ లోకి వచ్చినప్పుడు గాలి నిస్తున్నది, ఫ్రిజ్ లోకి వచ్చినప్పుడు చల్లబరుస్తుంది, హీటరులోకి వచ్చినప్పుడు వేడి నిస్తున్నది, రేడియో లోకి కాని టివి లోకి కాని వచ్చినప్పుడు మాట్లాడుతున్నది. అలాగే ఆత్మచైతన్యం బుద్ధిలో ప్రతిఫలించి నపుడు తెలివిగా మారి అన్నిటినీ తెలుసుకుంటున్నది. అదే కళ్ళలోచూసే శక్తిగా మారి రంగులను, రూపాలను చూస్తుంది. చెవుల్లో వినే శక్తిగా మారి మాటలు, పాటలు శబ్దాలను వింటున్నది. నాలుకలో రుచి చూసేశక్తిగా మారి రుచులను తెలుసుకుంటున్నది. ఈ విధంగా ప్రతి జ్ఞానేంద్రియము తన ద్వారా ప్రసరించే ఆత్మచైతన్యం వల్ల ఓ ప్రత్యేక శక్తిగా మారి దానికి సంబంధించిన వస్తువులను , విషయాలను మాత్రమే ప్రకాశింప చేస్తుంది. ఆన్ని జ్ఞానేంద్రియాలు కూడా ఒకే



ఆరాధించి, పూజించి ప్రణామాల నర్పించాలి. గురువుకు చిత్తశుద్ధితో పరిపూర్ణమైన ఆత్మ సమర్పణతో మాత్రమే బుద్ధి వాసనల ఆవరణ నుండి బైట పడుతుంది. ఏ మేరకు బుద్ధి వాసనల నుండి బైట పడుతుందో ఆ మేరకు బుద్ధి శుద్ధమై సూక్ష్మమవుతుంది, పవిత్రమవుతుంది. ఈ విధంగా శుద్ధము, సూక్ష్మము అయిన బుద్ధియే సూక్ష్మాత్ సూక్ష్మతరమైన సత్యాన్ని అందుకోవటానికి అర్హతా, సంసిద్ధత కలిగివుంటుంది.

పరమ సత్య స్వరూపమైన గురువుపై అచంచల విశ్వాసము, భక్తి, గౌరవము లేనిదే సూక్ష్మము, గుహ్యము అయిన శాస్త్రార్థము సాధకుడికి గోచరం కాదు. స్వతంత్రంగా ఉపనిషత్తులను చదివి వాటి లక్ష్యార్థాలను గ్రహించాలని చాలామంది ప్రయత్నిస్తుంటారు. అయితే వారంతా ఉపనిషత్తులు సూచించే సత్యానికి వ్యతిరేకమైన నిర్ణయాలనే చేయగలిగారు. అందుకే ఇన్ని రకాల వాదాలు వెలువడ్డాయి. వారి వాదాలన్నీ <u>1. ఉపనిషత్తుల లక్ష్యార్థానికి దూరంగా 2. శాస్త్ర హృదయానికి భిన్నంగా 3. అనుభవానికి వ్యతిరేకంగా 4. తర్క న్యాయాలకు సందేహాస్పదంగా</u> <u>తయారయ్యాయి.</u> ఒకరి వాదాన్ని మరొకరు తిరస్కరిస్తూ వచ్చారు. దీని కంతటికీ కారణం ఒక్కటే. సద్గురువును భక్తితో సేవించి, పూజించి, గురుముఖత శాస్త్రాన్ని వినకపోవటమే. స్వతంత్రంగా చదివి అర్థం చేసుకోవాలంటే సందేహాలు ఎక్కువై పోతాయి, శాస్త్ర హృదయానికి వ్యతిరేకమైన అర్థాన్నే గ్రహిస్తారు.

అందుకే సురేశ్వరాచార్యులు తమ వార్తికంలో ఇలా అన్నారు. గురుకృప రూపంలో భగవంతుని ఆశీస్సులు లభించకపోవటం వల్లనే ఇందరు మేధావులు ఇన్ని రకాల వాదాలను చేయటం - ఒకరి వాదాన్ని మరొకరు తిరస్కరించటం జరిగింది అని.

<u>భగవంతుని వ్యక్త రూపమైన సద్గురువును ఆరాధించినప్పుడే బుద్ధి</u>

సత్యమని భావించారు. అయితే ఇవన్నీ శాస్త్ర దృష్టికి భిన్నంగానే ఉన్నాయి. దీనికి కారణం ఏమిటి? అంటే వీరంతా భ్రాంతిలో ఉన్నవారు. సత్యాన్ని ఉన్నది ఉన్నట్లు గ్రహించలేని వారు. అందుకే వీరిని స్త్రీ బాలాంధజడోపమా: అన్నారు. అంటే స్త్రీలు, పసివారు, అంధులు, జడులతో పోల్చదగినవారు అని అర్థము. అంటే నిజంగా స్త్రీలు, పిల్లలూ, గ్రుడ్డివారు అని కాదు. వారి బుద్ధి యొక్క పక్వతను బట్టి, మనోస్థితిని బట్టి ఇలా పోల్చారు.

1. ఆవేశంలో మనస్సు ఆడించినట్లల్లా ఆడేవారు స్త్రీలు అని
2. బుద్ధి వికసించని వారిని పసివారు - బాలురు అని
3. ఉన్నది ఉన్నట్లుగా దర్శించలేక వికటంగా ఆలోచించే వారిని అంధులనీ
4. అసలు బుద్ధి పనిచేయని వారిని జడులనీ - వేదాంతం అంటుంది.

వీరంతా విచక్షణా శక్తి లోపించి నందున సత్యాన్ని సరిగ్గా అర్థం చేసుకోలేక మరొక విధంగా ఊహించి వాదన చేసినవారేనని ఆచార్య శంకరుల అభిప్రాయం. అయితే ఇలా నిరసిస్తున్నందున వీరంతా అమాయకులో, పరిశీలనా శక్తి లేని వారో , పరిశ్రమచేయని వారో మాత్రం కాదు. వీరంతా మాయాశక్తి యొక్క విలాసంగా (ఆటగా) కల్పించబడిన మహా వ్యామోహానికి - భ్రాంతికి లోనైన వారు మాత్రమే.

ఉపనిషత్తులను చదివి అర్థం చేసుకున్న ఈ పండితులంతా ఇంతటి మేధస్సును కలిగి ఉండి కూడా ఈ జీవ జగత్తులకు ఆధారమైన పరమ సత్యాన్ని కనుగొనటంలో ఎందుకు పొరబడ్డారు? ఈ ప్రశ్నకు జవాబు ఈ శ్లోకం 3,4 పాదాలలో సూచించబడినది. పరమేశ్వర అర్ధాంగియైన మాయా శక్తి యొక్క మాయాజాలము నుండి బైట పడాలంటే ఆ మహా వ్యామోహాన్ని సంహరించే సద్గురుమూర్తి యొక్క కృప కావాలి. ఆయన కృప కావాలంటే ఆయనకు పరిపూర్ణంగా శరణాగతులు కావాలి. హృదయపూర్వకంగా సద్గురువును



ఒక చైతన్యం వల్ల పనిచేయ గలుగుతూ ఎంతో చిత్రంగా అనేక శక్తులుగా మారి వివిధ వస్తువులను ప్రత్యేకంగా ప్రకాశింప జేయ గలుగుతున్నాయి.

దీనిని బట్టి మనకొక విషయం తెలుస్తుంది. వస్తువులకు సంబంధించిన జ్ఞానం వస్తువులు ఉండడం వలన మనకు కలగటంలేదు. ఆత్మచైతన్యం ఉపాధిలోని ఇంద్రియాల ద్వారా వస్తువులపై ప్రసరించడం వలన ఆ వస్తుజ్ఞానం కలుగుతున్నది. చీకటిలో ఆ వస్తువులున్నప్పటికీ అవి ఫలానా వస్తువులని మనకు తెలియటం లేదు. కాని దీపం యొక్కవెలుగు కుండ యొక్క రంధ్రాల ద్వారా బయట నున్న వస్తువులపై పడడం వల్లనే ఆ వస్తువు ఫలానా అని తెలుస్తున్నది. అందుకే ఆచార్య శంకరులు ఎవని దివ్య ప్రకాశంతో ఈ వస్తుమయ ప్రపంచం అంతా ప్రకాశిస్తున్నదో - అట్టి శ్రీ గురు దక్షిణామూర్తికి నమస్కారములు అంటున్నారు. ఇదే విషయం ముండకోపనిషత్తు (II-2-10)లోనూ, కఠోపనిషత్తులోను ఉన్నది. "తమేవ భాంతం అనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి"- అని. కనుక ఆత్మచైతన్యం మాత్రమే సర్వాన్నిప్రకాశింపచేస్తున్నదని, వస్తువులకు స్వతహాగా ప్రకాశత్వం లేదని నొక్కి చెబుతున్నారు.

ఇంతకు ముందు ఒకటి, రెండు, మూడు శ్లోకాలలో ప్రపంచం యొక్క మిధ్యాత్వాన్ని తెలిపారు. ఈ ప్రపంచం అద్దంలో కనిపించే ప్రతిబింబం వంటిదేకాని యదార్థం కాదని, ఇది అంతా ఆత్మలోనే కల్పితమని, ఆత్మయే అజ్ఞానంలో ఉన్న వారికి ప్రపంచంగా కనిపిస్తున్నదని, మాయావిలా, మహా యోగిలా ఈ ప్రపంచాన్ని ఆత్మయే సృష్టించి చూపుతున్నదని; ఈ ప్రపంచమే సత్యమని నమ్మి ఇందులోనే మునిగి తేలినవాడికి జనన మరణాలు తప్పవని; ఈ అనిత్య ప్రపంచం నుండి విడివడి దీనికి ఆధారమైన పరమాత్మను ఆశ్రయిస్తే ఆ పరమాత్మే వేదవాక్యాల ద్వారా అదే నీవని బోధిస్తాడని , ఆబోధలను

అనుసరించి స్వస్థితిలో నిలిస్తే తిరిగి జన్మించే పని లేదని చెప్పటం జరిగింది. ఇప్పుడు ఈ శ్లోకంలో ఈ జడ ప్రపంచం అంతా ఆత్మ యొక్క వెలుగు వల్లనే తెలియబడుతున్నదని, కనుక ఈ ప్రపంచాన్ని గాక ఈ ప్రపంచాన్ని వెలిగించే ఆ పరమాత్మను ఆశ్రయించమని చెబుతూ ఆ పరమాత్మే అయిన గురురూపి శ్రీ దక్షిణామూర్తికి నమస్కారములు అంటున్నారు.

ఇక్కడే మరొక సందేహం కలిగే ఆస్కారం ఉంది. వస్తువులను - ప్రపంచాన్ని ప్రకాశింపచేయటం ఆత్మచైతన్యం యొక్కపనేనా ? ఆత్మచైతన్యం మనం చూచి తెలుసు కోవటానికి తన ప్రకాశాన్ని ప్రసరింప చేస్తున్నదా?.

ఆత్మ నిష్క్రియం, ఏమీ చేసేదికాదు. పైగా అది నిరవయవం, దానికే అవయవాలు లేవు. నిరాకారం, సూక్ష్మాతి సూక్ష్మం. అట్టి ఆత్మ ఏమీ ఆలోచించదు, ఏ కార్యాన్ని చేయదు. సూర్యుడు అందరికీ వెలుగు నిస్తున్నాడు అంటే ఎంత తప్పో - అలాగే ఆత్మ అన్నిటికీ చైతన్యాన్ని - ప్రకాశాన్ని ఇస్తున్నది అంటే అంతే తప్పు. సూర్యుని స్వభావం వెలగడం, అలాగే ఆత్మ స్వభావం చైతన్యం - ప్రకాశం. అంతే. కనుక వస్తువు యొక్క స్వభావాన్ని వస్తువు యొక్క కార్యంగా చెప్పరాదు. స్వభావంలో ఏ శ్రమా ఉండదు. హాయిగా జరిగి పోతుంది. కార్యం అలాకాదు ఎంతో కష్టంగా జరుగుతుంది. కంటిరెప్పలు వేయటం మన స్వభావమే కాని పనికాదు. దానిని పనిగా చేద్దామంటే అది మనకు ఎంతో భారమవుతుంది. కంటికి నొప్పి కలుగుతుంది. కనుక ఆత్మ యొక్క స్వభావం ప్రకాశం. అట్టి ఆత్మ యొక్క సాన్నిధ్యం వల్ల ఈ ప్రపంచం, ఇందులోని వస్తువులు ప్రకాశిస్తున్నవి - తెలియబడుతున్నవి. ప్రపంచానికి స్వతహాగా ప్రకాశత్వం లేదు. అది కేవలం జడం, మిథ్య, భ్రమ. ప్రకాశమే స్వభావంగా గల ఈ ఆత్మను తెలుసుకోవటం ఎలా? నిజంగా ఆత్మను తెలుసుకోవటం కుదరదు. ఎందుకంటే ఆత్మను ఏది తెలుసుకోవాలన్నా దానికి ఆత్మ యొక్క ఆసరా కావాలి. కనుక ఆత్మ అనుభవానికి రావాలి. అంతే.



ఇంద్రియముల చేత, అన్ని పనులు చేయిస్తున్నది కనుక ప్రాణమే సత్యమని అంటారు వీరు.

4. మనోభోక్తఆత్మవాదులు : అన్ని ఇంద్రియాల నుండి వచ్చే సమాచారాన్ని స్వీకరించేది, ఆ సమాచారాలన్నిటిని సమైక్య పరచి ప్రపంచాన్ని మొత్తంగా చూపేది కనుక మనస్సే సత్యమని వీరి వాదన. మనసున్నంత వరకే దేహంలో ప్రాణాలు ఉంటాయని, మనస్సు పోతే ప్రాణాలు పోతాయని కనుక మనస్సే ఆత్మ అంటారు వీరు.

5. బుద్ధ్యాత్మవాదులు లేక విజ్ఞానవాదులు : ఇంద్రియాల ద్వారా మనస్సు సమాచారాన్ని సేకరిస్తుందేగాని, ఆ సమాచారం ప్రకారం వ్యవహరించాలా? వద్దా? అని ఆలోచించి నిర్ణయాలు తీసుకునేది బుద్ధి గనుక- అట్టి విచక్షణా శక్తిగల బుద్ధియే గొప్పదని భావిస్తారు వీరు. మనస్సులో ఆలోచనలు అనుక్షణం మారుతుంటాయి. ఇలా మారే ప్రతి ఆలోచననీ తెలుసుకునే బుద్ధియే సత్యమని - అదే నేను (ఆత్మ) అంటారు వీరు.

6. శూన్యాత్మవాదులు : గాఢ నిద్రలో దేహేంద్రియాలు గాని, మనో బుద్ధులు గానీ ఏవీ పనిచేయవు, అప్పుడు ఏమీ లేని, ఏమీ తెలియని శూన్య స్థితి. అట్టి స్థితిలోకూడా జీవుడు ఉంటాడు కనుక శూన్యమే సత్యమని బౌద్ధులలో ఒక తెగ వారు వాదిస్తారు. ఇలా ఒకరి వాదనను మరొకరు కొట్టి పారేస్తూ వారి వారి వాదనలను వినిపించారు. ఇలా భావించే వారంతా ఎలాంటివారు?

నిజంగా వీరంతా మేధావులే. ఒకరికన్నా మరొకరు లోతుగా ఆలోచించిన వారే. వారిలో చార్వాకులు తప్ప మిగిలిన వారంతా భగవంతుని అస్థిత్వాన్ని అంగీకరించినవారే. ఉపనిషత్తులను ప్రమాణంగా గ్రహించిన వారే. గొప్ప వాదనా పటిమ కలవారే. అయినప్పటికీ న్యాయ సమ్మతంకాని నిర్ణయాలనే చెయ్య గలిగారు. ఇందులో ప్రతి ఒక్కరూ తమ నిర్ణయమే పరమ

కనిపించలేదు కదా! కనుక భగవంతుడనే వాడు లేనే లేడు. ఇలా ప్రత్యక్ష ప్రమాణాన్నే నమ్మేవారు కనుక వీరు శరీరమే (నేను ) సత్యం అనే నిర్ధారణకు వచ్చారు. నేను వస్తున్నాను, నేను కూర్చొన్నాను మొ॥నవి శరీరం చేసే క్రియలే గనుక, నేను లావుగా ఉన్నాను, నేను సన్నగా ఉన్నాను అనేవి శరీర స్థితులే కనుక శరీరమే నేను. అదే సత్యం అంటారు. అంతే కాదు వర్ణాశ్రమ ధర్మాలన్నీ శరీరానికి చెందినవే, సంస్కారాలన్నీ శరీరానికే, నిండు నూరేళ్లు జీవించమని దీవించేది శరీరాన్నే కనుక శరీరమే నేను. పుట్టిన మొక్క పెరగడం ఎంత సహజమో అలాగే దేహం కూడా పెరుగుతుంది, కృశిస్తుంది, నశిస్తుంది. దీనికి కర్త యొక్క అవసరమేముంది? అందువల్ల దేహమే సత్యం. అదే ఆత్మ అంటారు చార్వాకులు.

2. ఇంద్రియాత్మ వాదులు : ఇంకా కొంచెం లోతుగా ఆలోచించగలవారు జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలు పనిచేస్తేనే శరీరం పనిచేస్తుంది. అవి పని చెయ్యకపోతే ఇదీ పని చెయ్యదు. శరీరం చనిపోతుంది. కనుక శరీరం సత్యం కాదని కర్మేంద్రియాలు, జ్ఞానేంద్రియాలే సత్యమని అంటారు వీరు. నేను చూస్తున్నాను, నేను వింటున్నాను, నేను రుచి చూస్తున్నాను, నేను మాట్లాడుతున్నాను అన్నప్పుడు రుచిచూచేది, వినేది, చూచేది, జ్ఞానేంద్రియాలు, కర్మేంద్రియాలే గనుక ఇంద్రియాలే నేను, ఇంద్రియాల వల్లనే శరీరం పనిచేస్తున్నది కనుక ఇంద్రియాలే సత్యం (నేను) అని వాదిస్తారు.

3. ప్రాణాత్మవాదులు : అసలు దేహం కాని ఇంద్రియాలు గాని పనిచేసేది ప్రాణం వల్లనే గనుక, ప్రాణం లేకపోతే దేహేంద్రియాలు నశించిపోతాయి గనుక ప్రాణమే సత్యమని అంటారు వీరు. కలలో గాని మూర్ఛలోగాని ఇంద్రియాలు పనిచేయవు. అలాంటి స్థితిలోకూడా ఉచ్ఛ్వాస, నిశ్వాసలు జరుగుతూనే ఉంటాయి. అంటే ప్రాణం ఉంటుంది. ఈ ప్రాణమే శరీరముచేత,



ఈ ఆత్మ 3 దశలుగా అనుభవానికి గోచరమవుతుంది.

1. కలుషితంగా 2. సవికల్పంగా 3. నిర్వికల్పంగా.

1. ఆత్మ ఉపాధులతో కూడి ఉంటుంది. అయితే అనేక కోరికలతో, ఆలోచనలతో ఉన్న మనస్సులో ప్రతిబింబించినప్పుడు అది కలుషితంగానే తెలియబడుతుంది. మురికి నీటిలో వేసిన రూపాయి నాణెంలాగా సరిగ్గా తెలియబడదు. ఇదే కలుషితంగా అంటే.

2. కోరికలు, ఆలోచనలు శాంతించినపుడు, అహం బ్రహ్మాస్మి అనే మహా వాక్యార్థాన్ని నిత్యం మననం చేస్తూ నిశ్చలంగా- ఏకాగ్రంగా , ఏకోన్ముఖంగా బుద్ధి నిలిచి ఉన్నట్లైతే అప్పుడు వ్యక్తమయ్యే ఆత్మ ప్రకాశాన్ని సవికల్పం అన్నారు. ఇందులో సత్యం పలుచటి ఆవరణ వెనుక ఉంటుంది. బుద్ధి శాంతించినా జీవ భావం ఉంది. చూచే వాడు ఆత్మకన్నా అన్యంగా ఉన్నాడు.

3. ఇక మనో బుద్ధులు పూర్తిగా అంతరించి, ధ్యానించే తాను ధ్యేయంగా మారినప్పుడు - ఒక్కటే అయినప్పుడు ఆత్మ నిశ్చలంగా ఏకంగా తానుగానే ఉంటుంది. అదే నిర్వికల్పం.

శుద్ధమైన ఆత్మ చైతన్య ప్రకాశాన్ని రజోగుణ తమోగుణ ఆవరణల నుండి విముక్తి గావించి, నిత్యశుద్ధంగా - ఏకంగా తనను తాను గుర్తించి స్వానుభవంగా సాధించే వాడే గురువు. ఆయన పరమాత్మే . అట్టి శ్రీ దక్షిణామూర్తికి నా ప్రణామాలు అంటున్నాడు. అంటే ఇక్కడ కూడా గురువును పరమాత్మగా భావించి, ఆత్మ ప్రకాశమే అయిన గురువుకు నమస్కారములు అంటున్నారు ఆచార్య శంకరులు.

శ్లో॥ దేహం ప్రాణ మపీంద్రియాణ్యపి చలాం౹ బుద్ధించ శూన్యం విదుః
స్త్రీ బాలాంధ జడోపమా స్త్వహమితి౹ భ్రాంతాభృశం వాదినః
మాయాశక్తి విలాస కల్పిత మహా౹ వ్యామోహ సంహారిణే
తస్మై శ్రీ గురు మూర్తయే నమ ఇదం౹ శ్రీ దక్షిణామూర్తయే ॥ 5

భావం : భ్రాంతి చేత నేను దేహాన్నని, ప్రాణాన్నని, ఇంద్రియాలనని, చలించే బుద్ధినని, శూన్యాన్నని గట్టిగా వాదించేవారు బుద్ధి పరంగా స్త్రీల వంటి, బాలురవంటి, అంధులవంటి, మందబుద్ధులతో సమానమైనవారు. మాయా శక్తి యొక్క లీలా విలాసంచేత కల్పించబడ్డ ఈ గొప్ప అజ్ఞానాంధకారాన్ని సమూలంగా పోగొట్టగలిగే పరమ గురువు శ్రీ దక్షిణామూర్తికి ఇవే నా నమస్కారములు.

వ్యాఖ్య : మొదటి 3 శ్లోకాలలోను మనకు కనిపించే ఈ జగత్తు మాయ అని, మిధ్య అని, నిజంగా లేదని, ఉన్నట్లు భ్రమ కలిగిస్తుందని తెలిపి ఈ యావత్తు జగత్తు ఆత్మ తప్ప మరేమి కాదని, ఉన్న ఒకే ఒక్క ఆత్మ అజ్ఞానంలో ఉన్నవాడికి ప్రపంచంగా భ్రమ కలుగుతుందని తెలియచేశారు . అయితే పరమాత్మ ను విస్మరించి ప్రపంచ వ్యవహారాలలో మునిగితే ఎప్పుడూ ఈ భ్రాంతిలోనే ఉండి, ప్రపంచం సత్యమని నమ్మి ఇక్కడ వ్యవహారాల కారణంగా సుఖాలు దుఃఖాలు అనుభవిస్తూ ఉండిపోవాలని; అలాగాక పరమాత్మ వైపుకు తిరిగి ఆయనను ఆశ్రయిస్తే ఆయన తరుణోపాయం చూపుతాడని తెలుసుకున్నాం.

4వ శ్లోకంలో ప్రపంచానికి స్వతహాగా ప్రకాశం లేదని, పరమాత్మ యొక్క ఉనికి- ప్రకాశత్వం వల్లనే ఈ సమస్త జగత్తు ప్రకాశిస్తున్నదని తెలుసుకున్నాం (అంటే బ్రహ్మ సత్యమని - జగత్తు జడం- మిధ్య అని).

మరి ఉన్నదంతా పరమాత్మే అయితే, ఈ ప్రపంచాన్ని సత్యమని ఎందుకు భావిస్తున్నారు? ఆత్మయే సత్యమైతే దేహేంద్రియ మనో బుద్ధులను, ప్రాణాలను సత్యమని ఎందుకు అనుకుంటున్నారు? వీటిని సత్యమనుకోవటం వల్లనే గదా పరిణామ శీలమైన వీటితో తాదాత్మ్యం చెంది దు:ఖ జీవితాన్ని గడపాల్సి వస్తున్నది. ఇది సత్యం కాదని తెలుసుకుంటే సత్యమైన ఆత్మ కొరకు అన్వేషిస్తాం, ఆత్మను నేనే అని తెలుసుకొని, ఆత్మతో ఐక్యమై ఏ మార్పులూ లేని,



ఆద్యంతాలు లేని నిత్యమైన ఆనందాన్ని పొందగలుగుతాం! కనుకనే ఈ శ్లోకంలో ఏది సత్యమో - అది ఏ విధంగా సత్యమో బోధిస్తూ అనేక రకాల సిద్ధాంతాలను ప్రచారం చేస్తూ వాదించే వారి వాదనలను ఖండిస్తూ వారు అలా వాదించడానికి కారణం ఏమిటో కూడా తెలియజేస్తున్నారు. అలాగే మార్పులతో కూడుకున్న ఈ వస్తుమయ ప్రపంచంలో ఏ మార్పులూ లేని నిత్య సత్యాన్ని ఏ విధంగా ధ్యానంలో తెలుసుకోగలమో కూడా ఈ శ్లోకం సూచిస్తున్నది.

జీవుడంటే ఎవరో - ఆత్మ అంటే ఏమిటో తెలుసుకునేందుకు అనేకమంది మేధావులు పరిశోధనలు చేశారు. వేరు వేరు సిద్ధాంతాలను ప్రతిపాదించారు. అందరూ కొంత కొంత దూరం వచ్చి ఆగిపోయారు. వీరిలో దేహమే సత్యమని (ఆత్మయని, నేను అని), భావించిన వారు కొందరైతే, ఇంద్రియాలే సత్యమని కొందరు, కాదు కాదు ప్రాణాలే సత్యమని కొందరు, మనస్సు సత్యమని కొందరు, బుద్ధి సత్యమని కొందరు, శూన్యమే సత్యమని కొందరు వాదించారు. ఆ 6 రకాల వాదనలను పరిశీలిద్దాం.

1. దేహాత్మవాదులు : "దేహమే నేను" అనే దేహాత్మ భావాన్ని నమ్మి ప్రచారం చేసేవారు దేహాత్మవాదులు. వీరినే చార్వాకులు అంటారు. వీరు నాస్తికులు. వీరు కంటికి కనిపించే దానినే సత్యమంటారు. అందుకే పంచ భూతాలలో భూమి, నీరు, అగ్ని, వాయువు సత్యమే కాని ఆకాశం సత్యం కాదని అంటారు. జీవితానికి మరణమే చివరిది, మరణానికి వేరుగా మోక్షమనే పురుషార్ధం వేరే లేదంటారు, అర్ధం కామం మాత్రమే పురుషార్ధాలని, ధర్మం మోక్షం పురుషార్ధాలు కాదంటారు. సంపాదించుకోవడమూ, జీవితాన్ని అనుభవించడమూ ఇవే వారి లక్ష్యాలు.

భగవంతుడుంటే ఏ ఒక్కరికైనా కనిపించాలి. మరి ఎవ్వరికీ ఎప్పుడూ